బిజెపిని ఓడిస్తేనే విశాఖ ఉక్కుకు రక్షణ

- అమ్మే హక్కు మోదీ సర్కార్‌కు లేదు
- స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల జాతీయ సదస్సులో ఏచూరి

7

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 184 | విజయవాడ, గురువారం 8 ఫిబ్రవరి 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Thursday 8 February 2024 | Rs

బుమ్రాకు అగ్రస్థానం

- ఐసిసి టెస్ట్ ర్యాంకింగ్స్ విడుదల

8

మాటల మూటలు

- చాలా చేశామని గొప్పలు
- రూ.2,86,389 కోట్ల బడ్జెట్‌లో కీలకాంశాల విస్మరణ
- చోటుచేసుకోని ప్రత్యేకహోదా, రాజధాని
- కేంద్రం సహకరించిందంటూ బిజెపికి వంతపాట
- ఐదేళ్ల పథకాలు ఏకరువు
- ఓట్ ఆన్ అకౌంట్‌ను ప్రతిపాదించిన బుగ్గన

ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెడుతున్న ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

ప్రజాశక్తి-అమరావతి

రానున్న ఆర్థిక సంవత్సరంలో తొలి మూడు నెలల కాలానికి సమర్పించిన ఓట్ ఆన్ అక్కౌంట్ బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాటల మూటలు కురిపించారు. రాష్ట్ర ప్రజానీకానికి చాలా చేసేశామని గొప్పలు చెప్పారు. 2,86,389 కోట్ల రూపాయలతో ఏడాది మొత్తానికి బడ్జెట్ ప్రవేశపెట్టినప్పటికీ మూడు నెలల కాలానికే శాసనసభ అనుమతి తీసుకోనున్నారు. ఈ ప్రతిపాదనల్లో రాష్ట్రానికి సంబంధించిన అనేక కీలకాంశాలను విస్మరించారు. అదే సమయంలో సుదీర్ఘంగా సాగిన మంత్రి ప్రసంగంలో ప్రజానీకాన్ని భ్రమల్లో ముంచే ప్రయత్నం చేశారు. ఐదేళ్ల కాలంలో అమలు చేసిన పథకాలను మరోసారి ఏకరువు పెట్టిన మంత్రి, రాష్ట్ర భవిష్యత్‌కు అత్యంతకీలకమైన ప్రత్యేకహోదా, రాజధాని వంటి అంశాలను అసలు ప్రస్తావించలేదు. అదే సమయంలో కేంద్ర ప్రభుతం నుండి సహకారం లభిస్తోందని చెప్పుకున్నారు. పోలవరం నిర్వాసితుల పునరావాసంతో పాటు ముఖ్యమైన విభజన సమస్యలన్నీ పరిష్కారానికి నోచుకోకుండా అలాగే ఉండగా, కేంద్ర సహకారంతో ఎన్నింటినో పరిష్కరించామని, మిగిలిన సమస్యలకూ పరిష్కారం లభిస్తుందంటూ వంచనాశిల్ప విద్యను ప్రదర్శించారు. ఆంధ్రుల ఆత్మగౌరవ చిహ్నం విశాఖ ఉక్కు పరిరక్షణ అంశంతో పాటు, రైల్వేజోన్, కడప ఉక్కుల ప్రస్తావనే లేదు. ఇటీవలే రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన అంగన్‌వాడీల, మున్సిపల్ కార్మికులు, సర్వశిక్షా అభియాన్ సమ్మెల సందర్భంగా వారికిచ్చిన హామీల ప్రస్తావనే చేయకపోవడం గమనార్హం. రానున్న ఆర్థికసంవత్సరంలోనూ భారీ మొత్తంలో అప్పులు చేయడంతో పాటు, ప్రత్యక్ష, పరోక్ష పన్నుల మోత తప్పదన్న సంకేతాలు బడ్జెట్ ప్రతిపాదనల్లో కనిపించాయి. కీలకమైన వ్యవసాయం అనుబంధ రంగాల కోసం 2023-24 సంవత్సరంలో 14,043 కోట్లు కేటాయించారు. అయితే, చేసిన ఖర్చు 12,282 కోట్ల రూపాయలు మాత్రమే! చేసిన కేటాయింపులనే పూర్తిస్థాయిలో ఖర్చు చేయని ప్రభుత్వం రానున్న ఆర్థికసంవత్సరానికి మాత్రం 14,236 కోట్ల రూపాయలను ప్రతిపాదించింది. గ్రామీణాభివృద్ధి, నీటిపారుదలతో అనేక ఇతర రంగాల్లోనూ ఈ తరహా విన్యాసమే! (లోపల పేజీలో)

అంకెల్లో బడ్జెట్ (రూ.కోట్లలో)

అంశం	2023-24 బడ్జెట్ అంచనా	2023-24 సవరణ	2024-25 ప్రతిపాదన
పన్నుల్లో వాటా	41,338	44,642	49,286
రాష్ట్ర పన్నులు	1,02,651	95,756	1,09,537
పన్నేతర ఆదాయం	15,400	10,500	14,400
కేంద్ర గ్రాంట్లు	46,834	45,803	32,127
రుణాలు	72,022	77,000	79,664
మొత్తం ఆదాయం	**2,79,279**	**2,75,276**	**2,86,389**
రెవెన్యూ వ్యయం	2,28,540	2,28,237	2,30,110
కేపిటల్ వ్యయం	31,061	27,308	30,530
ద్రవ్య లోటు	54,587	60,153	55,817
ఆదాయ లోటు	22,316	31,535	24,758
మొత్తం వ్యయం	**2,79,279**	**2,75,276**	**2,86,389**

రాష్ట్రాభివృద్ధిని గాలికొదిలేశారు

- ప్రత్యేక హోదా, రాజధానిపై మౌనముద్ర
- పోలవరం నిర్వాసితుల ప్రస్తావన లేదు
- వ్యవసాయానికి ప్రాధాన్యత తగ్గించారు
- ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై సిపిఎం

2

ఉపయోగం లేని బడ్జెట్ : టిడిపి

రాష్ట్ర ఆర్థిక మంత్రి ప్రసంగం రాష్ట్ర ప్రజలకు ఏ మాత్రమూ ఉపయోగం లేదని, ఐదేళ్ల పాలన మొత్తం అబద్దాలతో ఏకరువు పెట్టారని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, శాసనసభాపక్ష ఉపనేత అచ్చెన్నాయుడు అన్నారు. బడ్జెట్ ప్రసంగం అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఎదుటివాళ్లను తిట్టడం కోసమే బడ్జెట్ ప్రతిపాదనలా ఉంది మినహా రాష్ట్ర సంక్షేమం కోసం ఏమి చేశారో చెప్పలేదని విమర్శించారు. ఐదేళ్లలో ఇసుక, సిమెంటు, గనులు, సహజ వనరులను దోచుకోవడం తప్ప వైసిపి చేసిందేమీ లేదని అన్నారు.

కాకి లెక్కలే : సిపిఐ

మోడీ బడ్జెట్లో అనుసరించిన విధానాలను జగన్ కూడా అనుసరించారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ విమర్శించారు. జిడిపిలో 16వ స్థానంలో ఉంటే దాన్ని కూడా తప్పుగా చెప్పారని పేర్కొన్నారు. తలసరి ఆదాయంలో 17వ ర్యాంకులో ఉన్నా ప్రస్తావించలేదని విమర్శించారు. బుగ్గన చెప్పినవన్నీ కాకిలెక్కలేనని తెలిపారు. 12 లక్షల కోట్లు అప్పు ఉంటే తక్కువ చేసి చూపించారని విమర్శించారు. ఇప్పటికీ ఒకటోతేదీన జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని పేర్కొన్నారు. పెట్టుబడులు తెచ్చామన్నా ఒక్క కొత్తకంపెనీ లేదని విమర్శించారు.

మోసపూరిత ప్రకటనలు : కాంగ్రెస్

బడ్జెట్లో పేర్కొన్న అంశాలన్నీ తప్పుల తడకలని, సిఎం దోచుకుని మేడలు కోటలు కట్టుకోవడానికి తప్ప దేనికీ పనికిరాదని ఎపిసిసి అధ్యక్షులు వై.ఎస్.షర్మిల అన్నారు. ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్‌పై స్పందించిన షర్మిల బడ్జెట్ పేరుతో దోచుకోవడం తప్ప మరొకటి లేదని అన్నారు.

16న దేశవ్యాప్త నిరసనలో మెడికల్ రిప్స్

- సిఐటియు అఖిల భారత ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ పిలుపు

లోపలి పేజీలో..

ఆశాలపై నిర్బంధం

- అరెస్టులు, గృహనిర్బంధాలు, నోటీసులు
- 'చలో విజయవాడ'ను అడ్డుకొనేందుకు పోలీసుల యత్నం
- యూనియన్ ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి అరెస్టు
- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఉమామహేశ్వరరావు హౌస్ అరెస్ట్

మోడీ ద్రోహం

- వైసిపి, టిడిపిలకూ భాగం
- వీరికి ప్రజలే బుద్ధి చెబుతారు
- ప్రత్యేక హోదా కోసం ఢిల్లీలో జరిగిన ధర్నాలో వక్తలు

ఢిల్లీలో ఏపి భవన్ వద్ద ధర్నాలో చలసాని శ్రీనివాస్, జెడి లక్ష్మీనారాయణ, రామకృష్ణ, వి శ్రీనివాసరావు తదితరులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వకుండా కేంద్రంలోని మోడీ నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం ద్రోహం చేసిందని, రాష్ట్రంలో ప్రధాన పార్టీలైన వైసిపి, టిడిపిలకు దీనిలో భాగం ఉందని వక్తలు విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో వీరికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. హెూదా, విభజన హామీల సాధన సమితి ఆధ్వర్యంలో బుధవారం నాడిక్కడ ఏపి భవన్ వద్ద ధర్నా నిర్వహించారు.

ఏపికి అన్యాయం చేసిన ప్రధాని మోడీ, కేంద్ర ప్రభుత్వం డౌన్ డౌన్ అన్న నినాదాలతో ధర్నా స్థలి మార్మోగిపోయింది. ప్లకార్డులు పట్టుకుని పిడికిళ్లు బిగించి మోడీకి వ్యతిరేకంగా నినదించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళు ర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రత్యేక హెూదా, విభజన హామీల అమలు కోసం సాగిస్తున్న పోరాటం, ఆంధ్రుల హక్కులు, ఆత్మ గౌరవానికి ప్రతీక అని అన్నారు. కేంద్రానికి పూర్తి మెజార్టీ ఉందని, అందుకే ప్రత్యేక హెూదా అడగలేకపోతున్నామని అనడానికి జగన్మోహన్‌రెడ్డికి సిగ్గుండాలని అన్నారు. రాజ్యసభలో బిజెపికి పూర్తి మెజార్టీ లేదని, వైసిపి మద్దతుతోనే రాజ్యసభలో పది బిల్లులు ఆమోదం పొందాయని అన్నారు. వ్యవసాయ చట్టాల నుంచి రాష్ట్రపతి ఎన్నికల వరకు అన్ని సందర్భాల్లో బిజెపికి వైసిపి మద్దతు ఇచ్చిందని విమర్శించారు. ప్రత్యేక హెూదా ఇవ్వకపోతే బిల్లులకు, రాష్ట్రపతి ఎన్నికల్లో బిజెపి అభ్యర్థికి మద్దతు ఇవ్వమని ఈ ఐదేళ్లలో ఏనాడైనా అన్నారా? ప్రశ్నించారు. తెలుగు ప్రజలను మోసం చేస్తున్నారని, బిజెపికి బానిసలుగా మారారని దుయ్యబట్టారు. గతంలో ధర్మ పోరాట దీక్షలు చేసిన టిడిపి నేత చంద్రబాబు ఇప్పుడు కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను ఎందుకు కలుస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. కేసులు కోసమా? రాజకీయ పొత్తుల కోసమా?అని ఆయన ప్రశ్నించారు. ఐదు కోట్ల మంది ప్రజలు బిజెపిని, బిజెపికి మద్దతు ఇచ్చే పార్టీలను నిలదీసి, ఇంటి దారిపట్టిస్తేనే ప్రత్యేక హెూదా వస్తుందని, విశాఖ ఉక్కు నిలబడుతుందని అన్నారు.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడు తూ రాష్ట్రంలో తొమ్మిదేళ్లుగా ప్రత్యేక హెూదా కోసం, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు మిగతా 7లో

అమిత్‌షాతో చంద్రబాబు భేటీ

- దాదాపు గంటపాటు మంతనాలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బిజెపి పంచన తిరిగి చేరుతున్నారా.. అనే ప్రశ్నకు అవుననే అనిపిస్తోంది చంద్రబాబునాయుడు బుధవారం ఢిల్లీ వెళ్లి బిజెపి సీనియర్ నాయకుడు, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో ఆయన నివాసంలో భేటీ అయ్యారు. వీరు ఇరువురూ దాదాపు గంటసేపు మంతనాలు జరిపారు. ఏం చర్చించిందీ బయటకు రాలేదు. ఈ సమావేశంలో బిజెపి అధ్యక్షులు జెపి నడ్డా కూడా పాల్గొన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపితో పొత్తు గురించే ఆయన అమిత్‌షాతో చర్చించినట్లు తెలిసింది. అంతకు ముందు ఢిల్లీ చేరుకున్న చంద్రబాబు విమానాశ్రయం నుంచి నేరుగా అశోక రోడ్డులోని టిడిపి ఎంపి గల్లా జయదేవ్ నివాసానికి వెళ్లారు. అక్కడ టిడిపి ఎంపిలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వైసిపి అసంతృప్త ఎంపీలు రఘురామ కృష్ణరాజు, లావు శ్రీకృష్ణ దేవరాయలు కూడా చంద్రబాబుతో సమావేశమయ్యారు. ఈ ఇద్దరు ఎంపిలు తమకు టికెట్ల కేటాయింపుపై ఆయనతో చర్చించినట్లు సమాచారం.

2019 ఎన్నికలకు ముందు బిజెపితో చంద్రబాబు తెగతెంపులు చేసుకున్నారు. ఇక బిజెపితో ఎప్పటికీ కలవనని అప్పుడు చెప్పారు. 2019 ఎన్నికల్లో టిడిపి ఓడిపోయిన తరువాత బిజెపి పట్ల చంద్రబాబు నాయుడు మెతకగా వ్యవహరించనారంభించారు. పార్లమెంట్‌లో కీలకమైన బిల్లులు ఓటింగ్‌కు వచ్చినప్పుడు, రాష్ట్రపతి ఎన్నిక విషయంలోనూ బిజెపికి పూర్తి మద్దతు ఇచ్చారు. 2024 ఎన్నికల్లో మళ్లీ బిజెపితో కలిసేందుకు పావులు కదుపుతున్నారు. ఇప్పటికే బిజెపికి మిత్రపక్షంగా ఉన్న జనసేనతో తెలుగుదేశం పొత్తు కుదుర్చుకుంది. ఇప్పుడు బిజెపిని కూడా కలుపుకుని రాష్ట్రంలో సరికొత్త రాజకీయ సమీకరణలకు చంద్రబాబు తెరతీయనున్నారు. తెలుగుదేశం పార్టీ గతంలో కూడా బిజెపితో దోస్తీ కట్టిన దాఖలాలు ఉన్నాయి. 1999 – 2004 మధ్య వాజ్‌పేయి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వానికి తెలుగుదేశం పార్టీ మద్దతు తెలిపింది. ఆనాడు బిజెపి ప్రభుత్వంలో మంత్రి పదవులను కూడా చేపట్టింది. 2004 ఎన్నికల తరువాత బిజెపి యాంటీ మైనార్టీ వైఖరి వల్లే తమ పార్టీ ఓడిపోయిందని చంద్రబాబు చెప్పారు. బిజెపితో ఎన్నడూ కలవనని కూడా చెప్పారు. 2014లో ఎన్‌డిఎతో మళ్లీ చేతులు కలిపారు. విభజన తరువాత ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టారు. కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ భాగస్వామిగా చేరింది. 2019 ఎన్నికలకు కొన్ని మాసాల ముందు ఎన్‌డిఎ నుంచి బయటకు వచ్చేశారు.

12న డిఎస్‌సి నోటిఫికేషన్

- పోస్టులు 6,100
- నేడు టెట్ నోటిఫికేషన్
- షెడ్యూల్ విడుదల చేసిన మంత్రి బొత్స

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో 6,100 పోస్టుల భర్తీకి సంబంధించిన డిఎస్‌సి నోటిఫికేషన్ ఈ నెల 12న విడుదలవుతుందని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు. అలాగే ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నోటిఫికేషన్ ఈ నెల 8న విడుదలవుతుందని చెప్పారు. పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, కమిషనరు ఎస్ సురేష్‌కుమార్, ఉన్నత విద్యాశాఖ కమిషనరు పోలా భాస్కర్‌తో కలిసి డిఎస్‌సి, టెట్ షెడ్యూల్‌ను బుధవారం సచివాలయంలో విడుదల చేశారు. రాష్ట్రంలో ఏడు యాజమాన్యాలు కింద ఉన్న 6,100 పోస్టులను భర్తీ చేస్తున్నామని మంత్రి బొత్స తెలిపారు. 2024 ఏప్రిల్ నాటికి ఖాళీ అయ్యే ఖాళీలను ఈ నోటిఫికేషన్‌తో భర్తీ చేస్తామన్నారు. ఎస్‌జిటి 2,280, స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఎ) 2,299, టిజిటి 1,264, పిజిటి 215, ప్రిన్సిపల్ పోస్టులు ఉన్నాయని వివరించారు. 14,219 టీచర్ పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు భర్తీ చేసిందని చెప్పారు. సున్నా ఖాళీలు అనే విధానంతో ప్రతియేటా ఖాళీలను భర్తీ చేస్తామని తెలిపారు. డిఎస్‌సి-2018కు ఉన్న వయోపరిమితి 44 ఏళ్లే ఉంటుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు జూన్‌లో నియామక పత్రాలు అందిస్తామని చెప్పారు. ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ విద్యాసంవత్సరం మధ్యలో కాకుండా ముగిసిన తరువాత విరమణ చేసే అంశంపై ఆలోచన చేస్తున్నామని తెలిపారు. టెట్, డిఎస్‌సి షెడ్యూల్ తేదీలను ప్రవీణ్ ప్రకాష్, సురేష్ కుమార్ వివరించారు. cse.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా టెట్, డిఎస్‌సికి ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని వెల్లడించారు. జిల్లాల వారీ ఖాళీల వివరాలను రిజర్వేషన్లతో సహా నోటిఫికేషన్‌లో పొందుపరుస్తామని తెలిపారు. పరీక్షల నిర్వహణపై ఫిర్యాదుల నివృత్తికి ఈ నెల 8 నుంచి విద్యాశాఖ కమిషనరు కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తామన్నారు. టెట్‌కు ఈ నెల 8 నుంచి 17 వరకు, డిఎస్‌సికి 12 నుంచి 21 వరకు ఫీజులు చెల్లించవచ్చునని తెలిపారు. టెట్‌కు 8 నుంచి 18 వరకూ, డిఎస్‌సికి 12 నుంచి 22 వరకూ ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. ఆన్‌లైన్ మాక్ టెస్ట్ టెట్‌కు 19 నుంచి, డిఎస్‌సికి 24వ తేదీ నుంచి నిర్వహిస్తారన్నారు. టెట్‌కు 27 నుంచి మార్చి 9 వరకూ, డిఎస్‌సికి మార్చి 15 నుంచి 30 వరకూ పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. టెట్ ఫలితాలను మార్చి 14న, డిఎస్‌సి ఫలితాలను ఏప్రిల్ 7న విడుదల చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్లు ఎం రామలింగం, మేరీ చంద్రిక, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

17న హాజరవ్వండి

- కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టు ఆదేశం

న్యూఢిల్లీ : ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ఫిర్యాదుపై ఈ నెల 17న విచారణకు హాజరు కావాలని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు మెట్రోపాలిటన్ కోర్టు మంగళవారం సమన్లు జారీ చేసింది. ఢిల్లీ మద్యం పాలసీ విషయంలో మనీలాండరింగ్‌కు పాల్పడ్డారన్న కేసులో తాము పంపిన సమన్లకు కేజ్రీవాల్ స్పందించడం లేదని ఇడి కోర్టును ఆశ్రయించడంతో కోర్టు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. ఇడి ఫిర్యాదును స్వీకరించి విచారణను ప్రారంభించామని, ఈ నెల 17న కోర్టు ఎదుట హాజరుకావాలని సమన్లు జారీ చేసినట్లు అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ దివ్య మల్హోత్ర తెలిపారు. ఈ కేసులో తమ వాదనలు ముగిసాయని ఇడి తెలపడంతో తీర్పును మేజిస్ట్రేట్ రిజర్వ్ చేశారు. ఈ కేసులో ఇప్పటి వరకూ కేజ్రీవాల్‌కు ఇడి ఐదు సార్లు సమన్లు జారీ చేసింది. ఒక్కసారి కూడా ఆయన విచారణకు హాజరుకాలేదు. దీంతో ఇడి ఈ నెల 3న ఇడి కోర్టును ఆశ్రయించింది. కోర్టు ఆదేశాల పై ఆప్ నాయకులు జాస్మిన్ షా స్పందిస్తూ 'కోర్టు ఆదేశాలను అధ్యయనం చేస్తున్నాం. తరువాత తదనుగుణంగా అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం' అని తెలిపారు.

విభజన హామీల అమలు కోసం అసెంబ్లీ తీర్మానం చేయండి

- జగన్, చంద్రబాబుకు షర్మిల లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రత్యేక హోదాతోపాటు విభజన హామీలను అమలు చేయకుండా పదేళ్లుగా రాష్ట్రాన్ని మోసం చేస్తోందని అసెంబ్లీ వేదికగా చర్చించి తీర్మానం చేసి కేంద్రానికి, రాష్ట్రపతికి నివేదించాలని పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ప్రతిపక్షనేత నారా చంద్రబాబు నాయుడుకు బుధవారం లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్ హక్కుల పరిరక్షణ కోసం రాష్ట్రంలోని రాజకీయ పార్టీలన్నీ కలిసికట్టుగా డిమాండ్ చేయాలని కోరుకుంటున్నామని ఆమె లేఖలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం గడిచిన పదేళ్లలో అటు కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో ఐదేళ్లపాటు టిడిపి, మరో ఐదేళ్లు వైసిపి అధికారంలో ఉన్నా.. పునర్విభజన చట్టంలో పొందుపరిచిన హామీలు ఒక్కటైనా పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. నాడు బిజెపితో పొత్తులో ఉన్న టిడిపి ప్రభుత్వం ఐదున్నర కోట్ల మంది ప్రజల ఆశలను, ఆశయాలను తీర్చే హామీలను సాధించుకోవడానికి పోరాటం చేయలేదని తెలిపారు. రాష్ట్రానికి జరిగిన చారిత్రిక అన్యాయాన్ని సరిచేస్తామనే వాగ్దానంతో 2019లో వైసిపి అధికారంలోకి వచ్చినా ఎలాంటి మార్పులేదని విమర్శించారు. విభజన జరిగి పదేళ్లయినా ఇప్పటికీ ఐదున్నర కోట్ల మంది ఆశలను బిజెపి, టిడిపి, వైసిపి వమ్ము చేశాయని తెలిపారు.

ప్రజల గొంతుకగా, వారి ఆశలకు అనుగుణంగా విభజన హామీలపై కలిసి పోరాడుదామని కాంగ్రెస్ పార్టీ విజ్ఞప్తి చేస్తోందని కోరారు. ఇందులో భాగంగా ప్రతిపక్షాలన్నీ ఏకమై, రాజకీయాలకు అతీతంగా, రాష్ట్రం కోసం నిలబడి, కలబడాలని అన్నారు. రాష్ట్ర సమస్యలపై ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని కోరారు. పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా, విశాఖ కేంద్రంగా నూతన రైల్వేజోన్, రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు, వెనకబడిన ప్రాంతాలకు నిధులు, కడపలో ఉక్కు ఫ్యాక్టరీ, విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్, కొత్త రాజధాని నగర నిర్మాణం, రాష్ట్ర భవిష్యత్తు కోసం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రతిపాదనను తీవ్రంగా ప్రతిఘటించాలనే డిమాండ్లపై శాసనసభలో చర్చించి తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరారు.

నేడు పాక్ ఎన్నికలు

ఇస్లామాబాద్ : ఆర్థిక సంక్షోభం, రాజకీయ అస్థిరత పట్టి పీడిస్తున్న పాకిస్తాన్‌లో గురువారం పార్లమెంటు ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలకు వెళ్లడానికి ఒక రోజు ముందు బలూచిస్తాన్‌లో చోటుచేసుకున్న భారీ పేలుళ్లు 28మంది ప్రాణాలను బలిగొన్నాయి. ఈ ఎన్నికల్లో ప్రధానంగా బిలావల్ భుట్టో జర్దారీ నేతృత్వంలోని పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ, మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ నేతృత్వంలోని (పిఎంఎల్-ఎన్), జైలులో ఉన్న మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని పిటిఐ, మౌలానా ఫజల్ ఉల్ జమాతే ఉలేమా నేతృత్వంలోని పాకిస్తాన్ (ఫజల్) ప్రధానంగా పోటీ పడుతున్నాయి. ఇమ్రాన్ ఖాన్ పార్టీ సంప్రదాయక ఎన్నికల సింబల్ 'బ్యాట్' లేకుండా, ప్రచారం కూడా సరిగా లేకుండా ఎన్నికల్లో పాల్గొంటోంది. ఇప్పటివరకు జరిగిన 11 విడతల ఎన్నికలు రిగ్గింగ్, మ్యానిపులేటింగ్‌తోనే జరిగాయి. ఇప్పుడు కూడా పరిస్థితి అందుకు భిన్నంగా ఏమీ ఉండక పోవచ్చని పరిశీలకులు పేర్కొంటున్నారు. జాతీయ అసెంబ్లీకి 266 మంది ప్రతినిధులను నేరుగా ఎన్నుకోనున్నారు. వీటిలో 60 స్థానాలు మహిళలకు, 10 స్థానాలు మైనార్టీలకు రిజర్వు చేశారు. పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు మొదలవుతుంది.

రాష్ట్రాభివృద్ధిని గాలికొదిలేశారు

- ఎన్నికల ప్రసంగం చేసిన రాష్ట్ర ఆర్థికమంత్రి
- ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్‌పై సిపిఎం రాష్ట్ర కమిటీ
- ప్రత్యేక హోదా, రాజధానిపై మౌనముద్ర
- పోలవరం నిర్వాసితుల ప్రస్తావన లేదు
- వ్యవసాయానికి ప్రాధాన్యత తగ్గించారు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆర్థికమంత్రి బడ్జెట్ ప్రసంగం ఎన్నికల ప్రసంగంలా ఉంది తప్ప రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం గురించి ఏమాత్రం లేదని, రాష్ట్ర వెనుకబాటుతనానికి ముసుగువేసి గొప్పలు చెప్పుకుందని సిపిఎం రాష్ట్ర కమిటీ పేర్కొంది. ఈ మేరకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఐదేళ్ల ప్రభుత్వ పథకాలను ఏకరువు పెట్టడం తప్ప రాష్ట్రానికి కీలకమైనటువంటి సమస్యల గురించి ప్రస్తావించకపోవడం దారుణమని పేర్కొన్నారు. ప్రత్యేకహోదా, రాజధాని నిర్మాణం వంటి ముఖ్యాంశాలపై బడ్జెట్ ప్రసంగం మౌనముద్ర వహించడం తగదని పోలవరం ప్రాజెక్టు గురించి పేర్కొన్నప్పటికీ సర్వస్వం కోల్పోతున్న నిర్వాసితుల గురించి ఒక్క పదం కూడా లేకపోవడం ఈ ప్రభుత్వం నిర్వాసితుల పట్ల, గిరిజనుల పట్ల ఎంత కక్షపూరితంగా ఉందో అర్థమవుతోందని తెలిపారు. ఆశా, వివోఏ, వంటి మహిళా శ్రామికుల వేతనాలు పెంచామని ప్రభుత్వం గొప్పగా చెప్పింది. కానీ అంగన్‌వాడీ, మున్సిపల్ కార్మికులు, సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులకు సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీకి నిర్దిష్ట ప్రతిపాదనేమీ బడ్జెట్‌లో చూపలేదని ఆయన విమర్శించారు. డ్వాక్రా మహిళల అప్పులు రద్దు చేసే ప్రతిపాదనేమీ లేదని, రాబోతున్న రోజుల్లోనైనా సానుభూతిగా పరిశీలిస్తామని ఒక్కమాట కూడా మంత్రి తన ప్రసంగంలో పేర్కొనలేదని తెలిపారు. పైపెచ్చు వచ్చే బడ్జెట్ కూడా తామే పెడతాం అని గొప్పలు చెబుతున్నారని, రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న బిజెపితో వైసిపి షరీకయ్యిందనడానికి బడ్జెట్ ప్రసంగం ఓ నిదర్శనమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో మిగిలిన ఇతర సమస్యలనూ త్వరలో పరిష్కారం లభించబోతోందని చెప్పడం ద్వారా రానున్న రోజుల్లో బిజెపితో వైసిపి చెట్టపట్టాలేసుకునే వెళ్తుందని స్పష్టమవుతోందని విమర్శించారు. ఈ కారణంగానే ప్రత్యేకహోదా విషయంలోనూ, రాష్ట్రానికి కీలకమైన పోలవరం నిధులు, ముఖ్యంగా నిర్వాసితులకు సంబంధించి పునరావాసం వాటి విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా అడగలేకపోతోందని విమర్శించారు. విశాఖ ఉక్కు, రైల్వే జోన్, కడప ఉక్కు వంటి విషయంలోనూ అదే వైఖరి అవలంభించడం రాబోతున్న రోజుల్లో నూ కూడా అదే కొనసాగుతుందని అర్థమవుతుందని పేర్కొన్నారు. కీలకమైన వ్యవసాయ రంగం గురించి బడ్జెట్ ప్రసంగంలో నాలుగో చాప్టర్‌లో పేర్కొనడంలోనే ఈ ప్రభుత్వం వ్యవసాయానికి ఇస్తున్న ప్రాధాన్యత బోధపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేగాక ధరల స్థిరీకరణ నిధిని మూడు వేల కోట్ల రూపాయలతో ఏర్పాటు చేశామని చెప్పారే తప్ప ఎంత ఖర్చు చేసింది చెప్పలేదని, దీంతో ఆ ధరల స్థిరీకరణ నిధి ఉట్టి మాటే అని స్పష్టమవుతోందని విమర్శించారు. ఆర్‌బికెల ద్వారానే సర్వస్వం అంటున్న ప్రభుత్వం ఏ పంటకూ మద్దతు ధర చెల్లించడం లేదు సరికదా ముఖ్యమైన ధాన్యం కొనుగోలు కూడా మిల్లర్ల ఇష్టారాజ్యమే సాగుతోంది తప్ప ప్రభుత్వం కంట్రోలు ఏమాత్రం లేదన్నది ఇప్పటికే రైతులకు బోధపడినటువంటి సత్యమని వివరించారు. తమ భూములపై రీసర్వే పేరిట ఎవరెవరికో బదలాయింపు చేయిస్తున్నారని రైతులు ఒకవైపు గగ్గోలు పెడుతున్నారని, ల్యాండ్ టైటిలింగ్ యాక్టు సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా ఉందని న్యాయవాదులు రాష్ట్రవ్యాపితంగా ఆందోళనలు చేస్తున్నారని పేర్కొన్నారు. అయినా ఆర్థిక మంత్రి ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ని ఘనంగా చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. మరోవైపు పేదలవద్ద ఉన్న భూములను గుంజుకుని సంపన్నులకు కట్టబెట్టడానికి అసైన్డ్‌చట్టసవరణ చేసిన ప్రభుత్వం బడ్జెట్ ప్రసంగంలో దళితులకు, పేదలకు భూములు ఇచ్చేశామని చెప్పడం అన్యాయమని విమర్శించారు. రాష్ట్రంలో తలసరి విద్యుత్ వినియోగం 2019-20లో 1203 యూనిట్లు ఉందని, 2023 డిసెంబర్ నాటికి 1400 యూనిట్లకు పెరిగిందని గొప్పలు చెప్పినటువంటి ఆర్థిక మంత్రి ఈకాలంలో విద్యుత్ ఛార్జీలను ఎంతలా పెంచిందీ, ట్రూఅప్, ఎఫ్‌టిపిసిపిఏ పేరిట దొంగదెబ్బ ఎలా తీసింది ఒక్క ముక్క కూడా చెప్పకపోవడం దారుణమని తెలిపారు. అదానీ పవర్‌ని సెకీ ద్వారా చేసుకున్నటువంటి ఒప్పందాన్ని గొప్పగా చెప్పుకొని ఈ రాష్ట్రంలో అన్ని రోజుల్లోనూ దాదాపు అందుబాటులో ఉండే సోలార్ పవర్‌ని రూఫ్‌టాఫ్ ద్వారా ట్యాప్ చేసుకోగలిగిన అవకాశాన్ని వినియోగించుకో లేకపోతున్నాం అన్నటువంటి ఒక్క మాట కూడా ప్రస్తావించలేదని తెలిపారు. ఇల్లు కాదు, ఊళ్లే కట్టిస్తామని గొప్పగా చెప్పిన ప్రభుత్వం ఈ కాలంలో 30 లక్షలకు పైగా ఇళ్ల పట్టాలు ఇచ్చామని, 22 లక్షలకు పైగా ఇళ్లను ప్లాన్ చేశామని, వాటిలో 9 లక్షల ఇళ్లు పూర్తయిపోయాయని చెప్పినప్పటికీ వాస్తవ సంఖ్య మాత్రం ఈ జగనన్న కాలనీల్లో 1,62,538 మంది లబ్దిదారులు నివసిస్తున్నారు అని పేర్కొనడం, ఈ ఐదేళ్ల కాలంలో ఇళ్ల నిర్మాణం పట్ల ఎంత నిర్లక్ష్యం వహించిందో స్పష్టంగా అర్థమవుతోందని విమర్శించారు.

మీడియా పాయింట్

టిడిపి ఎమ్మెల్యేల సస్పెన్షన్

- సాగునీటి ప్రాజెక్టులు, గిట్టుబాటు ధరలపై పట్టు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శాసనసభలో టిడిపి ఎమ్మెల్యేలు రెండోరోజు సస్పెండయ్యారు. బుధవారం శాసనసభ సమావేశాలు ప్రారంభం కాగానే రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు, పంటలకు గిట్టుబాటు ధరలపై చర్చకు అవకాశం ఇవ్వాలని టిడిపి సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని స్పీకరు తిరస్కరించారు. రైతు బీమా, వ్యవసాయ యాంత్రీకరణ తదితర రైతాంగ సమస్యలను చర్చకు అనుమతించకపోవడాన్ని నిరసిస్తూ టిడిపి సభ్యులు ఆందోళనకు దిగారు. టిడిపి సభ్యులంతా వ్యవసాయ సమస్యలను పరిష్కరించాలని ఆకుపచ్చ శాలువాలతో సభలో నిరసన వ్యక్తం చేశారు. పోలవరం నిర్మించలేదని, ఆక్వాకు సబ్సిడీని ఎత్తేసిన ప్రభుత్వం, గిట్టుబాటు ధరలు, కౌలురైతుల సమస్యలను ప్రస్తావిస్తూ నినాదాలు చేశారు. చర్చకు అనుమతించాలని స్పీకరు పోడియం వద్ద ఆందోళన చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో ఎమ్మెల్యేలు నందమూరి బాలకృష్ణ, బెందాళం అశోక్, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నిమ్మకాయల చినరాజప్ప, గణబాబు, వెలగపూడి రామకృష్ణబాబు, నిమ్మల రామానాయుడు, ఏలూరి సాంబశివరావు, డోలా బాల వీరాంజనేయస్వామిని స్పీకరు తమ్మినేని సీతారామ్ సస్పెండ్ చేశారు. అంతకుముందు రైతు సమస్యలపై టిడిపి శాసనసభాపక్షం నిరసన చేపట్టింది. ప్లకార్డులు ప్రదర్శిస్తూ సచివాలయం అగ్నిమాపక కేంద్రం నుంచి అసెంబ్లీ వరకు ర్యాలీ చేపట్టారు. ఐదేళ్లుగా వ్యవసాయ రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆగ్రహించారు. రైతులకు ఊపిరి వంటి పంటల బీమాను అటకెక్కించారని, పెట్టుబడి రాయితీ ఊసేలేదని అన్నారు. రైతులు క్రాప్ హాలీడే ప్రకటించేలా చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదేనని విమర్శించారు.

మండలి సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సిలు లక్ష్మణరావు, ఐవి

చంద్రబాబు సిబిఐ విచారణ కోరాలి : మంత్రి గోవర్ధన్ రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తన ప్రమేయంతోనే కోర్టులో రికార్డులు చోరీకి గురయ్యాయని టిడిపి చేసిన ఆరోపణలపై తనకు సిబిఐ క్లీన్‌చిట్ ఇచ్చిందని, తన మాదిరే చంద్రబాబు కూడా వచ్చిన అవినీతి ఆరోపణలపై నీతిమంతుడని నిరూపించుకునేందుకు సిబిఐ విచారణ కోరాలని వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. చంద్రబాబుపై ఉన్న కేసుల్లో ఒక్కదానికైనా సిబిఐ విచారణకు సిద్ధపడాలని, ఇందుకు 24 గంటల్లో చంద్రబాబు స్పందించాలని కోరారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలోని పబ్లిసిటి సెల్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ కేసులో ఆరోపణలన్నీ అవాస్తవమని సిబిఐ తేల్చినా తనపై టిడిపి తప్పుడు ఆరోపణలు చేస్తోందన్నారు. ఈ అంశంపై చంద్రబాబు, లోకేష్, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు.

శ్రీశైలం ముంపు బాధితులకు జిఓ 98 అమలు చేయాలి

- నందికొట్కూర్ ఎమ్మెల్యే ఆర్థర్

అమరావతి బ్యూరో: శ్రీశైలం ప్రాజెక్టు, పోతిరెడ్డిపాడు, బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ వంటి ప్రాజెక్టుల కోసం భూములు కోల్పోయిన భాదితులకు జిఓ 98 ప్రకారం ఉద్యోగాలు కల్పించాలని నందికొట్కూర్ ఎమ్మెల్యే ఆర్థర్ కోరారు. బుధవారం శాసనసభలో స్వల్పకాలిక చర్చలో ఆయన జిఓ 98 అమలుపై మాట్లాడారు. నందికొట్కూరు నియోజకవర్గంలోని పగిడ్యాల, జూపాడుబంగ్లా, కొత్తపల్లి, పాములపాడు మండలాల్లో వేలాది ఎకరాల భూములను రైతులు పోగొట్టుకున్నారని అన్నారు. భూములు కోల్పోయిన నిర్వాసితులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చేందుకు తీసుకొచ్చిన 98 జిఓ పూర్తి స్థాయిలో అమలు కాలేదన్నారు. ఇప్పటికీ 700 మందికి పైగా జిఓ 98 బాధితులు వున్నారని అన్నారు. ఈ సమస్య ముఖ్యమంత్రి దృష్టిలో కూడా వుందని తెలిపారు. తక్షణం ఉద్యోగాలు కల్పించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

జిఓల ప్రకారం వేతనాలివ్వాలి

- ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వం గతంలో విడుదల చేసిన జిఓల ప్రకారం మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు వేతనాలు ఇవ్వాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మికి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు, కోశాధికారి ఎస్ జ్యోతిబాసు బుధవారం వినతిపత్రం అందించారు. జిఓ నెంబరు 11 ప్రకారం పంప్‌వాల్వ్ ఆపరేటర్, డ్రైవర్, ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, మెకానిక్, పెయింటర్, సూపర్‌వైజర్ తదితర కేటగిరీల్లో స్వతంత్రంగా పనిచేసేవారికి స్కిల్డ్ వర్కరుగా, ఏడాది పాటు అసిస్టెంట్ హెల్పర్‌గా పనిచేసిన అనుభవం ఉన్నవారిని సెమీస్కిల్డ్ వర్కరుగా గుర్తించాలని కోరారు. జిఓ 11 కేటగిరిలో లేని మున్సిపల్ రంగంలో లేబర్ టెక్నీషియన్ తదితర విధులు నిర్వహించే వారికి 202 జిఓ ప్రకారం, వివిధ క్యాటగిరీలకు సంబంధించి జిఓ ఎంఎస్ 11, 7 ప్రకారం వేతనాలు చెల్లించడానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఆశలన్నీ అప్పులపైనే..

- రుణ వాయిదాలకే రూ.21 వేల కోట్లు
- కేంద్ర నిధులపైనా ఆశలు గల్లంతు
- ద్రవ్యలోటు కూడా రూ.50 వేల కోట్లకుపైనే

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర ప్రభుత్వ కొత్త బడ్జెట్‌లో ఆదాయ వనరుల సమీకరణను చూపించడంలో అస్పష్టత నెలకొంది. కేవలం కేంద్రం నుంచి వచ్చే వాటా నిధులు, సొంత పన్నులు, రుణాలు వంటి వాటిపైనే ఎక్కువ ఆధారపడినట్లు కనిపించింది. ఎంతగా వ్యయాన్ని తగ్గించి చూపించాలనుకున్నా సాధ్యం కాని పరిస్థితి నేపథ్యంలో లోటు కూడా భారీగానే ఉంటుందని బడ్జెట్ ప్రతిపాదనల్లో అంగీకరించాల్సి వచ్చింది. చివరకు సంక్షేమానికి కూడా నిధులను గణనీయంగా తగ్గించడం గమనార్హం. అందుకే గతంలో ఎన్నడూ లేనివిధంగా బడ్జెట్ మొత్తాన్ని తక్కువ వృద్ధితో ప్రతిపాదించింది. బుధవారం ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్‌లో అంతా గణాంకాల గారడీగానే అభివర్ణించాల్సిన పరిస్థితి కనిపిస్తోందని ఇతర శాఖల అధికారులు కూడా వ్యాఖ్యానిస్తున్నారు. గతేడాది రూ.2,79,279 కోట్లతో బడ్జెట్‌ను ప్రతిపాదించగా, ఈ ఏడాది మాత్రం గతంలో లేనంత స్వల్ప వృద్ధితో రూ.2,86,389 కోట్లతో బడ్జెట్‌ను ప్రతిపాదించడం గమనార్హం. గతేడాది కన్నా కేవలం రూ.7,120 కోట్లు మాత్రమే పెంచింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ప్రతిపాదించిన ఆదాయం కన్నా చివరకు వచ్చిన ఆదాయం తక్కువగానే రికార్డయిన కారణంగా కొత్త ఆర్థిక సంవత్సరంలో గతేడాది కంటే కొద్దిగా ఆదాయాన్ని తగ్గించి చూపించింది. రాష్ట్ర పన్నుల ద్వారా ఈ ఏడాది రూ.95,756 కోట్లు వస్తుందని తేల్చగా, కొత్త సంవత్సరంలో ఏకంగా రూ.లక్ష కోట్లకుపైగా వస్తుందని పేర్కొన్నారు. పన్నేతర ఆదాయం కూడా మరో నాలుగు వేల కోట్లు ఎక్కువగా వస్తుందని చెబుతున్నారు. ఏయే కోణాల్లో ఈ ఆదాయం వస్తుందన్నది అస్పష్టంగా ఉన్నట్లు విమర్శలు వస్తున్నాయి.

గ్రాంట్లపై ఆశల్లేవు

కేంద్రం ఇచ్చే నిధులపై ఎక్కువగా రాష్ట్ర ప్రభుత్వాలు ఆశలు పెట్టుకుంటాయి. తాజా బడ్జెట్‌లో మాత్రం ఈ గ్రాంట్లపై ఆశలు లేవన్నట్లుగానే ఆర్థికశాఖ ప్రతిపాదనలు కనిపిస్తున్నాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.46,834 కోట్లు కేంద్రం నుంచి వస్తాయని బడ్జెట్‌లో ప్రతిపాదించగా, కేవలం రూ.45,803 కోట్లు వస్తున్నట్లు తేల్చారు. 2024-25 ప్రతిపాదనల్లో ఈ గ్రాంట్లు రూ.32,127 కోట్లు మాత్రమే వస్తాయని ప్రతిపాదించడం గమనార్హం. గతేడాది కన్నా ఏకంగా రూ.13 వేల కోట్లకుపైగా కేంద్రం నుంచి నిధులు తగ్గుతాయన్న నిర్ణయానికి రాష్ట్ర ప్రభుత్వం వచ్చినట్లు తెలుస్తోంది.

భారీ రుణాలపైనే మళ్లీ ఆశలు

ఆదాయ మార్గాలు పెరగకపోవడంతో కొత్త ఏడాది కూడా రుణాలపైనే ఆధారపడాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. బహిరంగ మార్కెట్ రుణాల ద్వారా రూ.70 వేల కోట్లు సమీకరించాలని నిర్ణయించింది. గతేడాది రూ.63 వేల కోట్లు సేకరించాలని నిర్ణయించగా, వార్షికాంతానికి రూ.69 వేల కోట్లు సేకరించినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఇప్పుడు రూ.70 వేల కోట్లు బడ్జెట్‌లో ప్రతిపాదించగా, 2024-25 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి మరింతగా పెరిగే పరిస్థితి ఉంటుందని ఆర్థికశాఖ చెబుతోంది. అలాగే కేంద్రం నుంచి వచ్చే, ఇతర రుణాలను కలిపి మరో రూ.8,600 కోట్ల వరకు వస్తాయని తాజా బడ్జెట్‌లో ప్రతిపాదించింది. మొత్తం రుణాలు రూ.79,664 కోట్లకు చేరుకుంటాయని పేర్కొంది.

సంక్షేమానికి కత్తెర

సంక్షేమమే తమ విధానం అంటూ చెబుతున్న ప్రభుత్వం ఈసారి బడ్జెట్‌లో భారీ కోతలు విధించినట్లు కనిపిస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.51,346 కోట్ల వరకు ప్రతిపాదించగా, ఆ నిధులను దాదాపు ఖర్చు చేసినట్లు ఆర్థికశాఖ చూపించింది. తాజాగా ఆర్థిక సంవత్సరంలో మాత్రం ఈ నిధులను కేవలం రూ.44,669 కోట్లకు కుదించడం గమనార్హం. అంటే ఈ సంక్షేమానికి గతేడాది కంటే రూ.6,799 కోట్ల వరకు తక్కువగా ఉన్నట్లు తేలింది. లోటు కూడా గణనీయంగానే ఉంటుందని కొత్త బడ్జెట్‌లో ప్రతిపాదించారు. గతేడాది ద్రవ్యలోటు రూ.54,587 కోట్లు ఉంటుందని ప్రతిపాదించగా, చివరికి రూ.60 వేల కోట్ల వరకు చేరుకున్నట్లు పేర్కొన్న ప్రభుత్వం కొత్త ఏడాదిలో ఈ లోటు రూ.55,817 కోట్లు ఉంటుందని ప్రతిపాదించింది. ఆదాయ లోటు కూడా రూ.24,758 కోట్లు ఉంటుందని పేర్కొంది.

కేంద్ర ప్రభుత్వ సహకారంతో..

విభజన సమస్యల పరిష్కారమన్న మంత్రి బుగ్గన

- రూ.2.86 లక్షల కోట్లతో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

స్వయం సాధికారత దిశగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్నామని, స్ఫూర్తిదాయక పథకాలు, విస్తృత విధివిధానాల సమ్మిళితంగా రాష్ట్ర ప్రజల భవిష్యత్‌ను ఎవరికివారే ముందుకు తీసుకెళ్లే విధంగా స్వయం సాధికారత దిశలో నడిపిస్తున్నామని ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో విభజన సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని మంత్రి పేర్కొనడం గమనార్హం. రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ అంచనాలు, ఓట్ ఆన్ అకౌంట్‌ను అసెంబ్లీలో ప్రతిపాదించారు. శాసనమండలిలో మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి ప్రతిపాదించారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆర్థికాభివృద్ధి, మౌలిక సదుపాయాల, శ్రేయోరాజ్యస్థాపన జరిగిందని అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2,86,389 కోట్లతో బడ్జెట్ అంచనాలు ప్రతిపాదించారు. ప్రసంగంలో 17 సూక్తులు ప్రస్తావించారు. ఈసారి ప్రసంగం సుదీర్ఘసమయం సాగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా బడ్జెట్ ప్రసంగం చదువుతున్న సమయంలో రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో పెన్షన్లు, ఇతర ప్రభుత్వ పథకాలు పొందిన వారి అభిప్రాయాలను స్లైడ్ రూపంలో ప్రదర్శించారు. ప్రసంగం సాగుతున్న సమయంలో ఏ జిల్లా ప్రాజెక్టు వస్తే ఆ జిల్లా నాయకులను ఆయన స్పందించాలని సూచనలు చేశారు. కర్నూలు జిల్లా ప్రాజెక్టులు వచ్చిన సమయంలో ఆ జిల్లా వారు స్పందించాలని కోరినా స్పందన కనిపించలేదు. రెండోసారి మరలా ప్రస్తావించారు. అలాగే విద్యాశాఖ గురించి మాట్లాడుతున్న సమయంలో మంత్రి బొత్స పేరును ప్రస్తావించారు. దీంతో సభ్యులు అప్పుడప్పుడు బల్లలు చరుస్తూ ఉత్సాహపరిచారు. దాదాపు లక్షా 35 వేల మంది ఉద్యోగులతో 15,004 గ్రామ, వార్డు సచివాయాలను ఏర్పాటు చేశామని, 2 లక్షల 66 వేల మంది వలంటీర్ల నియామకం ద్వారా సకాలంలో అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందించగలుగుతున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యాటక ప్రాధాన్యత కలిగిన 20 ముఖ్య ప్రాంతాల్లో పర్యాటక పోలీస్ స్టేషన్లు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో వైద్య, దంత వైద్య కోర్సుల్లో 50 శాతం కోటాను, మిగతా అన్ని కోర్సుల్లో 35 శాతం కోటాను ప్రభుత్వ కోటాగా కేటాయించామన్నారు.

2024-25 బడ్జెట్ అంచనా రూ.2,30,110.412 కోట్లుగానూ, మూలధన వ్యయం రూ.30,530.18 కోట్లుగా ప్రతిపాదించారు. రెవెన్యూ లోటు దాదాపు రూ.24,758.22 కోట్లు, ద్రవ్యలోటు రూ.55,817.50 కోట్లుగా అంచనాలు సమర్పించారు. ద్రవ్యలోటు జిఎస్‌డిపిలో 3.51 శాతం, రెవెన్యూలోటు 1.56 శాతమని పేర్కొన్నారు. ఏప్రిల్, మే, జూన్, జులై వరకూ ఈ అంచనాలు అమల్లో ఉంటాయి. పూర్తిస్థాయి పెట్టుబడి అంచనాలు, సవివర ప్రతిపాదనలు ఎన్నికల అనంతరం రాబోయే ప్రభుత్వం ప్రవేశపెడుతుంది. 2024 మార్చి 31 వరకూ సవరించిన అంచనాలనూ ప్రతిపాదించారు. మూస పద్ధతుల్లో ప్రజల సమస్యలు పరిష్కరించలేమని ముఖ్యమంత్రి పాదయాత్ర ద్వారా తెలుసుకున్నామని, దానికి అనుగుణంగా అనేక కార్యక్రమాలు రూపొందించి గత ఐదేళ్లుగా ప్రజల జీవితాల్లో వెలుగు నింపుతున్నామని అన్నారు. పాలనా వికేంద్రీకరణతో గడప గడపకే ప్రభుత్వం అనే విధానాన్ని ప్రవేశపెట్టామని పేర్కొన్నారు.

భూ యాజమాన్య హక్కుల చట్టాన్ని రద్దు చేయాలి

- సిపిఎం రాష్ట్ర కమిటీ తీర్మానం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం 2023 డిసెంబరు 31న అమల్లోకి తీసుకొచ్చిన భూయాజమాన్య హక్కుల చట్టాన్ని రద్దు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ తీర్మానించింది. రెండురోజులపాటు విజయవాడలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఈ మేరకు చేసిన తీర్మానాన్ని బుధవారం మీడియాకు విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 31.10.2023 నుండి 'భూ యాజమాన్య హక్కుల చట్టాన్ని' అమలులోకి తెస్తున్నట్లు ప్రకటించింది. ఐదుగురు అధికారులతో రాష్ట్ర ల్యాండ్ అథారిటీని ఏర్పాటు చేసిందని, ఇది పేదలకు తీరని నష్టమని పేర్కొంది. పరిశ్రమలకు భూసేకరణను సులభతరం చేయడం, భూ వివాదాలను పరిష్కరించే యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం, కింది స్థాయి కోర్టులకు వెళ్లకుండా నిరోధించడం, భూ యాజమాన్య పత్రాలు లేనివారి భూములను కార్పొరేట్ ల్యాండ్ అథారిటీకి బదలాయించడం ఈ చట్టం ద్వారా చేస్తారని పేర్కొన్నారు. ప్రపంచ వాణిజ్యసంస్థ సలహా ప్రకారం నీతి ఆయోగ్ తయారు చేసిన మోడల్ యాక్ట్ ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని హడావుడిగా సిద్ధం చేసిందని పేర్కొన్నారు. సమగ్ర భూసర్వే సమస్యలు అనేకం పరిష్కారం కాకుండా ఉన్నాయని, ఇంతలో ఈ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నెత్తిన రుద్దిందని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో కార్పొరేట్ ల్యాండ్ అథారిటీని ఏర్పాటు చేయడం, న్యాయ వ్యవస్థకు సంబంధం లేకుండా ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయడం ఈ చట్టం ప్రత్యేకతని తెలిపారు. విదేశీ పెట్టుబడికి ఎలాంటి అడ్డంకులూ లేకుండా రైతులతో పనిలేకుండా ఎంత బాగా ఏర్పాట్లు చేస్తే ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో అంత మంచి ప్రపంచ ర్యాంకు వస్తుందని, ప్రజల ఆస్తులను సులభంగా కాజేయొచ్చని, దీనికోసం తాపత్రయమే ఈ చట్టం తీసుకు రావడంలో హడావుడి కనిపిస్తుందని తీర్మానంలో పేర్కొంది.

కోర్టు కేసులు 66 శాతం భూ సంబంధమైనవని ప్రభుత్వం ప్రకటిస్తోందని, ప్రభుత్వ నిర్ణయాలు నచ్చక భూ యాజమానులు కోర్టులకు వెళ్తున్నారని, లోకల్ కోర్టులకు వెళ్లకుండా చేసి భూ వివాదాలకు సరైన పరిష్కారాలు చూపని అధికారులనే ఈ బాధ్యతల్లో నియమించే అవకాశం ఈ చట్టం కల్పిస్తోందని పేర్కొన్నారు.

జిల్లా అప్పిలేట్ అధికారుల తీర్పులపై హైకోర్టుకు వెళ్లాల్సివస్తుందని, ఇది సామాన్యులకు సాధ్యమయ్యేది కాదని పేర్కొన్నారు. ఎంతో కాలంపైగా చెట్టూపుట్ట చదును చేసుకున్న వాళ్ళు, వివిధ సేవలందిస్తూ ఎలాంటి భూ యాజమాన్య కాగితాలు లేనివాళ్లు ఆ భూముల నుండి గెంటి వేయబడతారని పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ భూ యజమానులందరూ వారి భూ ఆధారాలను సమర్పించమంటోందని, దీంతో వారి ఎజెండా ప్రారంభమవుతుందని తీర్మానంలో పేర్కొన్నారు. కొత్త వివాదాలను సృష్టిస్తూ, పేదలను ఆ భూముల నుండి తరిమివేస్తూ, న్యాయం కోసం స్థానిక కోర్టులకు వెళ్లకుండా చేసే ఈ ప్రజా వ్యతిరేక 'భూ హక్కుల చట్టాన్ని' రద్దు చేయాలని కోరారు. దీనికోసం రైతులు, పట్టణ ప్రజలు, న్యాయవాదులు చేస్తున్న ఆందోళనకు సిపిఎం తరపున మద్దతు ప్రకటిస్తూ తీర్మానించారు.

గురుకుల ఉపాధ్యాయ సమస్యలపై చర్చించాలి

- మండలిలో పిడిఎఫ్ వాయిదా తీర్మానం
- రైతాంగ సమస్యలపై చర్చించాలని టిడిపి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గురుకుల ఉపాధ్యాయుల సమస్యలపై చర్చను కొనసాగించాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కెఎస్ లక్ష్మణరావు, ఐ వెంకటేశ్వరరావు, స్వతంత్ర ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ శాసనమండలిలో వాయిదా తీర్మానం అందించారు. మండలి ప్రారంభం కాగానే బుధవారం ఈ వాయిదా తీర్మానాలను ఛైర్మన్‌కు అందించారు. వీటిని మండలి ఛైర్మన్ కొయ్యే మోషేను రాజు తిరస్కరించారు. గురుకుల సిబ్బందికి నాలుగు నెలల నుంచి వేతనాలు ఇవ్వలేదని లక్ష్మణరావు అన్నారు. వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై చర్చించేందుకు అనుమతినివ్వాలని కోరారు. రాష్ట్రంలో రైతాంగ సమస్యలపై చర్చించాలని టిడిపి సభ్యులు వేపాటి చిరంజీవిరావు, కంచర్ల శ్రీకాంత్, బిటి నాయుడు, భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి, పంచుమర్తి అనురాధ ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని కూడా ఛైర్మన్ తిరస్కరించారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఆదుకోకపోవడంతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతోందని టిడిపి సభ్యులు చెప్పారు. లోపభూయిష్టమైన బీమా విధానాన్ని రద్దు చేయాలని పట్టుబట్టారు. వాయిదా తీర్మానాలపై చర్చించాలని పట్టుబడుతూ పిడిఎఫ్, టిడిపి సభ్యులు వారి సీట్ల వద్దే నిరసన వ్యక్తం చేశారు. సభ్యుల ఆందోళన కొనసాగుతుండగానే సభను ఛైర్మన్ కొనసాగించారు. అనంతరం సభను 11 గంటల వరకు వాయిదా వేశారు. సభ ప్రారంభం కాగానే పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ 2024-25 బడ్జెట్‌ను మండలిలో ప్రవేశపెట్టారు.

అపరిష్కృతంగానే విభజన సమస్యలు

- బడ్జెట్‌లో అభివృద్ధికి ప్రాధాన్యత లేదు: పిడిఎఫ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బడ్జెట్‌లోని 'కేంద్ర, రాష్ట్ర సంబంధాలు-విభజన సమస్యలు' అనే అంశంలో విభజన సమస్యలన్నీ పరిష్కారమయ్యాయని ప్రభుత్వం పేర్కొనడం దారుణం అని పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. శాసనమండలిలో పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై మరో పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావుతో కలిసి ఆయన మీడియా పాయింట్‌లో మాట్లాడారు. ఎపి విభజన హామీలు, చట్టాలకు సంబంధించి ప్రధాన అంశాలు ఇంత వరకు పరిష్కారం అవ్వలేదన్నారు. కడప ఉక్కు ఫ్యాక్టరీ, రామాయపట్నం ఓడరేవు, విశాఖ రైల్వేజోన్ తదితర ప్రధాన సమస్యలు పరిష్కారం అవ్వలేదని తెలిపారు. ఇవన్నీ పరిష్కరం అవ్వకుండా కేంద్ర, రాష్ట్ర సంబంధాలన్నీ సజావుగా ఉన్నాయని, విభజన సమస్యలన్నీ పరిష్కరించబడుతున్నాయని చెప్పడంలో అర్థం లేదన్నారు. బడ్జెట్‌లో ఐదేళ్లుగా డిబిటి ద్వారా రూ.4 లక్షల 21 వేల కోట్లు ప్రజలకు బదిలీ చేశామని మాత్రమే ప్రముఖంగా చెప్పారని, అభివృద్ధికి సంబంధించిన అంశాలు లేవన్నారు. పోలవరం ప్రాజెక్టు ఎప్పటికి పూర్తవుతుందో స్పష్టత లేదన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు సబ్‌ప్లాన్‌ను ఈ ప్రభుత్వం పూర్తిగా నీరుగార్చిందన్నారు. డిబిటి పథకాలనే ఎస్‌సి, ఎస్‌టి, బిసి సబ్‌ప్లాన్‌లకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం మార్చేసిందన్నారు. 56 బిసి కార్పొరేషన్‌లు ఏర్పాటు చేశామని బడ్జెట్‌లో చెప్పిందని, వాటి ద్వారా ఖర్చు చేయడానికి నిధులు ఎంత కేటాయించింది చెప్పలేదని అన్నారు. రహదారుల అభివృద్ధికి రూ.2,626 కోట్లు ఖర్చు చేశామని చెప్పడం సత్యదూరమన్నారు. రాష్ట్రంలో ప్రధాన రహదారుల పరిస్థితి ఎంత అధ్వానంగా ఉందో చూస్తున్నామన్నారు. పాలనా వికేంద్రీకరణ స్థానిక సంస్థలను ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని, సర్పంచులకు ఎటువంటి అధికారాలూ లేకుండా చేసిందన్నారు. ఉద్యోగులకు 11వ వేతన సంఘం సిఫార్సులు అమలు చేశామని, ఆశాలు, అంగన్‌వాడీలకు వేతనాలు పెంచామని చెప్పడం సత్యదూరంగా ఉందన్నారు. ఐదేళ్లకాలంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లకు సంబంధించి 40 ఏళ్లలో ఎన్నడూ లేనంత వెనకడుగు పడిందన్నారు.

అప్పులు తప్పుల చిట్టా

బడ్జెట్‌పై జైభారత్ నేషనల్ పార్టీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ

బడ్జెట్ అప్పులు తప్పుల చిట్టాగా ఉందని జైభారత్ నేషనల్ పార్టీ అధ్యక్షులు వి.వి.లక్ష్మీనారాయణ విమర్శించారు. అప్పులు చేసి డబ్బులు పంచితే అది అభివృద్ధా అని ప్రశ్నించారు. నగదు బదిలీ ద్వారా పేదరికాన్ని తొలగించాలని ఆర్థిక మంత్రి ఆత్మ వంచన ప్రకటనలు చేశారని విమర్శించారు. పిల్లలకు ఇస్తున్న పథకాల్లో వాస్తవాలు లేవని పేర్కొన్నారు.

సాంఘిక సంక్షేమశాఖలకు నిధులు తగ్గింపు

కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి మాల్యాద్రి

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీతో సాంఘిక సంక్షేమశాఖకు నిధులను తగ్గించిందని కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి విమర్శించారు. సాంఘిక సంక్షేమశాఖ కోసం కేటాయించిన నిధులు నరవత్నాలకు తప్ప దళితుల మౌలిక సదుపాయాలకు లేదని తెలిపారు.

వ్యవసాయ రంగానికి మద్దతు లేదు

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

బడ్జెట్లో వ్యవసాయ రంగానికి మద్దతు లేదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకరరెడ్డి విమర్శించారు. మాటలు కోటలు దాటడం తప్ప అడుగులు గడప దాటడం లేదని వ్యాఖ్యానించారు. తుపాన్లో పంటలు దెబ్బతిన్న రైతులకు రూ.1200 కోట్లను మాత్రమే ప్రతిపాదించారని ఇవి ఏ మూలకూ సరిపోవని తెలిపారు. వివాదాస్పదంగా ఉన్న భూహక్కు చట్టం గొప్ప చట్టంగా అభివర్ణిస్తూ మంత్రి ప్రసంగం సాగిందని విమర్శించారు.

32 శాతం అప్పులు

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు

2024-25 బడ్జెట్లో 32 శాతం అప్పులతో లోటు బడ్జెట్‌ను పూడాల్సిని చూశారనిఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు తెలిపారు. అప్పుల సుడిగుండంలో చిక్కుకున్న రాష్ట్రాన్ని బయటపడేయడానికి ప్రజలపై పన్నుల భారాలు వేయడం తప్ప మరొకమార్గం లేదని పేర్కొన్నారు. కొనుగోలుశక్తి పెంచాల్సిన పాలకులు, బటన్ నొక్కడం ద్వారా జీవనోపాధికి దెబ్బ తగులుతుందని విమర్శించారు.

గందరగోళం సృష్టించడమే టిడిపి పని : నారాయణస్వామి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అసెంబ్లీలో గందరగోళం సృష్టించడమే టిడిపి సభ్యులు పనిగా పెట్టుకున్నారని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి ఆరోపించారు. సభను సజావుగా జరగకుండా అడ్డుకునేందుకు టిడిపి సభ్యులు సభకు హాజరవుతున్నారన్నారు. గతంలో చంద్రబాబు పాలన ఎలా ఉందో.. ఇప్పుడు తమ ప్రభుత్వ పాలన ఎలా ఉందో ప్రజలు అర్థం చేసుకుంటున్నారన్నారు. బుధవారం ఆయన మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. పేద ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాన్ని చూసి టిడిపి ఓర్వలేకపోతోం దన్నారు. భూ కబ్జాదారులు, పెత్తందారులను అధికారంలోకి తీసుకురావాలనేదే ప్రతిపక్షం కోరిక అని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధుల్లో బినామీల పేరుతో అవినీతి జరిగిందన్నారు. ఇప్పుడు అనేక మందికి ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు సంక్షేమ లబ్ధి నేరుగా అందుతోందన్నారు.

టిడిపి సభ్యుల బాధ్యతారాహిత్యం

మంత్రి చెల్లుబోయినఅసెంబ్లీలో టిడిపి సభ్యులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని, మీడియాలో కనిపించాలని అసెంబ్లీలో అల్లరి చేస్తున్నారని సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ విమర్శించారు. స్పీకరు పోడియంపైకి దూసుకెళ్లడమే పనిగా పెట్టుకున్నారన్నారు. తమ పాలనలో రైతులకు ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వని టిడిపి అసెంబ్లీలో వాటిపై ప్రశ్నించడం శోచనీయమన్నారు.

జగన్‌తోనే ప్రయాణం : ఎంఎస్ బాబు

కాంగ్రెస్‌లోకి తాను వెళుతున్నట్లు వస్తున్న వార్తల్లో ఎటువంటి నిజం లేదని పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అన్నారు. జగన్‌తోనే తన ప్రయాణం కొనసాగుతుందన్నారు.

జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి : మద్దాల గిరి

జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మద్దాల గిరి అన్నారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రం లోటులోనే ఉందన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందడం వల్లే ప్రజలకు సంక్షేమ పథకాలు అందించగలిగారన్నారు.

కానిస్టేబుల్‌ను చంపడం దారుణం

- సిపిఎం రాష్ట్ర కమిటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అన్నమయ్య జిల్లా కంభంవారి పల్లె మండలం ఎంవిపల్లి గ్రామం వద్ద ఎర్రచందనం స్మగ్లర్లు టాస్క్‌ఫోర్స్ కానిస్టేబుల్ గణేశ్‌ను కారుతో ఢీకొట్టి చంపడం దారుణమని సిపిఎం రాష్ట్ర కమిటీ పేర్కొంది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. హత్యను ఖండించారు. ఘటనకు కారకులైన వారిని వెంటనే అరెస్టు చేసి, తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎర్రచందనం స్మగ్లర్లు కొంతకాలంగా పేట్రేగిపోతున్నా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం గర్హనీయమని, కానిస్టేబుల్ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

మూగజీవాలతో వెళ్తున్న కంటైనర్ బోల్తా

- ఇద్దరు వ్యక్తులు.. 35 పశువులు మృతి

ప్రజాశక్తి - పెద్దవడుగూరు

ఓ కంటైనర్ అదుపు తప్పి బోల్తా పడిన ఘటనలో ఇద్దరు వ్యక్తులు, మూగజీవాలు మృతి చెందిన ఘటన అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం కాశేపల్లి టోల్‌గేట్ వద్ద చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీనివాసులు తెలిపిన వివరాల మేరకు.. ఓ కంటైనర్ వాహనం కర్నూలు వైపు నుంచి బెంగళూరుకు ఆవులు, ఎద్దులను తీసుకుని వెళ్తోంది. బుధవారం వేకువజామున మూడు గంటల సమయంలో పెద్దవడుగూరు మండలం కేసేపల్లి టోల్‌ప్లాజా వద్ద అదుపు తప్పి బోల్తా పడింది. అటుగా వెళ్తున్న వాహనదారులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అప్పటికే కంటైనర్‌లో ఉన్న ఇద్దరు వ్యక్తులు, ఆవులు, ఎద్దులు కలిపి మొత్తం 35 మృతి చెందినట్లు గుర్తించారు. మృతులు శ్రీకాకుళం జిల్లాకు చెందిన శ్రీనివాసరావు (43), విశాఖపట్నంకు చెందిన ఈశ్వరరావు (53)గా గుర్తించారు. ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మట్టి పెళ్లలు విరిగిపడి కార్మికుడు దుర్మరణం

- పైప్‌లైన్‌కు మరమ్మతులు చేస్తుండగా ఘటన

ప్రజాశక్తి-తెనాలి (గుంటూరు జిల్లా)

తాగునీటి పైపులైన్‌కు మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు మట్టి పెళ్లలు పడి ఓ కార్మికుడు మృతి చెందారు. ఈ సంఘటన గుంటూరు జిల్లా తెనాలి పట్టణంలో బుధవారం చోటుచేసుకుంది. మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న పట్టణ పర్యటనలో భాగంగా పైప్‌లైన్ లీకేజీలు అరికట్టాలని సిబ్బందిని ఆదేశించారు. దీంతో, ఐతానగర్ ఎస్‌బిఐ సమీపంలో తాగునీటి పైప్‌లైన్‌కు అధికారులు మరమ్మతులు చేపట్టారు. బాపట్ల జిల్లా చుండూరు మండలం చినపరిమికి చెందిన అయిమల్ల వెంకటేశ్వరరావు (55), వరికుంట ఏసుదాసు పనులు చేసేందుకు వచ్చారు. పొక్లెయిన్ ద్వారా మట్టిని తొలగిస్తుండగా ఒక్కసారిగా మట్టిపెళ్లలు విరిగి వారి మీద పడ్డాయి. దీంతో వెంకటేశ్వరరావు ఊపిరాడక చనిపోయారు. ఏసుదాసుకు స్వల్ప గాయాలయ్యాయి. వెంకటేశ్వరరావు కుటుంబీకులు, బంధువులు ఘటనా స్థలానికి చేరుకుని న్యాయం చేయాలని ఆందోళన నిర్వహించారు. బాబూ జగ్జీవన్‌రామ్ (బిజెఆర్) కమిటీ సభ్యులు మద్దతు తెలిపారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని డిమాండ్ చేశారు. కమిషనర్ బి.శేషన్న అక్కడికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును తెలుసుకున్నారు. మృతుని కుటుంబ సభ్యులతో మాట్లాడారు. మట్టి ఖర్చుల నిమిత్తం రూ.25 వేలు చెల్లించి, ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని కమిషనర్ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. బిజెఆర్ కమిటీ తరుపున బాధిత కుటుంబానికి రూ.25 వేలను కమిటీ అధ్యక్షులు మేకల సురేష్ ప్రకటించారు. పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రమాదంలో గాయపడిన ఏసుదాసు తెనాలి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

'పోలవరం' పిల్‌లో కౌంటర్ దాఖలుకు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్ణీత గడువులోగా నిర్మించేలా కేంద్రాన్ని, కేంద్ర జల వనరులశాఖను ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిల్‌లో కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హైకోర్టు ఆదేశించింది. విచారణను 4 వారాలకు వాయిదా వేస్తున్నట్లు చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, రావు రఘునందన్‌రావుతో కూడిన డివిజన్ బెంచ్ ఆదేశించింది. పోలవరం బహుళార్థ సాధక సాగునీటి ప్రాజెక్టుకు ఎగువన కాఫర్ డ్యాంను నిర్మించకుండానే డయాఫ్రం వాల్ నిర్మాణానికి అనుమతినిచ్చిన అధికారులపై విచారణకు ఉత్తర్వులు ఇవ్వాలంటూ అమలాపురానికి చెందిన న్యాయవాది వి రమేష్ చంద్ర వర్మ పిల్ దాఖలు చేశారు. ఎపి పునర్విభజన చట్టం ప్రకారం పోలవరం ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టు అని, ప్రణాళిక లేకుండా కాఫర్ డ్యాం నిర్మించారని, ఆ తర్వాత నిర్మించిన డయాఫ్రం వాల్ దెబ్బతిందని, దీనివల్ల రూ.700 కోట్ల మేరకు నష్టమని న్యాయవాది మంగెన రామారావు పేర్కొన్నారు. విచారణ 4 వారాలకు వాయిదా పడింది. ఈలోగా ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది.

దగా డిఎస్‌సి కాదు.. మెగా డిఎస్‌సి కావాలి

- 25 వేల పోస్టులతో డిఎస్‌సి విడుదల చేయాలి
- డిఎస్‌సి అభ్యర్థుల ఆందోళన

ప్రజాశక్తి - యంత్రాంగం

25 వేల పోస్టులతో మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో డిఎస్‌సి అభ్యర్థులు బుధవారం పలు జిల్లాల్లో ఆందోళనలు చేపట్టారు. జిఒ 117ను రద్దు చేయాలని, పది లక్షల మంది డిఎస్‌సి అభ్యర్థులకు న్యాయం చేయాలని నినదించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ నేతలు మాట్లాడుతూ... మెగా డిఎస్‌సి అంటూ 6,100 పోస్టులతో డిఎస్‌సిని ప్రకటించడం నిరుద్యోగులను మోసగించడమేనన్నారు. జాబ్ కేలండర్, ప్రతి సంవత్సరం ఖాళీ పోస్టులు భర్తీ, 25 వేల పోస్టులతో మెగా డిఎస్‌సి వంటి హామీలను అమలు చేయకుండా 99 శాతం మేనిఫెస్టో ఎలా పూర్తయ్యిందని వారు ప్రశ్నించారు. జిఒ 117తో 3, 4, 5 తరగతులను విలీనం చేసి ఉపాధ్యాయ పోస్టులను రద్దు చేశారన్నారు. వెంటనే 25 వేల పోస్టులతో డిఎస్‌సి నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విజయనగరం కోట జంక్షన్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. ధర్నాలో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు పిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గత ఐదేళ్లుగా మెగా డిఎస్‌సి అంటూ నిరుద్యోగులను నమ్మిస్తూ.. ఎన్నికలు సమీపిస్తున్న వేళ అతి తక్కువ పోస్టులతో నోటిఫికేషన్ ఇవ్వడం అన్యాయమన్నారు. రాష్ట్రంలో దాదాపు 18,520 ఖాళీ పోస్టులు ఉన్నాయని, ఇవి కాకుండా ఈ నెలాఖరుకు మరో 5 వేల మంది ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ చేయనున్నారని తెలిపారు. 117 జిఒ పేరుతో మరో 10 వేల ఉపాధ్యాయ పోస్టులను ప్రభుత్వం రద్దు చేసిందని, రెండు వేల పాఠశాలలను మూసివేసిందని గుర్తు చేశారు. ఏకోపాధ్యాయ పాఠశాలలు 9 వేలు ఉన్నాయని తెలిపారు. అయితే, ప్రభుత్వం ఖాళీలు లేవని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. పది లక్షల మంది డిఎస్‌సి అభ్యర్థులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం డిఎస్‌సి నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాకినాడలోని ధర్నా చౌక్ వద్ద ధర్నా చేసి, అంబేద్కర్ విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మెగా డిఎస్‌సి కోరుతూ డిఆర్ఒ నాయక్‌కు వినతిపత్రం అందించారు.

విజయనగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న డిఎస్‌సి అభ్యర్థులు

కలెక్టరేట్ ఎదుట ధర్నాలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్

నష్టపరిహారం చెల్లించాలని రైతుల ధర్నా

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

పంట నష్ట పరిహారం, పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో అనంతపురం కలెక్టరేట్ ఎదుట రైతులు బుధవారం ధర్నా నిర్వహించారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ధర్నానుద్దేశించి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్ మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో 6 వేల కోట్ల రూపాయలను పెట్టుబడి రూపంలో రైతులు పంటలను నష్టపోయారని తెలిపారు. ప్రభుత్వం కేవలం రూ.251 కోట్లను మాత్రమే పరిహారంగా ప్రకటించిందన్నారు. రైతుల గురించి ప్రభుత్వం చెప్పే మాటలకు ఆచరణలో చేస్తున్న సాయానికి పొంతన ఉండడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో కౌలు రైతులను గుర్తించి వారికి కూడా పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో వ్యవసాయం గిట్టుబాటు కాకపోవడంతో పట్టణాలు, మండల కేంద్రాలకు వలస వచ్చే పేదలందరికీ ఇళ్ల స్థలాలు, పట్టాలు ఇవ్వాలని కోరారు. ఖరీఫ్, రబీ సీజన్‌లో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిఆర్ఒ రామకృష్ణారెడ్డిని కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఓ.నల్లప్ప, ఎస్.నాగేంద్రకుమార్, నగర 1వ కమిటీ కార్యదర్శి వి.రామిరెడ్డి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.బాలరంగయ్య, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తరిమెల నాగరాజు, ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సరైన స్ఫూర్తితో ఓటర్ల జాబితా

- హైకోర్టు ఆశాభావం

ప్రజాశక్తి-అమరావతి

ఎలక్టోరల్ అధికారులు ఓటర్ల జాబితా సిద్ధం చేసే క్రమంలో సరైన స్ఫూర్తి, నిబద్ధతలతో చేస్తారనే ఆశాభావాన్ని హైకోర్టు వ్యక్తం చేసింది. అలా చేస్తేనే స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు వీలవుతుందని లక్ష్మీచరణ్ సేన్ కేసులో సుప్రీంకోర్టు చెప్పిన విషయాన్ని గుర్తు చేసింది. పర్చూరు నియోజకవర్గం పరిధిలో ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలగించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు విచారణ జరిపింది. జనవరి 5న మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వకముందే ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలగించినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. దీంతో హైకోర్టు గతంలో వెలువరించిన మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేసింది.

మహాకుంభాభిషేకానికి తేదీ ఖరారు

శ్రీశైలంలో ఈ నెల 16 నుంచి 21 వరకు మహా కుంభాభిషేకంతో పాటు ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ అధికారులు హైకోర్టుకు తెలియజేశారు. ఆగమ శాస్త్ర పండితుల సూచనల తర్వాత ఈ నెల 21న మహా కుంభాభిషేకం తేదీ ఖరారు చేసినట్లు చెప్పింది. ఈ హామీతో సంతృప్తి చెందిన హైకోర్టు ఆ వ్యవహారాలపై దాఖలైన పిల్‌పై విచారణను ముగిస్తున్నట్లు చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ రావు రఘునందనరావుతో కూడిన డివిజన్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది.

16న దేశవ్యాప్త నిరసనలో మెడికల్ రిప్స్

- సిఐటియు అఖిల భారత ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ పిలుపు
- మెడికల్ రిప్స్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ కార్పొరేట్ మతోన్మాద విధానాలను తిప్పికొట్టాలని సిఐటియు అఖిల భారత ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ పిలుపునిచ్చారు. ఈ నెల 16న దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెలో మెడికల్ రిప్స్ కూడా భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. ఫెడరేషన్ ఆఫ్ మెడికల్ రిప్రజెంటేటివ్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాతీయ కౌన్సిల్ సమావేశాలు బుధవారం విజయవాడ గవర్నర్‌పేటలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో ప్రారంభమయ్యాయి. యూనియన్ జాతీయ అధ్యక్షులు రమేష్ సుందర్ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రముఖ హృద్రోగ వైద్య నిపుణులు డాక్టర్ పూర్ణానంద్ ఆహ్వాన సంఘం తరుపున స్వాగతం పలికారు. సిఐటియు అఖిల భారత కార్యదర్శి కరుమల ఎన్ సమావేశాలను ప్రారంభించారు. ఈ సమావేశాల్లో తపన్‌సేన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా లేబర్ కోడ్లు తెచ్చిందని తెలిపారు. ప్రజల ఆస్తి అయిన ప్రభుత్వ రంగాన్ని ప్రయివేటుకు అప్పచెబుతోందన్నారు. ఢిల్లీలో జరిగిన రైతాంగ ఉద్యమం సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వారిని ఇబ్బందులు గురిచేస్తోందని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు కష్టాలు పడుతున్నారన్నారు. ఉపాధి కల్పన తగ్గిపోయి నిరుద్యోగం పెరిగిందన్నారు. కార్పొరేట్లకు మేలు చేసేలా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని తెలిపారు. దేశ ప్రజల సమస్యలను పక్కతోవ పట్టించటానికి మతాన్ని అడ్డుపెట్టుకుంటోందన్నారు. ఈ వాస్తవాన్ని గమనించి ప్రజానుకూల విధానాల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. కరుమల ఎన్ మాట్లాడుతూ ఫార్మా యాజమాన్యాలు ప్రజారోగ్యాన్ని అడ్డుపెట్టుకుని వేల కోట్ల లాభాలు సంపాదిస్తున్నాయని, మెడికల్ రిప్స్ సమస్యలను మాత్రం పట్టించుకోవడంలేదని అన్నారు. ప్రభుత్వ విధానాలూ దీనికి కారణమని తెలిపారు. ఈ సమావేశాలలో సిఐటియు అఖిల భారత నాయకులు జెఎస్ మజుందార్ యూనియన్ అఖిల భారత ప్రధాన కార్యదర్శి శంతన కుమార్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, ఆహ్వాన సంఘం కన్వీనర్ కష్ణయ్య, బెఫి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ అజయ్ కుమార్, సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎ వెంకటేశ్వరరావు, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ కన్వీనర్ ఎ కమల, అంగన్‌వాడి వర్కర్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శిఎం సిహెచ్ సుప్రజా, బీమా ఉద్యోగుల సంఘం, ఎల్ఆర్ఎస్ఎ, విద్యుత్ ఉద్యోగుల సంఘం, బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగుల నాయకులు పాల్గొన్నారు.

మెడికల్ రిప్స్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు ప్రారంభ సందర్భంగా హాజరైన తపన్‌సేన్, రమేష్ సుందర్ తదితరులు

రుషికొండపై నివేదిక సిద్ధం

- హైకోర్టుకు తెలిపిన కేంద్రం

ప్రజాశక్తి-అమరావతి

విశాఖపట్నంలోని రుషికొండపై ఎపి పర్యాటకాభివృద్ధి సంస్థ (ఎపిటిడిసి) చేసిన కట్టడాల్లో ఉల్లంఘనలు ఉన్నాయో లేవో పరిశీలనకు ఏర్పాటైన కమిటీ నివేదిక సిద్ధంగా ఉన్నట్లు హైకోర్టుకు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. హైకోర్టు, కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ ఏర్పాటుచేసిన కమిటీ ఛైర్మన్ కుప్పుస్వామి గౌరప్పన్ గుండెపోటు వల్ల ఆకస్మికంగా మరణించిన కారణంగా నివేదిక సమర్పించేందుకు గడువు కావాలని కోరింది. ఛైర్మన్ అభిప్రాయాలపై కమిటీ సభ్యుల అభిప్రాయాలను తెలుసుకుంటున్నారని, రెండు వారాల సమయం ఇవ్వాలని కేంద్రం తరపున న్యాయవాది జూపూడి వెంకట యజ్ఞదత్ కోరారు. ఇందుకు అనుమతిస్తూ హైకోర్టు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. యండాడలోని సర్వే నెంబరు 19 పరిధిలోని కోస్టల్ రెగ్యులేషన్ జోన్‌లో చెట్ల నరికివేత, భూమి తవ్వకాలు చట్ట వ్యతిరేకంగా జరుగుతున్నాయంటూ జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్, విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ, ఎంపి రఘురామ కృష్ణరాజు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ రెండు వారాలకు వాయిదా వేసింది.

న్యాయవాదుల సమ్మెపై హైకోర్టు ఆగ్రహం

ఎపి భూ యాజమాన్య హక్కుల చట్టాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రంలో సమ్మె చేస్తున్న న్యాయవాదుల తీరును హైకోర్టు తప్పుపట్టింది. న్యాయవాదుల ప్రయోజనాల రక్షణకు వీలుగా తాము మధ్యంతర ఉత్తర్వులు జారీ తర్వాత కూడా జిల్లాల్లో న్యాయవాదులు సమ్మె చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. సమ్మె విరమించి తీరాల్సిందేనని తేల్చి చెప్పింది. చర్యలు తీసుకోవాలని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బిసిఐ), రాష్ట్ర బార్ కౌన్సిల్‌కు ఉత్తర్వులు జారీ చేయాల్సి వస్తుందని చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ రావు రఘునందనరావుతో కూడిన డివిజన్ బెంచ్ పేర్కొంది. సమ్మె చేస్తున్న బార్ అసోసియేషన్ ప్రతినిధులతో చర్చలు జరిపి విరమింపజేసేలా చర్యలు తీసుకోవాలని బార్ కౌన్సిల్‌కు సూచించింది. సమ్మె వల్ల చిన్న న్యాయవాదుల జీవనానికి ఇబ్బంది వస్తుందని, క్లైంట్ల హక్కులను కూడా గమనంలోకి తీసుకోవాలని కోరుతూ న్యాయవాది తాండవ యోగేష్ దాఖలు చేసిన పిల్‌పై విచారణను ఈ నెల 14కు వాయిదా వేసింది. సమ్మె విరమింపజేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా బార్ కౌన్సిల్స్‌కు సర్క్యులర్ జారీ చేసినట్లు స్టేట్ బార్ కౌన్సిల్ న్యాయవాది జి వెంకటరెడ్డి చెప్పారు.

భూ యాజమాన్య హక్కుల చట్టం అమలుకు మరింత సమయం

భూ యాజమాన్య హక్కుల చట్టం అమలు వెంటనే జరగదని, మరింత సమయం పడుతుందని హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం నివేదించింది. భూముల రీ సర్వే పూర్తయ్యాకే చట్టం అమల్లోకి వస్తుందని చెప్పింది. ఈ విషయంపై సమగ్ర వివరాలతో కౌంటర్ దాఖలుకు గడువు కావాలని ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది వేలూరి మహేశ్వరరెడ్డి చెప్పారు. ఈ హామీకి విరుద్ధంగా ప్రభుత్వ అధికారుల చర్యలు ఉంటే పిటిషనర్లు హైకోర్టుకు చెప్పాలని చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ రావు రఘునందన్‌రావుతో కూడిన డివిజన్ బెంచ్ చెప్పింది. ప్రభుత్వ హామీని రికార్డు చేసేందుకు నిరాకరించింది. కౌంటర్ వేసేందుకు గడువు ఇచ్చి విచారణను 4 వారాలకు వాయిదా వేసింది. భూ యాజమాన్య హక్కుల చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పలు పిల్స్‌ను హైకోర్టు విచారణకు రాగానే సీనియర్ న్యాయవాది కలిగినీడి చిదంబరం వాదిస్తూ, గతంలోనే ప్రభుత్వం ఇదే తరహా హామీ ఇచ్చిందని, ప్రభుత్వ హామీని రికార్డు చేయాలని కోరారు. దీనిపై హైకోర్టు స్పందిస్తూ.. ఆస్తి వివాదాల దావాలను విచారణ నిమిత్తం తీసుకోవాలని కింది కోర్టులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని, హామీ నమోదు అవసరం లేదని చెప్పింది.

కెజిహెచ్ వద్ద ఆందోళన చేస్తున్న గిరిజనులు

రిమాండ్ గిరిజన ఖైదీ మృతి

- జైలు సిబ్బందే కారణమని బంధువుల ఆరోపణ
- మార్చురీ వద్ద నిరసన

ప్రజాశక్తి- కలెక్టరేట్ (విశాఖ)

విశాఖపట్నం సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం రూడకోట పంచాయతీ బడంబీరు గ్రామానికి చెందిన గిరిజనుడు కోడ పోతన్న (40) కెజిహెచ్‌లో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతిచెందాడు. సెంట్రల్ జైలు సిబ్బంది, అధికారులు హింసించడం వల్లనే మరణించాడని మృతుని భార్య తూలమ్మ ఆరోపించారు. మృతిపై సందేహం వ్యక్తపరుస్తూ కెజిహెచ్ వద్ద గిరిజనులు ఆందోళనకు దిగారు. మార్చురీ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తూలమ్మ మీడియాతో మాట్లాడారు. ఆమె కథనం ప్రకారం.. గంజాయి స్మగ్లింగ్ చేస్తున్నాడన్న అభియోగంపై 2003 జులై 27న పోలీసులు కొట్టి, హింసించి, కేసు పెట్టి కోర్టుకు తరలించారు. కోర్టు ఆదేశం మేరకు రిమాండ్ ఖైదీగాసెంట్రల్ జైలుకు తరలించారు. రిమాండ్‌లో ఉన్న తన భర్త గురించి తూలమ్మ అల్లుడు శంకరరావు, ఫోన్‌లో వాకబు చేశారు. అతని ఆరోగ్యం బాగాలేదని, కెజిహెచ్‌లో జాయిన్ చేసినట్టు జైలు సిబ్బంది చెప్పారు. చోడవరంలో ఉన్న శంకరరావు వెంటనే కెజిహెచ్‌కు వెళ్లారు. ఆసుపత్రిలో బెడ్‌పై ఉన్న పోతన్న నోరు, ముక్కు నుంచి రక్తం వస్తున్నట్లు గుర్తించి, ఫొటోలు తీసి తూలమ్మకు, మరియు బంధువులకు పంపాడని, రాత్రి 11 గంటల సమయంలో కెజిహెచ్‌కు వచ్చి చూడగా ఏ వార్డులోనూ పోతన్న కనిపించలేదు. ఆసుపత్రి సిబ్బందిని ప్రశ్నించగా ఆయన చనిపోయినట్లు, మార్చురీలో మృతదేహాన్ని భద్రపరిచినట్లు తెలిపారు. తన అల్లుడు పంపిన ఫొటోలను బట్టి చూస్తే, తన భర్తను సెంట్రల్ జైలు సిబ్బంది, అధికారులు హింసించినట్లుగా కనిపిస్తోందని తూలమ్మ ఆరోపించారు. దీనిపై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని ఆమె కోరారు. తనకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారని, తామంతా తన భర్త పోతన్న సంపాదన పైనే ఆధారపడి జీవిస్తున్నామని రోదించారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు

కేరళ పట్ల కేంద్రం వివక్షను వ్యతిరేకిస్తూ సిఐటియు నిరసన

ప్రజాశక్తి- కలెక్టరేట్ (విశాఖ)

కేరళ రాష్ట్రం పట్ల బిజెపి ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ సిఐటియు విశాఖపట్నం జగదాంబ జోన్ కమిటీ ఆధ్వర్యాన బుధవారం ఎల్ఐసి కార్యాలయ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు సీనియర్ నాయకులు వై.రాజు మాట్లాడుతూ, కేరళలోని వామపక్ష ప్రభుత్వం పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష పూరితంగా వ్యవహరిస్తోందన్నారు. జిఎస్‌టి పరిహారం, రెవెన్యూ లోటు గ్రాంట్, రుణ పరిమితి పెంపు, అనేక ఇతర అంశాల ద్వారా కేరళకు రావలసిన మొత్తం రూ.57 వేల కోట్లను ఇవ్వకుండా బిజెపి పాలకులు కక్షపూరితంగా వ్యవహరిస్తూ, ఇబ్బందులు పెట్టడం దుర్మార్గమన్నారు. బిజెపియేతర రాష్ట్ర ప్రభుత్వాల పట్ల వివక్షపూరితంగా వ్యవహరిస్తూ, గవర్నర్లను అడ్డుపెట్టుకొని తన పెత్తనాన్ని చెలాయించే ప్రయత్నం చేస్తోందని, ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. తెలంగాణ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్రాల శాసనసభలు ఆమోదించిన బిల్లులను పెండింగ్‌లో పెట్టి ఆయా రాష్ట్రాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందకుండా ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. కమ్యూనిస్టు పాలనలో ఉన్న కేరళ రాష్ట్రం కరోనాను ఎదుర్కొన్న విధానం, రెండోసారి ప్రజల మన్ననలు పొంది అధికారంలోకి వచ్చి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న తీరును బిజెపి ప్రభుత్వం జీర్ణించుకోలేకపోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా కేరళ సిఎం ఆధ్వర్యాన ఈ నెల 8న ఢిల్లీలో చేపట్టనున్న నిరసన కార్యక్రమానికి ప్రజానీకమంతా మద్దతు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.చంద్రశేఖర్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం.సుబ్బారావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కె.నరసింగరావు, డివైఎఫ్ఐ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సంతోష్ కుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభలో ప్రసంగిస్తున్న షర్మిల

ప్రజల్లోకి రాని సిఎం ఎన్నికల ప్రచారానికి ఎలా వస్తారు?

- ఇసుకపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదు
- బాపట్ల రోడ్‌షోలో షర్మిల

ప్రజాశక్తి-బాపట్ల

అధికారంలో ఉన్నప్పుడు ప్రజల్లోకి రాని ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారానికి ఎలా వస్తారని పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం పోరాటం చేయడం చేతకాని చంద్రబాబు, ఒక్క వాగ్దానాన్నీ నిలబెట్టుకోలేని జగన్‌మోహన్‌రెడ్డిని ఈ సారి ఎన్నికల్లో చిత్తుగా ఓడించి ఇంటికి సాగనంపాలని ప్రజలను కోరారు. బాపట్ల అంబేద్కర్ సర్కిల్ వద్ద బుధవారం జరిగిన బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ.. బాపట్లలో ప్రజాప్రతినిధులు ఇసుక మాఫియాపై చూపుతున్న శ్రద్ధ అభివృద్ధిపై చూపడం లేదని విమర్శించారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పంట కాలువల అభివృద్ధి జరగలేదని, ఉన్న కాల్వ కట్టలను సైతం తవ్వేసి ఇసుక రూపంలో సొమ్ము చేసుకుంటున్నారని మండిపడ్డారు. బాపట్ల ప్రధాన కూడలిలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం ఏర్పాటును వైసిపి నాయకులే అడ్డుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అధిక వర్షాలకు దెబ్బతిన్న పంటలకు తక్షణమే నష్టపరిహారం చెల్లిస్తామన్న సిఎం హామీ నీరుగారిపోయిందన్నారు. మద్యపానాన్ని రూపుమాపుతానన్న జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా జగన్ బ్రాండ్ అమ్మకాలను మరింతగా పెంచేశారని విమర్శించారు. రాష్ట్రానికి రాజధాని లేదని, జీవనాడి పోలవరం పూర్తి కాలేదని, పరిశ్రమలు లేవని, 19 లక్షల మంది విద్యావంతులైన యువతకు ఉపాధి లేక నిరుద్యోగులుగా మిగిలారని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక హోదా కోసం ఆ పార్టీ శాసనసభ్యులతో మూకుమ్మడిగా రాజీనామాలు చేద్దామని చెప్పారని.. అధికారంలోకి వచ్చాక ఎంత మందితో రాజీనామాలు చేయించారని ప్రశ్నించారు. రూ.ఎనిమిది లక్షల కోట్ల అప్పులు రాష్ట్ర ప్రజల నెత్తిన రుద్దిన ముఖ్యమంత్రి... పాలనకు ఎంత మాత్రం అర్హుడు కాదన్నారు. టిడిపి, జనసేన పార్టీలు పొత్తుతో బిజెపికి తొత్తులుగా మారాయని, బి అంటే బాబు జె అంటే జగన్ పి అంటే పవన్ అని.. వెరసి బిజెపి అని అభివర్ణించారు. కేంద్రంలో రాహుల్ అధికారంలోకి వస్తే ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఫైల్‌పై తొలి సంతకం చేస్తారని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. తొలుత బాపట్ల పట్టణంలో చీలు రోడ్డు నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు షర్మిల రోడ్‌షో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు, కేంద్ర మాజీ మంత్రి జెడి శీలం, కనుమూరి బాపిరాజు, మస్తాన్ వలి, దోనేపూడి దేవరాజు, దండు రేణుక పలువురు కాంగ్రెస్ ప్రముఖులు పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE PRINCIPAL DISTRICT & SESSIONS JUDGE::KADAPA

Crl.M.P. Nos: 206/2023 & 5772/2023

Cr.NO.653/2017 U/s. 406, 409, 420, 477(A), 201, 120 (B) IPC R/w 34 IPC and sec.38(2) of the AP MACS Act 1995 and Sec.5 of A.P. Protection Depositors of Financial Establishment Act 1999 of Rayachoti U/G PS, Kadapa

Between:
State represented by Inspector of Police, CID, RO, Tirupati **... Complaintant/Petitioner**
And
1. AEGIS Green Farms and Construction Ltd., Vijayawada CIN No.U70200AP2010PLCO70045 represented by the accused Modadugu Sreenivasulu, Chief Managing Director of AEGIS Pariwar Mutually Aided Co-operative Credit Society Ltd. Vijayawada and its group companies. Office Address: D.No.40-6/3-9, Vaishnavi Plaza, 33rd Floor, Near VPS Public School, Mogalrajupuram, Vijayawada. **...Respondent**

NOTICE TO RESPONDENT

Inspector of Police, CID, RO, Tirupati గారు Cr.No.653/2017 of Rayachoti P.S కేస్‌లో Hon'ble Principal District & Sessions Judge, Kadapa నందు Petition Vide Crl.M.P. No: 206/2023 Under Sec.3 of Section 4 and sub section 4 of AP Protection of Depositors of Financial Establishment Act, 1999 మేరకు ఫైల్ చేసినారు. ఆ తర్వాత Notice ను News Paper నందు Publish చేయడానికి Crl.M.P.NO.5772/2023 మేరకు ఉత్తర్వు ఇవ్వడమైనది. కావున పై తెలిపిన Respondent-1 అయిన మీరు తేదీ: 09.02.2024న పై తెలిపిన Court నందు హాజరై Counter ఫైల్ చేయాలని తెలపడమైనది.

ఇట్లు
Inspector of Police
CID, RO, Tirupati
Dt: 08.02.2024

సంపాదకీయం

ప్రకృతి ఆగ్రహం

చిలీ అడవుల్లో భారీ అగ్నికీలలు చెలరేగడం ప్రపంచమంతటా చర్చనీయాంశంగా మారింది. గత శుక్రవారం ఒక చిన్న కార్చిచ్చుగా ప్రారంభమైన మంటలు ఆ దేశపు మధ్య, దక్షిణ భాగంలోని 43 వేల హెక్టార్లలో విస్తరించి ఉన్న 90కి పైగా అడవులను భస్మీపటలం చేశాయి. అటవీ ప్రాంతాల నుండి జనసమ్మర్ధం ఉన్న నగరాలకు కూడా మంటలు వ్యాపించడంతో మృతుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. మంగళవారం సాయంత్రానికి 131 మంది మరణించారని, మరో 370 మంది ఆచూకీ లభించడం లేదని చిలీ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. దట్టమైన పొగ, ధూళి వ్యాపించి ఉండటంతో వాస్తవ నష్టం అంచనా వేయడం అసాధ్యంగా ఉందని ఆ దేశాధ్యక్షుడు గ్రాబియెల్ బోరిక్ చెప్పడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ప్రమాద తీవ్రతను, అది వ్యాపించిన వేగాన్ని దృష్టిలో పెట్టుకుంటే పెద్ద సంఖ్యలో మూగజీవాలు కూడా ప్రాణాలు కోల్పోయి ఉంటాయని భావిస్తున్నారు. పర్యావరణానికి, జీవావరణానికి సంభవించిన నష్టం అంచనా వేయడం ఇప్పుడప్పుడే సాధ్యం కాదని వాతావరణ నిపుణులు అంటున్నారు. చిలీకి కార్చిచ్చులు కొత్త కాదు. ప్రతి ఏడాది ఈ సీజన్‌లో అడవులు తగలబడటం సహజమే! కానీ, వాతావరణ మార్పుల కారణంగా చోటుచేసుకుంటున్న పరిణామలు ఈ తరహా ప్రమాదాల తీవ్రతను, నష్టాన్ని పెంచుతున్నాయి. అధిక ఉష్ణోగ్రతలు, వాటితో పాటే ఏర్పడే తీవ్ర కరువు కారణంగా వాతావరణంలో తేమ ఏమాత్రం లేని స్థితికి చేరడం, అదే సమయంలో అడవులు పూర్తిగా ఎండిపోయి చిన్నపాటి రాపిడే పెను ప్రమాదంగా మారుతోంది. మంటలకు శరవేగంతో వీస్తున్న వేడిగాలులు కూడా తోడు కావడంతో పరిస్థితి భయానకంగా మారుతోంది. తూర్పు పసిఫిక్ మహా సముద్రంలో కొనసాగుతున్న ఎల్‌నినో పరిస్థితులు, ఇటీవలి దశాబ్దాలలో ఎన్నడూ లేనివిధంగా చోటుచేసకున్న తీవ్ర కరువు పరిస్థితులు ఈ ఏడాది అదనం! ఫలితంగా గత దశాబ్ద కాలంలోనే అతి పెద్ద ప్రమాదంగా తాజా కార్చిచ్చు నిలిచింది. గడిచిన ఏడాదంతా వాతావరణ విపత్తులతో నిండిన విషయం తెలిసిందే. ఈ ఏడాదైనా ఆ పరిస్థితుల్లో మార్పు వస్తుందన్న ఆశలకు ప్రారంభంలోనే గండి పడింది. కాలిఫోర్నియాలో ఇటీవలి సంవత్సరాల్లో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు కురిశాయి. స్పెయిన్‌లో తీవ్ర కరువు నెలకొంది. చిలీలో కార్చిచ్చులు భయోత్పాతం సృష్టిస్తున్నాయి. మన దేశంలోనూ కొన్ని ప్రాంతాల్లో శీతాకాలంలో ఎన్నడూ లేని విధంగా అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వార్తలు వచ్చాయి. రానున్న వేసవిలో ఎండలు అత్యంత తీవ్రంగా ఉంటాయన్న హెచ్చరికలు వెలువడుతున్నాయి. వాతావరణ మార్పుల కారణంగా భూమి మీద కొన్ని ప్రాంతాల్లో అసాధారణ రీతిలో ఉష్ణోగ్రతలు పెరుగుతుండగా, మరికొన్ని ప్రాంతాలు తుపాన్లు, వరదలు వంటి విపత్తుల్లో చిక్కుకుంటున్నాయి. భూతాపాన్ని నియంత్రించడం ద్వారానే ఈ తరహా ప్రమాదాలను రూపుమాపగలమని నిపుణులు చెబుతున్నారు. అయితే, కార్పొరేట్ల లాభాల పోటీ ప్రపంచంలో అది సాధ్యమవుతుందా అన్నదే అసలైన ప్రశ్న!

ఒక అధ్యయనం ప్రకారం వాతావరణ విపత్తుల కారణంగా గత ఏడాది ప్రపంచ వ్యాప్తంగా 12 వేల మంది మరణించారు. అమెరికాకు చెందిన జార్జిటౌన్ విశ్వవిద్యాలయం కొద్దిరోజుల క్రితం విడుదల చేసిన నివేదికలో గత 20 సంవత్సరాల్లో వాతావరణ మార్పుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా 40 లక్షల మంది ప్రాణాలు కోల్పోయినట్టు పేర్కొన్నారు. పరిస్థితి ఇంత ఘోరంగా మారుతున్నా భూ తాపాన్ని నివారించడంలో ప్రపంచ దేశాలు విఫలమవుతుండటం తీవ్ర ఆందోళనకరం! తాజా గణాంకాల ప్రకారం పారిశ్రామిక విప్లవపు పూర్వ సగటు కంటే భూమి దాదాపు 1.2 డిగ్రీల సెల్సియస్ వేడెక్కింది. భూ ఉష్ణోగ్రతలో చోటుచేసుకునే స్వల్ప మార్పు కూడా గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందన్న నిపుణుల హెచ్చరికలను ధనిక దేశాలు ఏ మాత్రం ఖాతరు చేయకుండా వాతావరణ విధ్వంసాన్ని కొనసాగిస్తూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో పారిస్ వాతావరణ సదస్సు నిర్దేశించిన రెండు డిగ్రీల సెల్సియస్‌కు భూతాపాన్ని పరిమితం చేయాలన్న లక్ష్యాన్ని అందుకోవడం ప్రశ్నార్థకంగా మారుతోంది. 1.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత పెరిగితేనే ఏం జరుగుతుందో చూస్తున్నాం. ఇది మరింత పెరిగితే ప్రకృతి ఆగ్రహం కారణంగా చోటుచేసుకునే విపరిణామాలను తట్టుకోవడం అసాధ్యం. అటువంటి దుస్థితి రాకూడదంటే లాభార్జనకన్నా, విశ్వమానవ కళ్యాణానికి ప్రాధాన్యతనిచ్చే ప్రత్యామ్నాయ విధానాలను అనుసరించడమే మానవాళి ముందున్న మార్గం!

మహనీయుని మాట



మీరు చేసే పని అద్భుతంగా ఉండాలంటే దానిని ప్రేమించడం నేర్చుకోండి.
- ఆల్బర్ట్ ఐన్‌స్టీన్, ప్రపంచ ప్రసిద్ధ శాస్త్రవేత్త.

Albert Einstein

మోడీ పాలన : పెరిగిపోతున్న నిరుద్యోగ సైన్యం

విశ్లేషణ

వి. రాంభూపాల్

సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న ప్రధాని ఏలుబడి కాలంలో దేశంలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం పెరిగిపోయింది. ఆందోళనకరంగా 25 ఏళ్ళ లోపు నూతన గ్రాడ్యుయేట్లలో 45 శాతం మంది నిరుద్యోగులుగా వున్నారని సెంటర్ ఫర్ మానిటరింగ్ ది ఇండియన్ ఎకానమీ నివేదిక ప్రకటించింది. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ అమలు కాకపోగా 2017-22 మధ్య రెండు కోట్ల మంది మహిళా కార్మికులు ఉపాధి కోల్పోయి నిరుద్యోగ సైన్యంలో కలిసిపోయారు. 2023-24 స్థూల దేశీయ ఉత్పత్తి (జిడిపి) 2019-20 కంటే దాదాపు 18 శాతం ఎక్కువగా ఉంటుందని ప్రభుత్వ గణాంకాలు అంచనా వేస్తుంటే ఉపాధి అవకాశాలు మాత్రం గత ఐదేళ్ళలో ఎన్నడూ లేనంతగా సున్నా వృద్ధిని సూచిస్తున్నాయని ఈ నివేదిక తేల్చింది. 2023-24లో నిరుద్యోగానికి కూడా కులం, లింగం, ఆర్థిక వివక్ష ఉంటుందని ప్రముఖ పారిశ్రామికవేత్త అజీమ్ ప్రేమ్‌జీ యూనివర్సిటి 'స్టేట్ ఆఫ్ వర్కింగ్ ఇండియా 2023' రిపోర్టు నిరుద్యోగం లోని మరో కోణాన్ని వెలుగులోకి తెచ్చింది. కోటానుకోట్ల ఖర్చుతో ఆధునిక పార్లమెంట్ భవనం, సర్దార్ పటేల్ భారీ విగ్రహం, అయోధ్యలో రామమందిర నిర్మాణాల హోరులో పాలకులు ఉప్పొంగిపోతుంటే, 20 కోట్ల భవిష్యత్ భారత యువత ఉద్యోగమో రామచంద్రా అంటూ ఘోషిస్తున్నారు.

గత నెలన్నర క్రితం మనోరంజన్, సాగర్‌శర్మ, నీలం వర్మల పేర్లు దేశమంతటా మారుమోగాయి. పార్లమెంట్ జరుగుతున్న సమయంలో లోక్‌సభలోకి చొరబడి నిరుద్యోగం గురించి నినాదాలు ఇచ్చారు. వీరు ఉన్నత చదువులు చదివి ఉద్యోగవేటలో అలసిపోయి తమ గొంతును పాలకులకు వినిపించి కోట్ల మంది యువత హృదయ ఘోష పట్టించుకొమ్మని చెప్పడానికి ప్రయత్నించారు. వారు ఎన్నుకున్న మార్గం సరైంది కాకపోవచ్చు, వారు ఎదుర్కొంటున్న నిరుద్యోగం ఎంత తీవ్రంగా వుందో దేశాన్ని ఆలోచింపచేసింది. ఓట్ల రాజకీయ వేటలో ఉన్మాదాన్ని పెంచిపోషించడమే తమకు రక్ష అని భావించే పాలకులకు నిరుద్యోగ యువత ఆక్రందన, ఆవేదన వినిపిస్తుందా?

సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామనే అందమైన హామీతో బిజెపి అధికారంలోకి వచ్చింది. ఈ పది సంవత్సరాల కాలంలో 20 కోట్ల మందికి ఉద్యోగాలు వచ్చి ఉండాలి. బిజెపి అధికారంలోకి రాకముందు (2012 నాటికి) నిరుద్యోగుల సంఖ్య కోటి. అది 2018 నాటికి మూడు రెట్లు పెరిగి మూడు కోట్లకు చేరింది. 2021 ఇండియా స్కిల్స్ రిపోర్టు ప్రకారం దేశంలోని గ్రాడ్యుయేట్లలో దాదాపు సగం మంది నిరుద్యోగులుగా మారారు. ఇంత వేగంగా దేశంలో నిరుద్యోగం పెరగడానికి మూడు కారణాలున్నాయి. ఒకటి వ్యవసాయ సంక్షోభం, రెండు పెట్టుబడిదారీ వ్యవస్థ అంతర్గత లక్షణం, మూడు బిజెపి పరిపాలన విధానం.



నివేదికలు ఏం చెబుతున్నాయి?

కార్మికశక్తిలో ఉపాధి పొందుతున్న వారు (లేబర్ ఫోర్స్ పార్టిసిపేషన్ రేట్) దేశంలో 2016-17లో 46.2 శాతం ఉండగా, 2022-23 నాటికి 39.5 శాతానికి పడిపోయింది. ఈ సంవత్సరాల్లో పట్టణ ప్రాంతాల్లో 44.7 శాతం నుండి 37.5 శాతానికి, గ్రామీణ ప్రాంతాల్లో 47 శాతం నుండి 40.5 శాతానికి శ్రమశక్తికి ఉపాధి తగ్గిపోయింది. ఇదే సంవత్సరాల్లో మహిళల ఉపాధి 14.9 శాతం నుండి 8.7కు, పట్టణాల్లో 14.6 నుండి 6.9కి, గ్రామీణ ప్రాంతాల్లో 15.9 నుండి 9.7 శాతానికి పడిపోయిందని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ నివేదిక తెలిపింది. 25 సంవత్సరా లోపు వయసు ఉన్న నిరుద్యోగులు పట్టణాల్లో 45.98 శాతం మంది, గ్రామీణ ప్రాంతాల్లో 43.79 శాతం మంది ఉన్నారు. త్వరలోనే ప్రపంచంలో మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మన దేశం ప్రతిష్ఠించబడుతుందని పాలకులు చెబుతుంటే యువతలో సగం మంది నిరుద్యోగులుగా ఉండడం ఆందోళనకరం. 2050 నాటికి దేశ జనాభాలో 54 శాతం మంది 25 ఏళ్ళలోపు యువత ఉండడం, వారు మన దేశ భవిష్యత్తుకు పెద్ద వనరు. కాని ఈ యువతలో 45 శాతం పొట్ట చేత పట్టుకుని పనికోసం ఎదురు చూస్తుండడం పాలకుల విధానాలు సృష్టించిన విషాదం.

'స్టేట్ ఆఫ్ వర్కింగ్ ఇండియా 2023' రిపోర్టు నిరుద్యోగంలోని మరికొన్ని ఆసక్తికర అంశాలను ప్రస్తావించింది. డిగ్రీ, ఆ పైన చదువుకున్న వారిలో పాతికేళ్ళ లోపు 42.3 శాతం, 25-29 ఏళ్ళ లోపు 22.8 శాతం మంది నిరుద్యోగులుగా ఉన్నారని తెలిపింది. 2004 నుండి మహిళలకు ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయని కోవిడ్‌కు ముందు 50 శాతం మంది మహిళలు స్వయం ఉపాధి పొందుతుండగా, కోవిడ్ తర్వాత ఇది 60 శాతానికి పెరిగిందని అయితే ఇదే సమయంలో గతంలో పొందుతున్న ఆదాయంలో 15 శాతం తగ్గిందని తెలిపింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పురుషుల్లో వ్యవసాయం దాని అనుబంధ రంగాల్లో 1983లో 61 శాతం మంది ఉపాధి పొందుతుండగా 2021 నాటికి అది 37 శాతానికి తగ్గింది. ఇదే సంవత్సరాల్లో వ్యవసాయంలో మహిళల ఉపాధి 75.5 శాతం నుండి 59 శాతానికి తగ్గింది. నిరుద్యోగిత ప్రభావం సామాజిక తరగతులపై తీవ్రంగా ఉంది. ముఖ్యంగా ఎస్.సి, ఎస్.టి జనాభాలో మొత్తం శ్రమశక్తిలో ఉపాధి పొందుతున్న వీరి వాటా అతి తక్కువగా ఉందని ఈ నివేదిక తెలిపింది. సాధారణ వేతనం పొందుతున్న కార్మికుల్లో ఇతర కులాల్లోని పిల్లలు 80 శాతం మంది ఉంటే ఎస్.సి, ఎస్.టి వారిలో 83 శాతం నుండి 53 శాతానికి తగ్గిపోయారని ఈ నివేదిక తెలిపింది.

సంఘటిత రంగం, ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు పూర్తిగా తగ్గిపోతుండగా నిర్మాణం, అసంఘటిత రంగాల్లోనే ఎక్కువ మంది యువత ఉపాధి పొందుతున్నారు. ఇక్కడ స్థిరమైన వేతనాలు, పని భద్రత, ఆరోగ్య సంరక్షణ, మహిళలకు సౌకర్యాలు లేని ఆధునిక బానిసలుగా ఈ కార్మికులు ఉంటున్నారు. నిత్యావసర సరుకుల ధరలు, కుటుంబ ఖర్చులు ఆకాశన్ని తాకుతుంటే వేతనాలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉన్నాయి. 'స్టేట్ ఆఫ్ వర్కింగ్ ఇండియా 2023' రిపోర్టు ప్రకారం దేశంలో 2017-18లో రెగ్యులర్ కార్మికులు నెలకు పొందుతున్న వేతనం రూ. 19,450 కాగా 2021-22 నాటికి రూ. 19,456 మాత్రమే. ఇదే సంవత్సరాల్లో క్యాజువల్ కార్మికులు రూ. 6,959 నుండి రూ. 7,856 పొందుతున్నారు. ఈ మాత్రం వేతనం పొందడంలో కూడా రాష్ట్రాల వారీగా వ్యత్యాసం తీవ్రంగా ఉంది. ఉదా: రెగ్యులర్ కార్మికులకు ఉత్తరప్రదేశ్‌లో రూ. 16,110, గుజరాత్‌లో రూ. 15,671, ఆంధ్రప్రదేశ్‌లో రూ.19,131లు, కేరళలో రూ. 22,287లు వేతనం పొందుతున్నారు.

పనికి సమానమైన వేతనం పొందడంలో కుల, లింగ, మత వివక్ష కొనసాగుతుందని ఈ నివేదిక బహిర్గతం చేసింది. 2021-22లో రెగ్యులర్ పురుష కార్మికునికి నెలకు రూ.17,910, మహిళకు రూ.13,666, ఎస్.సి. ఎస్.టి కార్మికులకు రూ.13,735, ముస్లింలకు రూ.13,550 వేతనం అందుతుండడం సామాజిక వివక్ష కార్మికుల శ్రమను దోచుకోవడానికి ఎలా తోడ్పడుతుందో అర్థమవుతుంది. అతి తక్కువ వేతనాలతో జీవించలేని రోజువారి కూలీలు ఆత్మహత్యలు చేసుకోవడం దేశంలో ఈ కాలంలో పెరిగింది. 2014లో మొత్తం ఆత్మహత్యలు 1,31,666. అందులో రోజువారి కూలీలు 15,735. 2021 నాటికి మొత్తం ఆత్మహత్యలు 1,64,033 కాగా రోజువారి కూలీలు 42,004 మంది ఉన్నట్లు జాతీయ నేర బ్యూరో నివేదిక ప్రకటించింది.

నిరుద్యోగ పెరుగుదలకు కారణాలు

సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామనే అందమైన హామీతో బిజెపి అధికారంలోకి వచ్చింది. ఈ పది సంవత్సరాల కాలంలో 20 కోట్ల మందికి ఉద్యోగాలు వచ్చి ఉండాలి. బిజెపి అధికారంలోకి రాకముందు (2012 నాటికి) నిరుద్యోగుల సంఖ్య కోటి. అది 2018 నాటికి మూడు రెట్లు పెరిగి మూడు కోట్లకు చేరింది. 2021 ఇండియా స్కిల్స్ రిపోర్టు ప్రకారం దేశంలోని గ్రాడ్యుయేట్లలో దాదాపు సగం మంది నిరుద్యోగులుగా మారారు. ఇంత వేగంగా దేశంలో నిరుద్యోగం పెరగడానికి మూడు కారణాలున్నాయి. ఒకటి వ్యవసాయ సంక్షోభం, రెండు పెట్టుబడిదారీ వ్యవస్థ అంతర్గత లక్షణం, మూడు బిజెపి పరిపాలన విధానం.

దేశంలో అత్యధిక మంది ఆధారపడిన వ్యవసాయ రంగానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం నిధుల కేటాయింపు, సబ్సిడీల అమలులో పెద్ద ఎత్తున కోత విధిస్తూ వచ్చింది. '2021-22 కేంద్ర బడ్జెట్ కు రైతులు మరియు గ్రామాలు గుండెకాయలు' అని దేశ ప్రధాని ప్రకటించిన సంవత్సరంలో వ్యవసాయానికి కేటాయించింది రూ.1,48,301 కోట్లు మొత్తం బడ్జెట్ లో ఇది కేవలం 4 శాతం. అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే 4.2 శాతం నిధులు తగ్గించి, వ్యవసాయానికి వినాశకరమైన మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఉద్యమిస్తున్న తరుణంలో ఇలా చెప్పగలిగాడంటే ఆయన ఎంత గుండెలు తీసిన బంటో! సరళీకరణ విధానాల్లో భాగంగా వ్యవసాయానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న సహాయాన్ని ఉపసంహరించు కుంటున్నాయి. దీనివల్ల వ్యవసాయ రంగంలో సంక్షోభం తీవ్రమైంది. దీనికి తోడు వ్యవసాయంలో యంత్రాల వినియోగం పెరిగింది. వ్యవసాయంపై ఆధారపడిన వారికి ఉపాధి అవకాశాలు తగ్గిపోతుండడంతో గ్రామీణ ఉపాధి, కొనుగోలు వేగంగా తగ్గిపోతోంది. దేశంలో ఉన్న 45 కోట్ల మంది వలస కార్మికుల్లో అత్యధిక భాగం వ్యవసాయ సంక్షోభం వల్ల గ్రామాల నుండి తరిమివేయబడ్డవారే.

పెట్టుబడిదారీ వ్యవస్థ సహజ లక్షణం నిరుద్యోగం. ఒకవైపు కొందరి దగ్గర సంపద పోగుబడడం పెరిగేకొద్దీ అత్యధిక మంది కొనుగోలు తగ్గుతుంది. క్షీణిస్తున్న కొనుగోలులో తమ సరుకులే అమ్ముకోవాలని పెట్టుబడిదారుల మధ్య జరిగే పోటీలో ఆధునిక యంత్రాల వాడకం పెరుగుతుంది. ఇది మరింతగా నిరుద్యోగాన్ని పెంచుతుంది. ఈ నిరుద్యోగం ఉపాధి పొందుతున్న కార్మికుల వేతనాల తగ్గింపుకు కారణమవుతుంది. ఈ గొలుసుకట్టు వినాశనం అంతులేని నిరుద్యోగాన్ని సృష్టిస్తుంది. పారిశ్రామిక, వ్యవసాయ రంగాల్లో ఏర్పడే నిరుద్యోగాన్ని సేవారంగం భర్తీ చేయడం అసాధ్యం. తాత్కలికంగా సేవారంగంలో పొందే ఉపాధిపై రెండు రంగాల్లో వచ్చే సంక్షోభాలతో బుడగలాగా పేలిపోతుంది.

బిజెపి ప్రభుత్వానికి ఆర్థిక విధానం కంటే మతతత్వ ఎజెండా ప్రధాన అంశం. గత పది సంవత్సరాల పాలనా కాలంలో ప్రజల మధ్య మత విభజనను తీసుకు రావడానికే అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. కాశ్మీరులో 370 ఆర్టికల్ రద్దు, ఢిల్లీ, మణిపూర్‌లలో అల్లర్లు, ఉమ్మడి పౌరస్మృతి, అయోధ్యలో రామాలయం ఇలా అన్నింటిలోనూ మతతత్వ ఎజెండాను అమలు చేశారు. కేవలం మతతత్వ విధానాలు అమలు చేస్తే విదేశీ, స్వదేశీ కార్పొరేట్ కంపెనీలు బిజెపిని బలపరచవు. అందుకే ఆర్థిక విధానాల్లో ఈ కంపెనీల ప్రయోజనాలకు పెద్ద పీట వేస్తున్నారు. దేశ యువత, భవిత కంటే కార్పొరేట్ కంపెనీల సేవలో పునీతమవుతున్నారు. లక్షల కోట్ల రూపాయల రాయితీలు ఇస్తున్నారు. వీటన్నింటిని యువత దృష్టిని మళ్ళించడానికి మతోన్మాదాన్ని పెంచిపోషిస్తున్నారు. అందుకే ఎలక్టోరల్ బాండ్ల రూపంలో ఈ కంపెనీలు పెద్ద ఎత్తున బిజెపికి విరాళాలు ఇస్తున్నాయి. 2019-20 సంవత్సరంలో రాజకీయ పార్టీలకు వచ్చిన రూ. 3,435 కోట్లలో రూ. 2,555 కోట్లు 75 శాతం, ఈ సంవత్సరం 83 శాతం నిధులు బిజెపి ఖాతాలోకి చేరాయి. దేశ యువత నిరుద్యోగానికి వ్యతిరేకంగా ఉద్యమించడమంటే కార్పొరేట్, మతతత్వ ఎజెండాల సమ్మిళితంగా ఉన్న బిజెపిని ఓడించడానికి సిద్ధం కావడమే తక్షణ పరిష్కారం.

/ వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు/

చీకటి శక్తులు విస్తరిస్తున్నాయి

వ్యాఖ్య

ఆర్. రఘు

ప్రపంచవ్యాప్తంగా నయా ఫాసిస్ట్ మితవాద శక్తులు విజృంభిస్తున్నాయి. అర్జెంటీనా, ఇటలీ, నెదర్లాండ్స్, టర్కీ వంటి దేశాలలో మతతత్వ పార్టీలు అధికారంలోకి వచ్చాయి. ఫ్రాన్స్, జర్మనీ, ఆస్ట్రేలియా వంటి సామ్రాజ్యవాద దేశాల్లో కూడా 2022-23లలో జరిగిన ఎన్నికలలో నయా ఫాసిస్టులు దాదాపు అధికారంలోకి వచ్చినంతగా పెరిగారు. అమెరికా, ఇంగ్లండ్‌లలో ఈ ధోరణులను అధికార ప్రతిపక్ష పార్టీలే ప్రోత్సహిస్తున్నాయి. ఇటీవలి కాలంలో భారత్‌లోనూ మితవాద శక్తులు మైనార్టీలపైన వారి ప్రార్థనా స్థలాలపైన దాడులు చేస్తూ ఎన్నికల ముందు ప్రజలను మతపరంగా చీల్చేందుకు ఎలా యత్నిస్తున్నాయో చూస్తున్నాం. మానవత్వం, సమానత్వం, సౌభ్రాతృత్వం, శాస్త్రీయ దృక్పథం వంటి అత్యంత కీలక అంశాల మీద అంతర్జాతీయ వేదికలు, సంస్థలు చేసిన తీర్మానాలన్నింటిని బహిరంగంగా పెట్టుబడిదారీ దేశాలు తుంగలో తొక్కుతున్నాయి. నిశితంగా పరిశీలిస్తే ప్రపంచ వ్యాప్తంగా, అందులో భాగంగా మన దేశంలో కూడా ఈ చీకటి శక్తులు బలపడటానికి అనేక సాధారణ కారణాలు మనకు కనిపిస్తాయి.

యుద్ధోన్మాదం, జాతి, మత, ఉన్మాదాల కలయిక

తాజాగా ప్రపంచాన్ని కుదిపేస్తున్న రష్యా ఉక్రెయిన్ యుద్ధంలోనూ మరీ ముఖ్యంగా పాలస్తీనాపై ఇజ్రాయిల్ నెలల తరబడి జరుపుతున్న మారణకాండను, పర్యవసానంగా ప్రపంచంలో పెరుగుతున్న యుద్ధ వాతావరణాన్ని, ఉద్రిక్తతలను పరిశీలిస్తే యుద్ధోన్మాదం, మత, జాతి ఉన్మాదాలు పెచ్చరిల్లుతున్నాయని స్పష్టం అవుతుంది. పాలస్తీనాకి మద్దతుగా మధ్య ప్రాచ్యంలోని అనేక ఇస్లాం రాజ్యాలు రంగంలోకి దిగుతున్నాయి. ప్రతిగా సామ్రాజ్యవాద దేశాలు క్రైస్తవ మత భావజాలానికి మద్దతుగా అన్నట్లు ఇజ్రాయిల్‌ని బలపరుస్తున్నాయి. 2023 డిసెంబర్ 29వ తేదీన దక్షిణాఫ్రికా ప్రభుత్వం అంతర్జాతీయ న్యాయస్థానంలో ఇజ్రాయిల్ నరమేధంపై కేసు వేసింది. దీనికి మద్దతుగా బంగ్లాదేశ్, జోర్డాన్ ఇంకా అనేక లాటిన్ అమెరికా దేశాలు కోర్టుకు పత్రాలు సమర్పించాయి. జర్మనీ, అమెరికా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్ దేశాలు ఇజ్రాయిల్‌కి మద్దతు తెలియజేస్తూ కేసు దఖలు పరిచాయి. ఫ్రాన్స్ ప్రభుత్వం తమ దేశంలో పెరుగుతున్న నయా ఫాసిస్టు ఒత్తిడికి తలొగ్గి న్యాయస్థానం మీదే తీవ్ర విమర్శలు ప్రారంభించింది. గతంలో మయన్మార్‌లో రోహింగ్యా ముస్లింల మీద జరుగుతున్న మారణకాండపై గాంబియా ప్రభుత్వం ఇదే కోర్టులో వేసిన కేసుని బలపరిచిన జర్మనీ ఇప్పుడు ఇజ్రాయిల్

తాజాగా ప్రపంచాన్ని కుదిపేస్తున్న రష్యా ఉక్రెయిన్ యుద్ధంలోనూ మరీ ముఖ్యంగా పాలస్తీనాపై ఇజ్రాయిల్ నెలల తరబడి జరుపుతున్న మారణకాండను, పర్యవసానంగా ప్రపంచంలో పెరుగుతున్న యుద్ధ వాతావరణాన్ని, ఉద్రిక్తతలను పరిశీలిస్తే యుద్ధోన్మాదం, మత, జాతి ఉన్మాదాలు పెచ్చరిల్లుతున్నాయని స్పష్టం అవుతుంది. పాలస్తీనాకి మద్దతుగా మధ్య ప్రాచ్యంలోని అనేక ఇస్లాం రాజ్యాలు రంగంలోకి దిగుతున్నాయి. ప్రతిగా సామ్రాజ్యవాద దేశాలు క్రైస్తవ మత భావజాలానికి మద్దతుగా అన్నట్లు ఇజ్రాయిల్‌ని బలపరుస్తున్నాయి. 2023 డిసెంబర్ 29వ తేదీన దక్షిణాఫ్రికా ప్రభుత్వం అంతర్జాతీయ న్యాయస్థానంలో ఇజ్రాయిల్ నరమేధంపై కేసు వేసింది. దీనికి మద్దతుగా బంగ్లాదేశ్, జోర్డాన్ ఇంకా అనేక లాటిన్ అమెరికా దేశాలు కోర్టుకు పత్రాలు సమర్పించాయి. జర్మనీ, అమెరికా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్ దేశాలు ఇజ్రాయిల్‌కి మద్దతు తెలియజేస్తూ కేసు దఖలు పరిచాయి.

మారణకాండని బలపరుస్తూ ముందుకు రావడం యాదృచ్ఛికం కాదు. తాజాగా ఇరాన్ బలపరుస్తున్న షియా మిలిటెంట్లు జోర్డాన్‌లో పొంచి ఉన్న అమెరికా సైనిక దళాలపై డ్రోన్ దాడులు ప్రారంభించాయి. అంతర్జాతీయ న్యాయస్థానం పాలస్తీనాలోని గాజాపై ఇజ్రాయిల్ దాడులు నిలవరించమని ఆదేశించినా, తాను రక్షణ దాడులు మాత్రమే చేస్తున్నానని ఇజ్రాయిల్ బుకాయిస్తున్నది. అందుకు సామ్రాజ్యవాద దేశాలు వంతపాడటం ఈ అంతర్జాతీయ న్యాయస్థానం అస్తిత్వాన్నే ప్రశ్నించే పరిస్థితి దాపురించింది. అంతర్జాతీయ న్యాయస్థానం కూడా సామ్రాజ్యవాదుల అదుపాజ్ఞలలోనే ఉంటుందన్న అపోహను ఈ పరిణామాలు బలపరుస్తున్నాయి. ఇంత తీవ్రమైన పరిణామాలు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్నా 'విశ్వగురువు' ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ అమెరికా ప్రాపకం కోసం ఇజ్రాయిల్‌ని బలపర్చడం, దాని యుద్ధోన్మాద, మతోన్మాద, ఫాసిస్ట్ విధానాలకు నిదర్శనం.

ఆర్థిక సంక్షోభం అసలు రహస్యం

సంక్షోభాలు రావడం, పోవడం పెట్టుబడిదారీ వ్యవస్థకు కొత్త కాదు. పెట్టుబడిదారీ వ్యవస్థను సంపూర్ణంగా 'స్కాన్' చేసిన కార్ల్‌మార్క్స్ పెట్టుబడి గ్రంథంలోనూ, ఇతర అనేక తన అమూల్య రచనల్లోనూ స్పష్టంగా పెట్టుబడిదారీ వ్యవస్థకు మూడు లక్షణాలు ఉంటాయని ప్రకటించాడు. ఒకటి ఆర్థిక సంక్షోభాలు. రెండు యుద్ధాలు. మూడు అసమాన అభివృద్ధి. ప్రస్తుత ప్రపంచంలో ఈ మూడూ తారాస్థాయికి చేరుకుంటున్నాయి. ఇందులో ప్రత్యేకించి ఆర్థిక సంక్షోభం గురించి చెప్పుకోవాలి. పెట్టుబడిదారీ వ్యవస్థ ఏర్పడిన తరువాత 1929-30లలో వచ్చిన ఆర్థిక సంక్షోభం అప్పటికి చాలా పెద్దది. భయానకమైనది. దాన్ని అధిగమించగలిగిన పెట్టుబడిదారీ వ్యవస్థ 2008లో ప్రారంభమైన ఆర్థిక సంక్షోభం నుండి బయటపడలేని ఒక తీవ్రమైన దుస్థితికి చేరుకున్నది. నాలుగైదేళ్ళ మించకుండానే అనేక దేశాలలో పెట్టుబడిదారీ వ్యవస్థ సంక్షోభం నుంచి బయటపడుతూ వచ్చింది. కానీ ఈ తడవ 16 సంవత్సరాలు గడుస్తున్నా అతీగతీ కనపడటం లేదు. పరిష్కారం కోసం ఎంత ప్రయత్నించినా జబ్బు వికటిస్తుందే తప్ప బయటపడుతుందన్న ఆశ కనబడటం లేదు. ఈ ఆర్థిక సంక్షోభం యొక్క పర్యవసానం రాజకీయ, సాంఘిక రంగాల మీద తీవ్రంగా పడుతున్నది. దశాబ్దాలుగా పెట్టుబడిదారీ వ్యవస్థను కాపాడుకుంటూ వస్తున్న ఉదారవాద ప్రజాస్వామ్యం కళ్ళు తేలేసింది. ప్రొఫెసర్ ఐజాజ్ అహ్మద్ చెప్పినట్లు ఈ ఉదారవాద ప్రజాస్వామ్యం కనుమరుగవుతూ దాని స్థానంలోకి పచ్చి మితవాద, నయా ఫాసిస్టు లేక ఫాసిస్టు తరహా శక్తులకి భారీ ఊతం ఇస్తున్నది. అంతేకాదు పథకం ప్రకారం ఆయా దేశాల్లో విప్లవ శక్తులను, సోషలిస్టు భావజాలాన్ని దరిచేరనీయకుండా చూడటం మరో ముఖ్యమైన పరిణామం. ఈ పరిస్థితి అన్ని దేశాల్లో లాగానే మనదేశంలో కూడా మనకి కనపడుతున్నది. మధ్యేవాద పార్టీలు, ఆయా దేశాల్లో ఉన్న లౌకిక రాజ్యాంగాలు, గణతంత్ర పరిపాలనా విధానాలు, వ్యవస్థలను తొలుచుకుంటూ మితవాద శక్తులు అధికార పీఠాలను చేజిక్కించుకుంటున్నాయి. మధ్యేవాద పార్టీలు లేక సెంటర్ లెఫ్ట్ పార్టీలు కోలుకోలేనంతగా బలహీన పడుతున్నాయి. పైగా ఈ బలహీనతను అధిగమించడానికి మితవాద ధోరణులనే ఆసరా చేసుకోవడానికి పూనుకోవడంతో మరింత బలహీన పడుతున్నాయి. నయా ఉదారవాదం బడా కార్పొరేట్ పెట్టుబడిదారీ వ్యవస్థలకు వ్యతిరేకంగా నికరంగా పోరాడుతున్న పార్టీలనే ప్రజలు ఆదరించడం జరుగుతున్నది.

సోషలిజం తప్ప మరో మార్గం లేదు

అమెరికా ఇతర సామ్రాజ్యవాద దేశాలను కలుపుకొని సృష్టించాలనుకుంటున్న ఓ నూతన ప్రపంచానికి కేంద్ర బిందువు చైనా వ్యతిరేకత, సోషలిజం వ్యతిరేకత. అందుకు పై అనేక ఉదాహరణలతో పాటు ఆర్థికంగా అత్యంత బలోపేతం అవుతున్న చైనాను దెబ్బతీయడానికి అనేక కూటములను కడుతున్నది. అంతర్జాతీయ వేదికల మీద చైనాను, క్యూబాను, ఉత్తర కొరియాను లక్ష్యంగా పెట్టుకొని దాడులు నిర్వహిస్తున్నది. అత్యధిక దేశాలు ఖండించినా, ఐక్యరాజ్యసమితి తిరస్కరించినా క్యూబాపై ఆంక్షలను ముమ్మరం చేస్తున్నది. తన మాట కాదంటే ఐక్యరాజ్యసమితినే నిర్వీర్యం చేస్తానని హెచ్చరిస్తున్నది. కానీ ప్రపంచవ్యాప్తంగా ఈ చీకటి శక్తులకు వ్యతిరేకత కూడా క్రమంగా ఊపందుకుంటున్నది. అనేక లాటిన్ అమెరికా దేశాలలో మార్పు ఈ కాలంలో మనం గమనిస్తున్నాం. బ్రెజిల్‌లో లూలా గెలవడం, వెనిజులాలో ఎన్ని అవరోధాలు సృష్టించినా మదురో బల పడటం, దశాబ్దాల అనంతరం చిలీలో వామపక్ష ప్రభుత్వం ఏర్పడటం, ఫ్రాన్స్, ఇంగ్లాండ్ వంటి దేశాలలో విస్తృతంగా కార్మిక వర్గ, విద్యార్థి, ఉపాధ్యాయ పోరాటాలు వెల్లువెత్తడం మనం చూస్తున్నాం. అలాగే సామ్రాజ్యవాద ఒత్తిడులకు వ్యతిరేకంగా అనేక అంతర్జాతీయ కూటములు ముందుకు వస్తున్నాయి. వీటన్నింటిలోనూ మనకు కనబడుతున్నది ప్రపంచం ఎదుర్కొంటున్న ఆర్థిక సాంఘిక సమస్యలు వేటినీ ఇక పెట్టుబడిదారీ వ్యవస్థ పరిష్కరించలేదని. ప్రత్యామ్నాయం అనివార్యమని క్రమంగా ప్రజలు గుర్తించడం ఆరంభం అయింది. ఈ దశలో సోషలిజం తప్ప మరో మార్గం లేదన్న భావనలు తెరపైకి రావడం యాదృచ్ఛికం కాదు.

/ వ్యాసకర్త సిపిఐ(ఎం) కృష్ణా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, సెల్ : 9490098422 /

'ఎరుక '

నువ్ సృష్టించిన ఉన్మాదపు
కారుమబ్బులు
చీల్చే విస్ఫోటకపు మెరుపున్నేను
నిరాశామయ యువభారత
నిద్రాణావేశపు గవాక్షాన్ని నేను
చీకట్ల యుగాల్లోకి
సమాజాన్ని నెట్టేకుటిల యత్నాలకు
అవరోధించే కుడ్యాన్ని నేను
దేశ భవిత జీవితాల్లో
వెలుగులునింపగల ఆధునిక దేవాలయాల
నిర్మాణంకోసం ఆరాటపడతాను
అంతేగాని-అయోధ్య కోసం
ప్రజల సయోధ్య బలిని సహించను
చీలిక పీలికల వికృత విన్యాసాల్తో
బద్దలవుతున్న సామరస్యం పునాదులపై
భవ్య భవిష్యదాశల మందిరం
బదాబదలవుతోంది
నీ లక్ష్యం నాకెరుకే
రాజకీయం, మతం కలిపేసి
రామ అనే రెండక్షరాలు పునర్నిర్వచిస్తావ్
నీ గురెక్కడో నేను బాగా చూస్తున్నాను
నువ్ దేశమంతా వెదజల్లిన మత్తులో
నిద్రపోయానని భ్రమిస్తున్నావ్
కాని- విధ్వంసపు బుల్డోజర్ రాజ్
వికటాట్టహాసం
నీచపుమూకల కీచకపర్వపు హాహాకారాలు
సెంగోల్ దరువుకు
శిథిలమవుతున్న జనస్వామ్య సౌధాలు
ఇంక నాకు నిదురేదీ?!
అదిగో నీ మదమణిచిన హరిత సైన్యపు
విజయధ్వానాలు
శ్రమను సంపద శిఖరంపై నిలిపే
పిడికిళ్ల పోరుబావుటా రెపరెపలే
మేల్కొలుపులుగా నలుదెసలా వీచే
జన చైతన్యపు ఝంఝామారుతంలా
నే శివమెత్తడం ఖాయం, నీ అథోపతనం
తథ్యం.

- కేతవరపు శ్రీనివాసు, సెల్: 9490098811

ఆశాలపై నిర్బంధం

- అరెస్టులు, గృహనిర్బంధాలు, నోటీసులు
- 'చలో విజయవాడ'ను అడ్డుకొనేందుకు పోలీసుల యత్నం
- యూనియన్ ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి అరెస్టు
- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఉమామహేశ్వరరావు హౌస్ అరెస్ట్

ప్రజాశక్తి- యంత్రాంగం

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల ఎనిమిదిన చేపట్టిన ఆశా వర్కర్లు తలపెట్టిన 'చలో విజయవాడ' కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి ప్రభుత్వం బుధవారం నుంచే నిర్బంధానికి దిగింది. పలువురు ఆశా వర్కర్లకు, యూనియన్ నాయకు లకు, సిఐటియు నాయకులకు పోలీసులు 149 సిఆర్‌పి నోటీసులు ఇచ్చారు. పలువురిని గృహ నిర్బంధంలో ఉంచారు. మరికొందరిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. అక్రమ అరెస్టులను నిరసిస్తూ ఆయా పోలీస్ స్టేషన్లలో ఆశా వర్కర్లు ఆందోళనకు దిగారు. కనీస వేతనం, సెలవులు, వేతనంతో కూడిన మెటర్నటీ లీవ్‌లు, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు ఇవ్వాలని, పనిభారం తగ్గిం చాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన ఆశాలు 'చలో విజయవాడ'కు సిద్ధమయ్యారు. వారిని అడ్డుకోవడా నికి పోలీసులు రంగంలోకి దిగారు.

ధనలక్ష్మి అరెస్టు

ఆశ వర్కర్ల యూనియన్ (సిఐటియు అను బంధం) ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మిని పోలీసులు అరెస్టు చేశారు. వైద్య, కుటుంబ ఆరోగ్యశాఖ అధికారులు మంగళగిరిలోని కార్యాలయంలో చర్చల కు రావాలని కోరడంతో ధనలక్ష్మితోపాటు యూని యన్ అధ్యక్షురాలు ఎ పోశమ్మ, ట్రెజరీ ఎ కమలమ్మ వెళ్లారు. చర్చల అనంతరం బయటకు వస్తుండగా ధనలక్ష్మిని రాత్రి 7.30గంటల సమయంలో పోలీసులు అరెస్టు చేశారు. మిగిలిన వారు అరెస్టుల నుంచి తప్పించుకున్నారు. ధనలక్ష్మిని పోలీసులు ఎక్కడకి తరలించారనే విషయం తెలియలేదు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఉమామహేశ్వరరావును విజయవాడలోని ఆయన నివాసంలో పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.

సిఐటియు ఖండన

రాష్ట్రప్రభుత్వం చర్చలకు పిలిచి యూనియన్ ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మిని అక్రమంగా అరెస్టు చేయడా న్ని సిఐటియు రాష్ట్ర కమిటీ ఖండించింది. వెంటనే విడు దల చేయాలని యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎవి నాగేశ్వర రావు, సిహెచ్ నర్సింగరావు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం తలపెట్టిన ధర్నాను నిర్వహించకుండా వందలాది ఆశ కార్యకర్తలను, సిఐటియు జిల్లా నాయకులను అరెస్టులు చేయడం, గృహ నిర్బంధాలు చేయడం సరైంది కాదని పేర్కొ న్నారు. వారందరినీ వెంటనే విడుదల చేయాలని, ఆశాల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విజయనగరం జిల్లాలో సుమారు 40 మందిని, పార్వతీపురం జిల్లాలో 40 మందిని అరెస్టులు, గృహ నిర్బంధాలు చేశారు. పలువురికి నోటీసులు ఇచ్చారు. నంద్యాల జిల్లా ఆత్మకూరులో సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రజాక్, రామ్‌నాయక్ లను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఏలూరులో సిపిఎం జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవికి, నగర కార్యదర్శి పి.కిషోర్‌కు, సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్‌తో సహ పలువురికి పోలీసులు, పలువురు ఆశాలకు సచివాలయ మహిళా పోలీసులు నోటీసులు ఇచ్చారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకులో సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్‌తోసహా, జిల్లాలోని పలువురు ఆశాలకు నోటీసులు ఇచ్చి విజయవాడ వెళ్లవద్దంటూ హుకుం జారీ చేశారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కె.గంగవరం, మండపేటల్లో చలో విజయవాడకు వెళ్తున్న ఆశాలను పోలీసులు అడ్డుకుని స్టేషన్‌కు తరలించారు. దీంతో, పోలీస్ స్టేషన్ ఆవరణలో వారు బైఠాయించి నిరసన తెలిపారు. కాకినాడ జిల్లా సామర్లకోటలో సిఐటియు జిల్లా కార్యదర్శి బాలం శ్రీనివాస్‌ను పోలీసులు గృహనిర్బంధం చేశారు. గండేపల్లిలో ఆశాలను పోలీసులు అడ్డుకుని స్టేషన్‌కు తరలించారు. విజయవాడ వెళ్లేందుకు అనకాపల్లి రైల్వే స్టేషన్‌కు వచ్చిన ఆశాలను పోలీసులు నిర్బంధించి స్టేషన్‌కు తరలించి నిర్బంధించారు. విశాఖలో ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ గౌరవాధ్యక్షులు పి.మణికి నోటీసులు ఇచ్చారు. అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేటలో గిరిజన మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు హైమావతిని, పెదబయలులో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సన్నిబాబును గృహ నిర్బంధం చేశారు. నులిపురుగుల నివారణ దినోత్సవం అవగాహన సదస్సులో పాల్గొనేందుకు బాపట్ల జిల్లా భట్టిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి హాజరైన ఆశాలను పోలీసులు నిర్బంధించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీనిని నిరసిస్తూ పోలీస్ స్టేషన్ వద్ద వారు ఆందోళనకు దిగారు. రేపల్లె, వేటపాలెం, వేమూరు, అమృతలూరు మండలాల్లోనూ పలువురు ఆశా వర్కర్లను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టులను నిరసిస్తూ అమృతలూరులో పోలీస్ స్టేషన్ వద్ద ఆశాలు ఆందోళనకు దిగారు. నెల్లూరు రైల్వేస్టేషన్‌లో ఆశావర్కర్లను పోలీసులు అడ్డుకొని అరెస్ట్ చేశారు.

బాపట్ల జిల్లా అమృతలూరు పోలీస్ స్టేషన్ వద్ద నిరసన తెలుపుతున్న ఆశా వర్కర్లు

సెప్టిక్ ట్యాంకు కార్మికుల దరఖాస్తులకు ఆహ్వానం

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎమ్‌డి గంధం చంద్రుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పట్టణ ప్రాంతాల్లో మురుగు, సెప్టిక్ ట్యాంకు శుభ్రం చేసే కార్మికులకు మెరుగైన జీవన భద్రత, ఉపాధి కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం నమస్తే అనే పథకానికి శ్రీకారం చుట్టిందని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎమ్‌డి గంధం చంద్రుడు తెలిపారు. మలమురుగు శుభ్రపరిచే కార్మికులు, సెప్టిక్ ట్యాంకు డ్రైవర్లు, హెల్పర్లతోపాటు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ పనుల్లో నిమగ్నమై ఉన్నవారు తమ పరిధిలోని మున్సిపాల్టీలో 'నమస్తే'లో వివరాలను నమోదు చేసుకోవాలని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్

Arcil Premier ARC

ది రూబీ, 10వ అంతస్తు, 29 సేనాపతి బాపట్ మార్గ్, దాదర్ (వెస్ట్), ముంబయి-400 028.
సిఐఎన్: U65999 MH2002PLC134884, వెబ్‌సైట్: www.arcil.co.in
బ్రాంచి చిరునామా: ఫ్లాట్ నం.207, 2వ అంతస్తు, భువన టవర్స్, ఎస్.డి. రోడ్, సికింద్రాబాద్-03, టెలి: 040 66028014

సవరణ

ఫిబ్రవరి 07, 2024న ప్రజాశక్తి విజయవాడ ఎడిషన్ లో ప్రచురించబడిన "ఆస్తి యొక్క వేలం మరియు అమ్మకపు ప్రకటన"కు ఈ **సవరణ** జారీచేయబడినది.
రుణగ్రహీత- మెసర్స్ ఓం డ్రగ్స్ / 409ZLH86341223 & 409ZLH86392539 కు సంబంధించి సదరు వేలం మరియు అమ్మకపు ప్రకటనలో, దయచేసి దిగువ విధంగా సరిచేసి చదువుకోగలరు:

వేలం తేది కాలం	
కొరకు	13-మార్చి-2024
చదువవలసింది	12-మార్చి-2024

ఫిబ్రవరి 07, 2024న ప్రచురించబడిన ఈ నోటీసులలో పేర్కొన్న ఇతర వివరాలలో ఎటువంటి మార్పులేదు.

తేది: 08.02.2024
ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి,
అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్

పాలపాడులో మృతుడు ఆంజనేయులు భార్యకు చెక్కును అందిస్తున్న భువనేశ్వరి

నాది రాజకీయ యాత్ర కాదు

- నారా భువనేశ్వరి
- టిడిపి కార్యకర్తల కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లాలో నారా భువనేశ్వరి బుధవారం పర్యటించారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.3 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించారు. నరసరావుపేట మండలంలోని ములకలూరులో షేక్ సైదా కుటుంబాన్ని, పాలపాడులో కొలికొండ ఆంజనేయులు, రొంపిచర్ల మండలం అన్నవరంలో గుత్తా ఉదయ్ శేఖర్, దారా చిన్నబిక్షాలు కుటుంబాలను ఆమె పరామర్శించారు. చిలకలూరిపేట నియోజకవర్గంలోని యడ్లపాడు మండల కేంద్రంలో మొగిలి సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించి చెక్కు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించారన్నారు. ఆయనను వైసిపి ప్రభుత్వం అక్రమంగా జైలుకు పంపించిందని, అయినా నిజం గెలిచిందని తెలిపారు. తనది రాజకీయ పర్యటన కాదని, చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక రాష్ట్ర వ్యాప్తంగా మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం చేస్తానని చెప్పారు. ఆమె వెంట టిడిపి నేతలు జివి ఆంజనేయులు, చదలవాడ అరవిందబాబు తదితులు ఉన్నారు.

డ్వాక్రా మహిళలపై ఒత్తిడి తగదు

- ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ప్రభావతి, రమాదేవి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మహిళా మార్టుల్లో సరుకు లు కొనాలని డ్వాక్రా మహిళ లపై ఒత్తిడి తీసుకురావడాన్ని మానుకోవాలని ప్రభుత్వాన్ని ఐద్వా రాష్ట్ర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు బి ప్రభావతి, డి రమాదేవి డిమాండ్ చేశారు. ఈ మేరకు సెర్ప్ సిఇఒ ఇంతియాజ్‌కు బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనకు వివరించారు. మార్టులో సరుకులు కొనుగోలు చేయని డ్వాక్రా గ్రూపు సభ్యులకు భవిష్యత్‌లో బ్యాంకు రుణాలు రావని, రుణ మాఫీలు వర్తించవని బెదిరిస్తున్నారని తెలిపారు. డ్వాక్రా మహిళలతో సరుకుల కొనుగోలు చేయించడానికి ఆర్‌పిలకు టార్గెట్లు పెడుతున్నారని, గ్రూపులోని ప్రతి సభ్యురాలు నెలకు రూ.రెండు వేలు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారని పేర్కొన్నారు. కొన్ని ప్రాంతాల్లో పొదుపు ఖాతాల నుంచి గ్రూపులకు తెలవకుండానే మహిళా మార్టుల ఖాతాలకు నగదు ట్రాన్స్‌ఫర్ అవుతోందన్నారు. చోడవరంలో గ్రూపు సభ్యుల ఆమోదం లేకుండానే మార్టు ఏర్పాటుకు ఒక్కొక్కరి ఖాతా నుంచి రూ.మూడు వేలు కట్ చేశారని తెలిపారు. మార్టు పెట్టిన తర్వాత నెలకు రూ.2 వేలు కచ్చితంగా కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నా రన్నారు. జగనన్న మార్టులో పెట్టుబడి మొత్తం డ్వాక్రా గ్రూపులతోనే పెట్టిస్తున్నారన్నారు. ఈ మార్టుల్లో రైతుల ఉత్పత్తులను సేకరించి అమ్మకుండా బహుళజాతి కంపెనీల సరుకులను అమ్మించేందుకు ప్రభుత్వం పూనుకోవడం సరైంది కాదన్నారు. గ్రామీణ ప్రాంత గ్రూపుల ద్వారా రైతుల ఉత్పత్తులను సేకరించి మార్టుల్లో న్యాయమైన ధరలకు వినియోగదారులకు విక్రయించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అభయ హస్తం పథకం నగదు ప్రభుత్వం వద్ద ఎంత ఉందో ప్రకటించాలన్నారు. వెంటనే అభయహస్తం దరఖాస్తుదారులకు నగదు చెల్లించాలన్నారు. స్త్రీ నిధికి సంబంధించి గ్రూపు రుణాలు మంజూరు, వసూళ్ల అకౌంట్ నిర్వహణలో భాగస్వాములైన అందరికీ అందించాలన్నారు. విఒఎలు, ఆర్‌పిలకు అదనపు పనులు అప్పగించి వేధించడం మానుకోవాలని, పెర్ఫామెన్స్ పేరిట వేతనాల్లో కోత విధించడాన్ని మానుకోవాలన్నారు. పొదుపు డబ్బులను అంతర్గత రుణాలి వ్వడానికి ఆటంకాలు లేకుండా చూడాలన్నారు. బ్యాంకు ప్రాసెసింగ్ ఛార్జీలను రద్దు చేయాల న్నారు. దీనిపై సిఇఒ ఇంతియాజ్ స్పందిస్తూ సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు.

విశాఖ జూపార్కులో చింపాంజీ మృతి

ప్రజాశక్తి - ఆరిలోవ(విశాఖపట్నం)

ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాలలో బుధవారం సాయంత్రం చీప అనే ఆడ చింపాంజీ (29) అనారోగ్యంతో మృతి చెందినట్లు జూ క్యూరేటర్ డాక్టర్ నందనీ సలారియా తెలిపారు. వయోకార్డిల్ కార్డియా అరెస్ట్ కారణంగా ఇది మృతి చెందినట్లు జూవెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ నిర్ధారించినట్లు చెప్పారు. ఈ చింపాంజీ చీపను 2016లో ఇజ్రాయెల్ జూపార్కు నుంచి బహుమతిగా తీసుకొచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం జూ పార్కులో మరొక చింపాంజీ మాత్రమే ఉందని చెప్పారు.

మృతి చెందిన చింపాంజీ చీప (ఫైల్ ఫొటో)

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (भारत सरकार का उपक्रम / భారత ప్రభుత్వ రంగ సంస్థ)

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
(RULE 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరస్ట్ చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత రఘునాథ్ మద్దులపల్లి మరియు కో-అప్లికెంట్ హేమలత మద్దులపల్లి,** డి.నెం. 26-14-4, ఎస్.ఎఫ్-2, సుధశ్రీ అపార్ట్‌మెంట్స్, ఉయ్యూరు జమిందార్ వీధి, గాంధీనగర్, విజయవాడ, కృష్ణా జిల్లా-520003 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 72,29,072.59/- (అక్షరాలా డెబ్బై రెండు లక్షల ఇరవై తొమ్మిది వేల డెబ్బై రెండు రూపాయల యాభై తొమ్మిది పైసలు మాత్రమే)** నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 07-03-2023 న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారము **తేది. 03-02-2024** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవిలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 72,29,072.59/-** మరియు వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

కృష్ణా జిల్లా, విజయవాడ, గాంధీనగర్, ఉయ్యూరు జమిందార్ వీధి, ఎన్.టి.ఎస్.నెం. 911సి, రెవిన్యూ వార్డు నెం. 8, బ్లాక్ నెం. 30, మున్సిపల్ వార్డు నెం. 13, డి.నెం. 26-16-4 వద్ద సుభశ్రీ టవర్స్ నందు రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం. ఎస్.ఎఫ్-2కి చెందిన మూడు బెడ్ రూమ్స్ నివాస ఫ్లాట్.
హద్దులు : ఐటమ్ నెం. 1 (స్థలము వివరాలు) : తూర్పు : ఉయ్యూరు జమిందార్ వీధి . యం.పి.ఎల్. రోడ్డు, **దక్షిణం :** ఇమ్మిడిశెట్టి రవికుమార్ గారి ఆస్తి, **పడమర :** పి. పుష్పవతి గారి ఆస్తి, **ఉత్తరం :** అవుతుపల్లి వెంకట రమణ గారి ఆస్తి. పై వివరించిన సరిహద్దుల మధ్య 540 చ॥గ॥లు లేదా 493.776 చ॥మీ॥ల అందలి 1/8వ వంతు అవిభక్త వాటా 67.5 చ॥గ॥లు లేదా 56.43 చ॥మీ॥ల స్థలము మరియు
ఐటమ్ నెం. 2 (ఫ్లాట్ వివరాలు) : పైన వివరించిన ఐటమ్ నెం. 1కి చెందిన ఆస్తికి పాత అసిస్‌మెంట్ నెం. 14534ఎఫ్, కొత్త అసిస్‌మెంట్ నెం. 435529 తో నిర్మించిన 'సుభశ్రీ టవర్స్' అపార్ట్‌మెంట్ నందు ఆర్.సి.సి. ప్లింత్ ఏరియా 1180.0 చ॥అ॥లు, కామన్ ఏరియా 240 చ॥అ॥లు మరియు పార్కింగ్ ఏరియా 150 చ॥అ॥లతో రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం. ఎస్.ఎఫ్-2కి చెందిన నివాస ఫ్లాట్ మరియు దానికి చెందిన అన్ని సౌకర్యాలు మరియు సౌలభ్య హక్కులతో సహా. **హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్, **దక్షిణం:** శూన్యాకాశము, **పడమర :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము.

తేది : 03-02-2024
స్థలం : విజయవాడ
అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి

పరిష్కారాల కమిటీయే పెద్ద సమస్య

- కుల వివక్షపై యుజిసి ఎనలేని నిర్లక్ష్యం

ముంబయి : విశ్వవిద్యాలయాల ప్రాంగణాల్లో కుల వివక్ష రక్కసిని రూపుమాపాల్సిన యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) కొత్త సమస్యలు సృష్టిస్తోంది. కుల వివక్ష కారణంగా తమ చిన్నారులను కోల్పోయిన ఇద్దరు తల్లులు పిటీషన్ వేసిన ఐదేళ్ల తరువాత కూడా క్యాంపెస్‌ల్లో కులవివక్ష నివారణ కోసం యుజిసి నియమించిన తొమ్మిది సభ్యుల కమిటీ ఇప్పటి వరకూ ఎలాంటి పరిష్కారాలు చూపించలేదు. పైగా కొత్త సమస్యలను సృష్టిస్తోంది. యూనివర్శిటీ క్యాంపెస్‌ల్లో కుల ఆధారిత వివక్షను ఎదుర్కొవడానికి జవాబుదారీతనం, తగిన యంత్రాంగం కోరుతూ సుప్రీంకోర్టులో అబేద తాద్వి, రాధిక వేముల పిటిషన్ దాఖలు చేశారు. ఈ విచారణ సందర్భంగా ఈ సమస్య 'తీవ్రమైనది', 'సున్నితమైనది'గా సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ నేపథ్యంలో ఎస్‌సిలు, ఎస్‌టిలు, ఇతర అడ్డడుగు తరగతులకు చెందిన విద్యార్థులకు అందుబాటులో ఉన్న రెగ్యులేషన్స్, పథకాలను పునఃసమీక్షించడానికి 9 మంది సభ్యులతో ఒక నిపుణుల కమిటీని యుజిసి నియమించింది. అప్పటి నుంచి ఈ కమిటీ కేవలం మూడుసార్లు మాత్రమే సమావేశమయింది. నిజానికి ఈ కమిటీలో సభ్యులపైనా కుల వివక్షకు సంబంధించిన ఆరోపణలున్నాయి. ఈ కమిటీకి నేతృత్వం వహిస్తున్న మహారాజా కృష్ణకుమార్‌సింగ్‌జీ భావ్‌నగర్ విశ్వ విద్యాలయం మాజీ విసి శైలేష్ ఎన్ జాలా గతంలో ఆర్‌ఎస్‌ఎస్ విద్యార్థి విభాగమైన ఎవిబిపి ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. ఈ కమిటీలో ఒక సభ్యులుగా ఉన్న సత్యవతి కళాశాల (ఢిల్లీ) తాత్కాలిక ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్ శంకర్ మిశ్రా ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు పాటించరని విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి సభ్యులతో కమిటీని ఏర్పాటు చేయడమే అనేక సందేహాలను రెకెత్తిస్తుంది. కాగా, సుప్రీంకోర్టులో వేసిన పిటీషన్‌లో రోహిత్ వేముల, పాయల్ తాడ్మి ఆత్మహత్యలతో పాటు గత రెండు దశాబ్దాలుగా దేశంలో వివిధ విశ్వ విద్యాలయాల్లో జరిగిన అనేక ఇతర ఆత్మహత్యలను కూడా పేర్కొన్నారు. అనేక కేసుల్లో దోషులను కేవలం హెచ్చరించి వదలిపెట్టారని పిటీషనర్లు ఆవేదన వ్యక్తం చేశారు.

కంటైనర్ టెర్మినల్ వ్యవహారంలో అబద్ధాలు చెబుతున్న మంత్రి కాకాణి, సిఇఒ

- నేడు సిఇఒను కలవనున్న అఖిలపక్షం

ప్రజాశక్తి-నెల్లూరు

కృష్ణపట్నం పోర్టుకు సంబంధించిన కంటైనర్ టెర్మినల్ తరలింపు విషయంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, పోర్టు సిఇఒలు ఇద్దరు పచ్చి అబద్ధాలు చెబుతున్నారంటూ అఖిల పక్షం నాయకులు మండిపడ్డారు. నెల్లూరు జిల్లా జెట్టి శేషా రెడ్డి కల్యాణ మండపంలో బుధవారం కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్ ఆధారిత ఉద్యోగులతో కలిసి సిపిఎం, సిపిఐ, టిడిపి, జనసేన పలు రాజకీయ పార్టీల నాయకులు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ కంటైనర్ టెర్మినల్ తరలింపుతో రాష్ట్రానికి పన్నుల రూపేణా వచ్చే ఆదాయం నష్టపోతున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి పట్టనట్లు వ్యవహరించడం సరికాదన్నారు. వేలాదిమంది ఉద్యోగులకు ఉపాధినిచ్చే కంటైనర్ టెర్మినల్‌ను మూసివేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దారుణమన్నారు. పోర్టు యాజమాన్యం ఇప్పటికే పోర్టును మూసేస్తున్నట్లు ఆన్‌లైన్ సందేశాలను పంపించిందని తెలిపారు. ఈ దుర్మార్గాన్ని అడ్డుకొనేందుకు గురువారం అఖిలపక్షం నాయకులతో కలిసి సిఇఒకు వినతి పత్రం అందజేస్తామన్నారు. ఆయన చెప్పే సమాధానం బట్టి తర్వాత ఏం చేయాలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కంటైనర్ టెర్మినల్ తరలించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని, కేంద్ర ప్రభుత్వం మొండిగా తీసుకున్న నిర్ణయం వల్ల రెండు వేల మంది ఉద్యోగుల కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. ఈ సమావేశంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, సిఐటియు నాయకులు గోగుల శ్రీనివాసులు, జనసేన నాయకులు బి.సురేష్, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు ఫయాజ్, ఎఐటియుసి నాయకులు శంకర్‌కిషోర్, షాన్‌వాజ్, కృష్ణపట్నం పోర్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

ముగ్గురు కౌలు రైతుల ఆత్మహత్య

ప్రజాశక్తి - నార్పల, క్రోసూరు, పద్మనాభం

వ్యవసాయంలో నష్టాలు రావడంతో ముగ్గురు కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు, మృతుల కుటుంబసభ్యుల వివరాల మేరకు.. అనంతపురం జిల్లా నార్పల మండలం పులసనూతల గ్రామానికి చెందిన శ్రీధర్ (40) తనకున్న రెండెకరాల పొలంతో పాటు మరో ఏడు ఎకరాలు కౌలుకు తీసుకుని అరటి పంట సాగు చేశారు. పంట సాగు, కౌలు కోసం దాదాపు రూ.30 లక్షల వరకు అప్పులు చేశారు. అకాల వర్షాలతో గతంలో పంట మొత్తం నష్టపోయారు. ఈ ఏడాది దిగుబడి వచ్చినా ధర లేకపోవడంతో పెట్టుబడులు కూడా చేతికందలేదు. అప్పులకు వడ్డీ భారం అధికమవ్వడం, రుణదాతల ఒత్తిడి తాళలేక పొలంలోనే చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు.

శ్రీధర్ (ఫైల్)

పల్నాడు జిల్లా క్రోసూరు మండలం దొడ్లేరుకు చెందిన గురవయ్య (54) గతంలో రెండెకరాల పొలం కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసేవారు. సాగు నిమిత్తం సుమారు రూ. ఎనిమిది లక్షలు అప్పు చేశారు. సాగులో నష్టాలు రావడంతో వ్యవసాయం వదిలేసి, రోజువారీ కూలి పనులకు వెళ్లేవారు. రుణదాతల ఒత్తిడి, ఆరోగ్యం దెబ్బతినడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. ఈ క్రమంలో పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కౌలు రైతు ఇ.అప్పలరాజు (41) బొప్పాయి పంట సాగు చేశాడు. ఆశించిన దిగుబడులు రాకపోవడంతో సాగుకోసం చేసిన అప్పులకు వడ్డీ భారం అధికమైంది. అప్పులు తీరేదారిలేక పొలంలోనే పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (यूनियन बैंक ऑफ इंडिया / Union Bank of India)
సింగరాయకొండ బ్రాంచ్
ట్రంకు రోడ్డు, ఆర్‌టిసి బస్టాండు దగ్గర, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా, పిన్-523101
ఫోన్ నెం.8210009657, ఇ-మెయిల్ : UBIN0805092@UNIONBANKOFINDIA.BANK

స్వాధీనత ప్రకటన
(రూల్ 8(1)) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా, **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సింగరాయకొండ బ్రాంచ్** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ చట్టం 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3 తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదారులకు డిమాండ్ నోటీసు అందుకున్న తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన బకాయిలను మరియు తదుపరి వడ్డీని చెల్లించమని కోరడమైనది.
సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీతలు / హామీదారులు విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని దిగువ తెలిపిన **తేదీలలో స్వాధీనం** చేసుకొన్నారని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.
ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.
ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా, సదరు ఆస్తితో ఎవరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తితో జరిపే ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం వడ్డీ & ఖర్చులతో సహా **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి చార్జీకి లోబడి ఉంటాయి.

1 **ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) :**
1. శ్రీ మండలపు వెంకట కృష్ణ విశ్వనాథ్, తండ్రి : ఎమ్. చలమయ్య, డి.నెం.23-1-12, అయ్యప్ప స్వామి గుడి దగ్గర, వెంకటాద్రిపాలెం, కందుకూరు మండలం-523105, ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా. **2. శ్రీ కలవకూరి మాధవ, తండ్రి : కె. మాలకొండయ్య,** డి.నెం.23-3-22-4, చల్లా వారి కోస్టలు, అయ్యప్ప స్వామి గుడి దగ్గర, కందుకూరు-523105, ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా. **3. శ్రీ కొల్లూరి లక్ష్మి నారాయణ, తండ్రి : కె.మాల్యాద్రి,** ఇంటి నెం.3-14, అనంతసాగరం గ్రామం, కందుకూరు మండలం-523105, ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా.
డిమాండ్ నోటీసు తేది : **06-07-2023** — స్వాధీనత తేది : **05-02-2024**
బకాయి మొత్తం : **తేది.30.06.2023 నాటికి రూ.13,14,414.97/- (అక్షరాలా పదమూడు లక్షల పద్నాలుగు వేల నాలుగు వందల పద్నాలుగు రూపాయల తొంభై ఏడు పైసలు మాత్రమే)** అగ్రిమెంట్స్ ప్రకారం జమకూడు వడ్డీ + ఖర్చులు.
స్థిరాస్తి వివరములు: ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా, కందుకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, దూబగుంట ఏరియా, 24వ వార్డు, సర్వే నెం115/సి-116లో ప్లాటు నెం.261 నందు 416.7 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ ఇంటి స్థలం యావత్తు ఆస్తి **శ్రీ కలవకూరి మాధవ** గారికి చెందినది. **హద్దులు: తూర్పు :** 30 అ॥ల బజారు, విస్తీర్ణం 53 అ॥లు, **పడమర :** ఘట్టమనేని ఏడుకొండలు మరియు ఇతరులు భూమి, విస్తీర్ణం 68 అ॥లు, **ఉత్తరం :** ప్లాటు నెం.245 విస్తీర్ణం 65 అ॥లు, **దక్షిణం :** ప్లాటు నెం.260, విస్తీర్ణం 59 అ॥లు.

2 **ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) :**
1. శ్రీ కోడిపల్లి రాము, తండ్రి : కె కోటయ్య, టిఆర్ఎస్ రోడ్, ఉలవపాడు గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా-523292. **2. శ్రీ యామర్తి నాగేశ్వర రావు, తండ్రి : వై. వెంకట రామయ్య,** నరసింహ నగర్, పాత సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా-523101.
డిమాండ్ నోటీసు తేది : **19-10-2023** — స్వాధీనత తేది : **02-02-2024**
బకాయి మొత్తం : **తేది.30.09.2023 నాటికి రూ.4,15,339.89 పై (అక్షరాలా నాలుగు లక్షల పదిహేను వేల మూడు వందల ముప్పై తొమ్మిది రూపాయల ఎనభై తొమ్మిది పైసలు మాత్రమే)** అగ్రిమెంట్స్ ప్రకారం జమకూడు వడ్డీ + ఖర్చులు.
స్థిరాస్తి వివరములు: ప్రకాశం జిల్లా, ఉలవపాడు గ్రామం మరియు మండలం, వార్డు నెం.4, డి.నెం.4-125/2ఎ, సర్వే నెం. 43/సి1 వద్ద గల 146 చ॥గ॥లు విస్తీర్ణంలోని ఎసి షీట్ రూఫ్ నివాసయోగ్యమైన భవనం **శ్రీ కోడిపల్లి రాము** గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** చల్లా కోటయ్య గారి ప్రహరి గోడ - విస్తీర్ణం 19 అ॥లు, **పడమర :** పంచాయితీ బజార్ - విస్తీర్ణం 16 అ॥లు, **ఉత్తరం :** కోడిపల్లి మురళీ - విస్తీర్ణం 75 అ॥లు, **దక్షిణం :** తుపిరి వెంకటేశ్వర్లు గారి ప్రహరి గోడ - విస్తీర్ణం 75 అ॥లు.

ప్రదేశం : 07.02.2024, ప్రదేశం : సింగరాయకొండ — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సింగరాయకొండ బ్రాంచ్

నిడొ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

nido HOME FINANCE

(గతంలో ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)(నిడొ), రిజిస్టర్డు ఆఫీసు: టవర్ 3, 5వ అంతస్తు, వింగ్-బి, కోహినూర్ సిటీ మాల్, కోహినూర్ సిటీ, కిరోల్ రోడ్, కుర్ల (డబ్ల్యు), ముంబయి-400070,
రీజినల్ ఆఫీసు చిరునామా: నం. 7-1-24/ఆర్‌టి/04వ అంతస్తు, రొక్షోనా టవర్స్- బ్లాక్-బి, గ్రీన్ లాండ్స్ సిగ్నల్, బేగంపేట్, హైదరాబాద్-500016.

ది సార్ఫసీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, నిడొ నుండి వారు పొందిన రుణ సదుపాయాల యొక్క అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించుటలో దిగువ రుణగ్రహీతలు డిఫాల్టిచెందారు మరియు సదరు రుణ ఖాతాలు నాన్-పెర్ఫామింగ్ అసెట్స్ (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడినవి. వారికి వారి చివరి సారిగా తెలిసిన చిరునామాకు ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్ 2002 (సార్ఫసీ యాక్ట్) యొక్క సెక్షన్ 13(2) క్రింద వారికి డిమాండ్ నోటీసు జారీచేయబడినది. దీనికి అదనంగా సదరు డిమాండ్ నోటీసును ఈ బహిరంగ ప్రకటన ద్వారా కూడా వారికి తెలియజేయబడుచున్నది.
రుణగ్రహీతల, సెక్యూరిటీస్, బకాయి మొత్తాలు, సెక్షన్ 13(2) క్రింద పంపిన డిమాండ్ నోటీసు మరియు వారి క్లెయించేయాల్సిన మొత్తాల వివరాలు ఇందు దిగువ ఇవ్వబడినవి:

3. రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, హామీదారు పేరు & చిరునామా మరియు రుణ మొత్తాలు:
వేంకటేశ్వర రావు మున్నంగి (రుణగ్రహీత) మున్నంగి శివపార్వతి (సహరుణగ్రహీత) డోర్ నం. 6-61, మున్నంగి, గుంటూరు జిల్లా522304.
ఎల్ఎఎన్ నం.: ఎల్‌విజిఇఎస్‌టిహెచ్**0000091472** — రుణ ఒప్పంద తేది: **23.10.2021.**
రుణ మొత్తాలు: **రూ.25,00,000/-** (రూపాయలు ఇరువై ఐదు లక్షలు మాత్రమే)
ఎన్‌పిఏ తేది: 05.12.2023 — డిమాండ్ నోటీసు తేది: 13.12.2023
బకాయి మొత్తాలు: **రూ.25,98,637.82** పై.లు (రూపాయలు ఇరువై ఐదు లక్షల తొంబై ఎనిమిది వేల ఆరు వందల ముప్పై ఏడు మరియు ఎనభై రెండు పైసలు మాత్రమే) మరియు **డిమాండ్ నోటీసు తేది 13.12.2023** తేదీ నుండి తదుపరి వడ్డీ.

ఆస్తి యొక్క షెడ్యూలు: కొల్లూరు గ్రామ పంచాయతి మండలం, గుంటూరు జిల్లా522324 వద్దగల 73చ.గ.లు లేదా 61.03చ.మీ.ల విస్తీర్ణంతో డోర్ నం.982ఎ1, అసెస్మెంట్ నం.972, డోర్ నం.11-87తో భాగం మొత్తం. **సరిహద్దులు: ఉత్తరం:** ఒలటి సాంబశివ రావు ఆస్తి, **దక్షిణం:** ఉప్పు సాంబశివ రావు ఆస్తి, **తూర్పు:** రమాదేవి ఆస్తి, **పడమర:** ఉమ్మడి గల్లి.

ఈ నోటీసు యొక్క 60 రోజుల్లోగా ఇందు పై పేర్కొన్న బకాయి మొత్తాలను పూర్తిగా చెల్లించవలసిందిగా ఇందుమూలంగా పై రుణగ్రహీతలను కోరబడుచున్నది, విఫలం చెందిన ఏదైతే, క్రింది సంతకందారు పై పేర్కొన్న సెక్యూరిటీస్‌ను స్వాధీనంచేసుకొనుటకు షార్ఫసీ యాక్ట్ క్రింద చర్యలను తీసుకొందురు. సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం దయచేసి గమనించండి: మా ముందస్తు అనుమతి లేకుండా మీరు అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా పై పేర్కొన్న సెక్యూరిటీస్‌ను బదిలీచేయుట నుండి నిషేధింపబడినారని దయచేసి గమనించగలరు.

ప్రదేశం: గుంటూరు
తేది: 08.02.2024
సం/- అధీకృత అధికారి,
నిడొ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున(గతంలో ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరుగలది)

హైతీలో మళ్లీ నిరసనలు

పోర్టు-అవు-ప్రిన్స్ : హైతీలో మరోసారి నిరసనలు భగ్గుమన్నాయి. ఎన్నికల ద్వారా కాకుండా దొడ్డి దారిన ప్రధాన మంత్రి పదవి చేపట్టిన అరియల్ హెన్రీ ఆ పదవి నుంచి తక్షణమే తప్పుకోవాలంటూ నిరసనకారులు గత కొద్ది రోజులుగా ఆందోళన చేస్తున్నారు. బుధవారం దేశంలో అన్ని ప్రధాన నగరాల్లోను బంద్ పాటించారు. పలు చోట్ల పోలీసులతో కూడా ఘర్షణ పడ్డారు. కరేబియా దేశమైన హైతీలో తమ దేశ అధ్యక్షుడు అనవసరంగా జోక్యం చేసుకుంటున్నారని, హైతీకి పోలీసు బలగాలను పంపే పనిలో ఉన్నారని కెన్యాకి చెందిన ఒక కమ్యూనిస్టు నేత పేర్కొనడంతో హైతీ ప్రజలు తమ ఆందోళనను మరింత ఉధృతం చేశారు. ప్రధాని కార్యాలయం ఎదుట ప్రదర్శన నిర్వహించారు. బంద్ ప్రభావం హైతీలో పౌర జీవనం స్తంభించిపోయింది.. సెంట్రల్ హైతీ నగరమైన హించ్‌లో సాగుతున్న నిరసన కార్యక్రమానికి భారీగా సాయుధులైన ప్రభుత్వ పర్యావరణ ఏజెంట్లు, వారి కమాండర్ జోసెఫ్ జేన్ రావడంతో ఆందోళనకారులు ఉత్సాహ పడ్డారు. ప్రధాని హెన్రీ తన బుల్లెట్లకు ఎదురుగా నిలబడాలని, అవి ఆయన శరీరంగా గుండా దూసుకువెళ్ళాలని కోరుకుంటున్నానని వ్యాఖ్యానించారు..

homefirst We'll take you home

Home First Finance Company India Limited,
CIN:L65990MH2010PLC240703, Website: homefirstindia.com
Phone No.: 180030008425 Email ID: loanfirst@homefirstindia.com

సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

దిగువ పేర్కొన్న రుణగ్రహీతలైన మీరు షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తిని తాకట్టుపెట్టుటచే రుణం పొందియున్నారు మరియు దిగువ పేర్కొన్న మీరు రుణ ఒప్పందం కొరకు రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత హామీదారుగా ఉన్నారు. మీరు డిఫాల్ట్ చెందిన పర్యవసానంగా, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 (సంక్షిప్తంగా సర్ఫేసి చట్టంలో) యొక్క నియమాల క్రింద **03.02.2024**న నాన్-పర్ఫార్మింగ్ అసెట్‌గా వర్గీకరించబడినది. మేము హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ గా మీరు సమర్పించిన చిరునామాకు సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(13)తో చదవగల సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును జారీచేశాము. సదరు నోటీసులు **03.02.2024**న జారీ చేయబడినవి మరియు సదరు నోటీసులో పేర్కొన్నదేమనగా మీకు మంజూరు చేయబడిన చెల్లింపుల్లో మీరు డిఫాల్ట్ చెందియున్నారు. కావున, సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(2) యొక్క నియమాలు మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1) క్రింద నియమాలను అనుసరించి నోటీసు పంపుటకు ప్రస్తుత ప్రచురణ జారీచేయబడినది.

క్ర. సం.	ఖాతా చిరునామా మరియు రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల) పేరు మరియు చిరునామా	అమలు చేయబడిన సెక్యూరిటీ వివరాలు	డిమాండ్ నోటీసు తేది నాటికి మొత్తం బకాయి ప్లస్ తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయాలు (రూ.లో)
1	మహమ్మద్ వల్లి షేక్., మహమ్మద్ ఖాసీం షేక్, జరీన షేక్, మహబూబ్‌బీ షేక్	ఇంటి నం.డో.నం.12/ఎ, డో.నం.6-19, మూల్యాంకనం నం.1019, మూల్యాంకనం నం.1020, డో.నం.12/ఎ, వంకాయలపాడు శివారు బోయపాలెం గ్రామం, వంకాయలపాడు గ్రామ పంచాయతీ ఏరియా, ఎడ్లపాడు మండలం, చిలకలూరిపేట ఆర్ఇ జిల్లా గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522233.	Rs.1,556,407

ఇందుమూలంగా మిమ్మల్ని కోరడమేమనగా వడ్డీ మరియు ఖర్చులతో పై మొత్తాలను ఈ నోటీసు తేది ప్రచురణ తేది నుండి 60 రోజుల కాలవ్యవధిలోపు **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** వారికి చెల్లించాలి, విఫలం చెందితే రుణగ్రహీతలు, తాకట్టుదారులు మరియు హామీదారుల యొక్క సెక్యూర్డు ఆస్తుల స్వాధీనతా తీసుకొనుటతోసహా సెక్యూర్డు అసెట్స్ యొక్క అన్ని లేదా ఏదేని లేదా మరిన్నింటిపై సదరు చట్టం యొక్క నియమాల క్రింద **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** అవసరమైన చర్య తీసుకుంటుంది. సదరు చట్టం క్రింద **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్**కు లభించు అధికారాలతోసహా (1) సెక్యూర్డు అసెట్స్ రియలైజింగ్ కొరకు అమ్మకం యొక్క లీజు, అసైన్‌మెంట్‌చే బదిలీచేయు హక్కులతోసహా రుణగ్రహీతలు/హామీదారుల సెక్యూర్డు అసెట్స్ స్వాధీనతాను చేపట్టు అధికారం (2) **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** చే సెక్యూర్డు అసెట్‌గా ఏదేని బదిలీ మరియు సెక్యూర్డు అసెట్స్‌ను రాబట్టుటకు మరియు లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపంలో బదిలీ హక్కులతోసహా సెక్యూర్డు అసెట్ యొక్క మేనేజ్‌మెంట్‌పై తీసుకొనుటకు అన్ని హక్కులు మరియు మీచే బదిలీ చేయబడినందున బదిలీ చేయబడిన సెక్యూర్డు ఆస్తులకు సంబంధించినవి. సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) యొక్క నియమాలను అనుసరించి, మీరు **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** వారి ముందస్తు అనుమతి లేకుండా **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్**కు హైపోతికేట్ చేసిన/ తాకట్టుపెట్టిన మరియు పై సూచించిన సెక్యూర్డు అస్తుల ఏదేని అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (మీ వ్యాపారం యొక్క నార్మల్ కోర్స్‌లో కాకుండా) రూపంలో బదిలీచేయుట నుండి మీరు నిషేధించబడినారు.

ప్రదేశం: గుంటూరు
తేది: 08.02.2024
సం/- అధీకృత అధికారి,
హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

రైతు సమస్యలపై చర్చించే ధైర్యం లేదు

టిడిపి ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రైతు సమస్యలు, ఇరిగేషన్ రంగంపై చర్చించడానికి ప్రభుత్వానికి ఇష్టం లేదని తేలిపోయిందని టిడిపి ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు విమర్శించారు. వాస్తవాలు బయటకొస్తే రైతులు తనను, తన ప్రభుత్వాన్ని ఛీ కొడతారన్న భయంతోనే సిఎం జగన్ తమ వాయిదా తీర్మానంపై చర్చ లేకుండా చేశారని అన్నారు. శాసనసభలో సస్పెండయిన అనంతరం అసెంబ్లీ ప్రాంగణం వద్ద ఎమ్మెల్సీలు దువ్వారపు రామారావు, బిటి నాయుడు, ఎమ్మెల్యేలు నిమ్మల రామానాయుడు,మంతెన రామరాజు, బుధవారం మీడియాతో మాట్లాడారు. రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలోనే 3వ స్థానంలో ఉంటే, కౌలు రైతుల ఆత్మహత్యల్లో 2వ స్థానంలో ఉందని విమర్శించారు. రైతు కుటుంబాలపై ఉన్న అప్పుల్లో అగ్రస్థానంలో ఉందన్నారు. వైసిపి ప్రభుత్వంలో ఇప్పటివరకు 4వేలకు పైగా అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడ్డారని తెలిపారు. రైతు సమస్యలపై ఉభయ సభల్లో గంటసేపు చర్చకు కూడా ఇష్టపడలేదంటే ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రైతు ద్రోహులు కాక ఏమవుతారని ప్రశ్నించారు. టిడిపి ప్రభుత్వం ఉచితంగా రైతులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తే, జగన్ ప్రభుత్వం దానిని ఎత్తేసి రైతుల మోటార్లకు మీటర్లు పెట్టడానికి సిద్ధమయ్యారని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టును గోదాట్లో ముంచేశారని విమర్శించారు. స్పీకర్ తనపై పత్రికల్లో వచ్చిన కథనాలను చూసి అసహనికి గురై ఆవేశంలో తమను సస్పెండ్ చేశారని రామానాయుడు అన్నారు. మండలిలో బడ్జెట్ ప్రవేశపెట్టే సమయం వరకు రైతు సమస్యలపై చర్చించాలని తాము కోరితే చైర్మన్ ఒప్పుకోలేదన్నారు.

ఎస్‌సి, ఎస్‌టి, బిసిల సంక్షేమానికి భారీ కోత

- నీటి పారుదలకు పెరగని నిధులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో షెడ్యూల్డ్ కులాలు, తెగలు, ఇతర వెనుకబడిన తరగతుల సంక్షేమానికి కేటాయింపులు భారీగా తగ్గాయి. షెడ్యూల్డ్ కులాలు, తెగలు, ఇతర వెనుకబడిన తరగతుల సంక్షేమానికి 2023-24లో రూ.50,888.20 కోట్లు కేటాయించగా, సవరణ బడ్జెట్‌లో రూ.50,792.02 కోట్లు ఖర్చవుతాయని అంచనా వేశారు. 2024-25లో రూ.44,104.20 కోట్లను మాత్రమే కేటాయించారు. అలాగే నీటిపారుదల రంగానికి పెద్దగా ప్రాధాన్యత లభించలేదు. 2023-24లో రూ.755.76 కోట్లు కేటాయించగా, సవరణ బడ్జెట్‌లో రూ.871.27 కోట్లు ఖర్చవుతాయని అంచనా వేశారు. 2024-25లో రూ.824.24 కోట్లు మాత్రమే కేటాయించేందుకు అంచనాలను రూపొందించారు. అయితే వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమానికి 2023-24లో రూ.14,469.13 కోట్లు కేటాయించగా, సవరణ బడ్జెట్‌లో రూ.13,887.63 కోట్లు ఖర్చవుతాయని అంచనా వేశారు. 2024-25లో రూ.15,406.59 కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయించారు. కార్మికులు, కార్మిక సంక్షేమం, నైపుణ్యాభివృద్ధికి 2023-24లో రూ.792.32 కోట్లు కేటాయించగా, సవరణ బడ్జెట్‌లో రూ.518.37 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు అంచనా వేశారు. 2024-25లో రూ.816.93 కోట్లు ఖర్చు చేయనున్నట్టు బడ్జెట్ అంచనాల్లో పేర్కొన్నారు. సాంఘిక సంక్షేమంలో 2023-24లో రూ.10,894.93 కోట్లు కేటాయించగా, సవరణ బడ్జెట్‌లో రూ.10,620 కోట్లు ఖర్చవుతాయని అంచనా వేశారు. 2024-25లో రూ.11,381.19 కోట్లు ఖర్చు చేశారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు 2023-24లో రూ.13,156.15 కోట్లు కేటాయించగా, సవరణ బడ్జెట్‌లో రూ.11,681.43 కోట్లు ఖర్చవుతాయని అంచనా వేశారు. 2024-25లో రూ.13,562.80 కోట్లను కేటాయించారు. గ్రామీణాభివృద్ధికి, ఉపాధి హామీకి కేటాయించిన నిధుల కన్నా 2023-24లో ఖర్చు చేసినవి బాగా తగ్గాయి. 2023-24లో రూ.14,282.07 కోట్లు కేటాయించగా సవరణ బడ్జెట్‌లో రూ.12,459.87 కోట్లు ఖర్చవుతాయని అంచనా వేశారు. 2024-25లో రూ.14,566.15 కోట్లు కేటాయించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ఉపాధికి రూ.5,115.38 కోట్లు ఖర్చు చేస్తామని చెప్పి కేవలం రూ.3,235.10 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తున్నట్టు సవరణ బడ్జెట్‌లో పేర్కొన్నారు.

ఇంధన రంగంలో 2023-24లో రూ.5,858.73 కోట్లు కేటాయించగా, సవరణ బడ్జెట్‌లో రూ.8,482.13 కోట్లతో ఖర్చును భారీగా పెంచారు. 2024-25లో రూ.6,457.99 కోట్లను కేటాయించారు. పరిశ్రమలకు 2023-24లో రూ.1,402.78 కోట్లు కేటాయించగా, సవరణ బడ్జెట్‌లో రూ.1,651.86 కోట్లు ఖర్చవుతాయని అంచనా వేశారు. 2024-25లో రూ.1,480. 98 కోట్లను కేటాయించారు.

'ఉపాధి' కూలీ మృతి

నందిగాం (శ్రీకాకుళం): ట్రాక్టర్‌పై నుంచి జారిపడి నందిగాం మండలంలోని దిమ్మిడిజోలకు చెందిన ఉపాధి హామీ కూలీ గౌడు జగదీశ్వరి (30) బుధవారం మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... దిమ్మిడిజోల సమీపంలోని సవరాపురం చెరువులో ఉపాధి హామీ పనులు చేపడుతున్నారు. ఈ పనులకు వెళ్తున్న జగదీశ్వరి ఆలస్యం కావడంతో తొందరగా వెళ్లేందుకు అటువైపు వెళ్తున్న ట్రాక్టర్‌ను ఆపి ఎక్కారు. గ్రామ శివారుకు వచ్చేసరికి ట్రాక్టర్‌పై నుంచి జారిపడడంతో ఆమె తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. పంచనామా అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం టెక్కలిలోని జిల్లా కేంద్రాస్పత్రికి తరలించారు. మృతురాలికి భర్త దుర్యోధన, కుమారుడు శరణ్, కుమార్తె హిమబిందు ఉన్నారు.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Center, Governerpet, Vijayawada-520002 (A.P.)
E PROCUREMENT TENDER NOTICE
NIT No. 03/MAU61-USI0TT(OTH)/02/2024-HB, Dated: 02/02/2024
Name of Work: "Construction of Entrance Arch at Uddandurayuni Palem Village, Thullur Mandal, Guntur District" - **Estimate Cost Rs. 15.00 Lakhs.**
The bid may be downloaded on AP e-procurement portal **from 08.02.2024 to 22.02.2024 up to 14.00 Hrs. Due date for submission of Bid 22.02.2024 up to 15.00 Hrs, Technical bid opening 22.02.2024 @16.00Hrs.** For further details please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in**
Sd/- Commissioner, APCRDA, Vijayawada.

ఐబిసి, 2016 క్రింద అమ్మకపు ప్రకటన
మెసర్స్ శ్రీ పంచజన్య పవర్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో)
లిక్విడేటర్ యొక్క చిరునామా: ప్లాట్ నెం.106, ఇ.నెం.8-27, రోడ్ నెం.10, మైత్రీపురం కాలనీ, జిల్లెల్‌గూడ, వైశాలినగర్ పిఓ, హైదరాబాద్-500079, తెలంగాణ.

మెసర్స్ శ్రీ పంచజన్య పవర్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో) యొక్క దిగువ అసెట్స్ మరియు ఆస్తులు అనునవి లిక్విడేటర్ ఎస్టేట్ యొక్క ఫార్మింగ్ పార్ట్‌లో లిక్విడేటర్‌చే విక్రయించబడును.
ఇ-వేలం ప్లాట్‌ఫామ్: **https://www.bankauctions.in/** ద్వారా దిగువ సంతకందారుచే అమ్మకం నిర్వహించబడును/ దిగువ పేర్కొన్న తేది& సమయానికి (*) **5 నిమిషాల చొప్పున అపరిమిత పొడగింపులతో)**

అసెట్ వివరణ	అమ్మకం విధానం	తనిఖీచేయు తేది	వేలం తేది& సమయం	రిజర్వు ధర మొత్తం రూ.లలో	ధరావత్తు మొత్తం & చెల్లింపు డెడ్‌లైన్
ఐబిబిఐ లిక్విడేషన్ ప్రాసెస్ రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 33 (ఇ) క్రింద గోయింగ్ కన్‌సర్న్‌గా కంపెనీ, దిగువ ఆస్తులను కలిగియున్నది: **"10ఎండబ్ల్యు పవర్ ప్లాంట్ (నిర్వహణలో లేదు)కు సంబంధించి ప్లాంట్ మరియు మెషినరీతోకలిపి దానిపై నిర్మించిన భవనాలు మరియు ఇతర సివిల్ నిర్మాణాలు మరియు 78 & 1/2 సంవత్సరాల రెసిడ్యుయల్ లీజు కాలంతో (01.08.2006 నండి ఎఐండిసి నుండి 95 సం॥ల లీజుపై కొనుగోలుచేసినది) 3,35,612 చ.మీ.ల విస్తీర్ణపు స్థలంలో లీజు హోల్డ్ ఇంట్రెస్ట్ కలిగిన సి-9, ఎఐండిసి ఇండస్ట్రియల్ ఏరియా, లింబాల (గ్రా), హింగోలి తాలుకా& జిల్లా, మహారాష్ట్ర వద్దగల 10ఎండబ్ల్యు బయో-మాస్ బేస్డ్ పవర్ ప్లాంట్ కలిగియున్నది.**	గోయింగ్ కన్‌సర్న్‌గా కంపెనీ	24 ఫిబ్రవరి, 2024న లేదా ముందుగా	**28 ఫిబ్రవరి, 2024న ఉ.11.00గం॥ల నుండి మ.1200గం॥ల వరకు(*)**	**851.00**	**రూ.85.10 లక్షలను 26 ఫిబ్రవరి, 2024కు ముందుగా డిపాజిట్ చేయాలి**

1) టెక్నికల్ బిడ్లను 22 ఫిబ్రవరి, 2024న లేదా ముందుగా సమర్పించాలి మరియు క్వాలిఫైడ్ బిడ్డరుదారులచే ధరావత్తును బ్యాంకు ఖాతాలోకి నేరుగా డిపాజిట్ చేయాలి లేదా సిడి పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా చెల్లించాలి.
2) ప్రారంభ బిడ్ మొత్తం రిజర్వు ధర కంటే కనీసం ఒకగీత పైన వుండాలి మరియు ఇంక్రిమెంటల్ బిడ్ మొత్తం కనీసం రూ.1,00,000/- లేదా దీని మల్టిపుల్స్‌లో వుండాలి.
3) ఇ-వేలం అనునది "ఎక్కడ ఎలా వున్నది మరియు అక్కడ అలాగే ప్రతిపాదికన" మాత్రమే నిర్వహించబడును.
4) ఆసక్తిగల దరఖాస్తుదారులు ఆన్‌లైన్ ఇ-వేలం నియమ నిబంధనల వివరాలు కలిగిన పూర్తి ఇ-వేలం ప్రాసెస్ ఇన్ఫర్మేషన్, ఇ-వేలం బిడ్ ఫారం, అర్హత నియమావళి, బిడ్డరుదారులచే డిక్లరేషన్, అవసరమైన ధరావత్తు వివరాలు సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌పోర్టల్ అనగా **https://www.bankauctions.in/** నందు లభించును/లేదా ఇమెయిల్: **kmk123ip@gmail.com/ sppllig@gmail.com** ద్వారా పొందవచ్చును.
5) ఈ విక్రయం చెన్నైలోని NCLATలో MIDC దాఖలు చేసిన అప్పీల్ ఫలితానికి లోబడి ఉంటుంది, దీనిలో దిగువ సంతకందారు వారు ఒక హెచ్చరికను దాఖలు చేశారు.
6) ఇ-వేలంకు సంబంధించిన ఏదేని నియమ నిబంధనలను ఆమోదించు లేదారద్దుచేయు లేదా పొడగించు లేదా సవరించు అధికారం (లేదా) ఏదేని సమయానికి ఇ-వేలం(లేదా) ఏదేని అంశాలను రద్దుచేయు అధికారం లిక్విడేటర్‌కు ఉంటుంది. తదుపరిగా ఎటువంటి కారణాలు తెలుపకుండానే అన్ని లేదా ఏవేని బిడ్లను రద్దుచేయు అధికారం అతనికి వుంది.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 08-02-20204
సం/-
కాల్వకొలను మురళీ కృష్ణ ప్రసాద్
లిక్విడేటర్
IBBI ,RegNo:IBBI/IPA-001/IP-P009672017- 8/11588
AFA 22-11-2024 వరకు చెల్లుతుంది
సంప్రదించు నెం: 98665 12532 /7207850132

అసెంబ్లీలో హాజరు పల్చన

- సభకు వచ్చినా లాబీల్లోనే కాలక్షేపం
- 70 శాతం ఖాళీ కుర్చీలతోనే సభా నిర్వహణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శాసనసభ, శాసనమండలిలో ఓటాన్ బడ్జెట్ సమావేశాల్లో సభ్యుల హాజరు పల్చగా ఉంటోంది. నాలుగు రోజుల సమావేశాల్లో ఇప్పటికి మూడు రోజుల్లో అధికార పక్ష సభ్యుల హాజరు అంతంత మాత్రంగానే ఉంది. వైసిపికి 151 మంది ఎమ్మెల్యేలకు గానూ కేవలం 60 నుంచి 70 మంది హాజరవుతున్నారు. అందులోనూ ఎక్కువ మంది సభలో కొద్దిసేపు కూర్చొని బయటకు వస్తున్నారు. ఫలానా సభ్యులు మాట్లాడాలని చీఫ్ విప్ నిర్ధారించి సమాచారం ఇస్తే వారే సభకు వస్తున్నారు. ఎక్కువ మంది లాబీల్లో, మంత్రులు, విప్‌ల ఛాంబర్లలో కూర్చుని వారి నియోజకవర్గం పనులు, రాజకీయపరమైన కార్యకలాపాలపై చర్చించుకుం టున్నారు. తాజాగా బుధవారం చంద్రబాబు ఢిల్లీ పర్యటనపై చర్చించుకోవడం కనిపించింది. బిజెపి, టిడిపి, జనసేన పొత్తు ప్రభావం ఎలా ఉంటుందనే అంశంపై చర్చ జరిగింది. ఎక్కువ మంది సమావేశాలకు హాజరుకాకపోవడం, హాజరైనా సభల్లో కూర్చొని చర్చల్లో పాల్గొనకుండా బయటకు వెళ్తున్న పరిస్థితి ఉభయ సభల్లో కనిపించింది. మంగళ, బుధవారాల్లో టిడిపి సభ్యులు ప్రతిరోజూ శాసనసభ ప్రారంభమైన కొద్దిసేపటికే సస్పెండ్ అవుతున్నారు.

మండలిలో సస్పెన్షన్ పర్వం లేకున్నా సభ్యుల హాజరు శాతం చాలా తక్కువగా ఉంటోంది. టిడిపి, పిడిఎఫ్ సభ్యులు ఎక్కువగా చర్చల్లో పాల్గొంటున్నారు. అధికార పార్టీ సభ్యులు చీఫ్ విప్, విప్‌లు ఎవరి పేర్లు అయితే మాట్లాడేందుకు ఛైర్మన్‌కు ఇస్తారో వారే ఉంటున్నారు. మిగతావారు అడపాదడపా వచ్చి వెళ్తున్నారు. వైసిపిలో ఇప్పటికే ఎక్కువ మందికి సీట్లు మార్చడంతో పలువురు ఎమ్మెల్యేలు సభకు రావడం లేదనే ప్రచారం ఉంది. అంతేకాకుండా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సమావేశాల్లో ప్రశ్నోత్తరాలు లేకపోవడం వల్ల ఎక్కువ మంది రావడం లేదంటున్నారు. మంత్రులు మాత్రం శాసనసభకు హాజరవుతున్నారు. శాసనమండలికి మాత్రం ఇద్దరు ముగ్గురు మంత్రులు మాత్రమే మొక్కుబడిగా వచ్చి వెళ్తున్నారు. గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చకు కౌన్సిల్‌లో కేవలం 8 మంది సభ్యులు పాల్గొనగా, సభా నాయకుడి తరపున మంత్రి ఆదిమూలపు సురేష్ సమాధానం ఇచ్చారు. శాసనసభలో మాత్రం సిఎం జగన్ సమాధానం ఇచ్చారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను శాసనసభలో ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రవేశపెట్టగా, మండలిలో పరిశ్రమలశాఖ మంత్రి అమర్‌నాథ్ ప్రవేశపెట్టారు. గురువారం బడ్జెట్‌పై చర్చ అనంతరం సభామోదంతో ఉభయ సభలు వాయిదా పడనున్నాయి.

భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 106ను రద్దు చేయాలి

- సమ్మెను జయప్రదం చేయండి
- రవాణా రంగ కార్మికులకు ఎఐఆర్‌టిబ్ల్యుఎఫ్ పిలుపు

విజయవాడలో జరిగిన ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ రాష్ట్ర సదస్సులో మాట్లాడుతున్న ఆర్ లక్ష్మయ్య

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రవాణా రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టేలా డ్రైవర్లకు కఠిన శిక్షలను అమలు చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసు కొచ్చిన భారతీయ న్యాయ సంహిత 106(1) (2) చట్టసవరణను తక్షణం రద్దు చేయాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య డిమాండ్ చేశారు. ఈ చట్ట సవరణ రద్దు కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు జాతీయస్థాయిలో అన్ని కార్మిక సంఘాలు ఈ నెల 16న చేపట్టనున్న జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని ఆయన రవాణా రంగ కార్మికులకు పిలుపునిచ్చారు. భారతీయ న్యాయ సంహిత 106(1), (102) చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ ఆధ్వర్యాన బుధవారం విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు శివాజీ, ఐఎఫ్‌టియు నగర అధ్యక్షులు మునిశంకర్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఆర్ లక్ష్మయ్య మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రోడ్లపై జరిగే ప్రమాదాలకు కఠిన కారాగార శిక్షలు, లక్షల రూపాయలు జరిమానాలు విధించడం సరైంది కాదన్నారు. రోడ్లపై జరిగే ప్రమాదాలకు చాలా కారణాలు వుంటాయని, వాటిపై అధ్యయనం చేసి పరిష్కారాలు చూపకుండా డ్రైవర్లపైనే నెపం నెట్టడం సరైంది కాదన్నారు. ఇలాంటి శిక్షలు, జరిమానాలు అమలు చేస్తే డ్రైవింగ్ వృత్తిలోకి వచ్చేవారు ఎవరూ వుండరని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రైవర్లంతా ఈ చట్టాన్ని రద్దు చేయించేందుకు ఐక్యం కావాలని కోరారు.

ఎపి లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైవి ఈశ్వరరావు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల మూలంగా రవాణా రంగం ఇప్పటికే సంక్షోభంలోకి పోయిందన్నారు. విపరీతంగా కేసులు రాయడం, పన్నులు పెద్ద ఎత్తున విధించడం వల్ల యజమానులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. కార్మిక సంఘాలు చేపట్టనున్న జాతీయ సమ్మెలో యజమానుల సంఘాలన్నీ పాల్గొంటాయని తెలిపారు. కార్మికులు, లారీ యజమానులు సంఘ టితంగా రవాణా రంగాన్ని కాపాడుకోవాలన్నారు. సదస్సులో ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ముజఫర్ అహ్మద్, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, ఐఎఫ్‌టియు నగర ప్రధాన కార్యదర్శి దాడి శ్రీనివాస్, ఎఐటియుసి రాష్ట్ర నాయకులు వామనమూర్తి, ఎఐసిసిటియు జిల్లా నాయకులు కిషోర్, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెంటపల్లి శ్యామ్, టిఎన్‌టియుసి నాయ కులు గరిమెళ్ల నాని, సిఐటియు నాయకులు శ్రీనివాస్, దుర్గారావు, రూబెన్, శ్రీనివాస్, పోలినాయుడు పాల్గొన్నారు.

అటవీ అధికారుల వేధింపులను నిలువరించాలి

- శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శ్రీశైలం నియోజకవర్గంలోని శైవక్షేత్రాలకు వచ్చే యాత్రికులను అటవీ అధికారులు వేధిస్తున్నారని, వాటిని నిలువరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి కోరారు. బుధవారం శాసనసభలో స్వల్పకాలిక చర్చలో అటవీ అధికారుల వేధింపులపై మాట్లాడారు. శ్రీశైలం దేవస్థానానికి శివరాత్రి, ఉగాది పండగల సందర్భంగా కర్ణాటక నుండి లక్షలాది మంది వస్తారని తెలిపారు. వీరు పాదయాత్ర చేసే సందర్భంగా వాటర్‌బాటిల్, క్యారీ బ్యాగులు తెచ్చుకోరాదని అటవీ అధికారులు ఆంక్షలు పెడుతున్నారని పేర్కొన్నారు. రుద్రకోడూరుకు వాహనాన్ని వెళ్లనీయకపోవడంతో పది కిలోమీటర్లకు పైగా నడిచివెళ్లాల్సిన పరిస్థితి వుందన్నారు. ఎమ్మెల్యేగా అటవీ అధికారులకు చెప్పినా ప్రయోజనం లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఇష్టకామేశ్వరి ఆలయం సందర్శన కోసం వంద నుంచి 150 మందికే అవకాశం కల్పిస్తున్నారని, విఐపిలు వచ్చినపుడు సామాన్యులు ఆ ఆలయానికి వెళ్లలేక పోతున్నారని తెలిపారు. సందర్శించేందుకు రోజుకు కనీసం ఐదు వందల మందికి అవకాశం కల్పించాలని కోరారు.

అలరించిన 'గదా యుద్ధ' నాటకం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

గదాయుద్ధ (దుర్యోధన వధ) నాటకం విశేషంగా అలరించింది. భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ, సాంస్కృతిక శాఖ అనుబంధ సంస్థ నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంస్కృతి శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ నాటక ప్రదర్శనలలో భాగంగా రెండో రోజు బుధవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో 'గదాయుద్ధ' (దుర్యోధన వధ) యక్షగాన నాటకం ప్రదర్శించారు. కర్ణాటక రాష్ట్రం కెరెమనె ప్రాంతానికి చెందిన శ్రీ ఇడగుమ్ జీ మహాగణపతి యక్షగాన మండలి బందం ప్రదర్శించిన ఈ నాటకం యక్షగాన శైలిలో కన్నడ ఆలయ సంప్రదాయ నృత్యంతో శాస్త్రీయ సంగీత మేళవింపలో నృత్య, నాటక, సంగీత, వేష, భాష, అలంకారాల కలబోతగా కనువిందు చేసింది. ప్రముఖ రచయిత, దర్శకుడు శివానంద హెగ్డే రచన, దర్శకత్వంలో కురుక్షేత్ర యుద్ధ చివరి అంకాన్నీ అత్యద్భుతంగా ఆవిష్కరించారు. కౌరవు, పాండవుల మధ్య శత్రుత్వం కురుక్షేత్ర యుద్ధంతో ముగుస్తుంది. ఈ యుద్ధంలో దుర్యోధనుడు 17 రోజుల్లో యుద్ధంలో అందరినీ పోగొట్టుకోవడం, చివరి రోజున పాండవులు, దుర్యోధనుని కోసం వెతుకడం, తీవ్రంగా కలత చెందిన దుర్యోధనుడు. పాండవుల నుంచి తనను తాను రక్షించుకునే నేపథ్యంలో అతడిని దెయ్యాలు వెంటాడడం. ద్వైపాయన సరస్సులో దాక్కోవడం, కష్ణుడి సమేతంగా పాండవులు అక్కడికి వచ్చి దుర్యోధనుడిని రెచ్చగొట్టటం, సరస్సు నుంచి బయటకు వచ్చి గదా యుద్ధంలో భీముణ్ణి కొట్టి, అపస్మారక స్థితిలోకి వెళ్లడం, కష్ణుని స్పర్శతో భీముడు మేల్కోవడం .తిరిగి గదాయుద్ధంలో కష్ణుడు ఇచ్చిన సూచన తో భీముడు దుర్యోధనుడి తొడపైన కొట్టి . దుర్యోధనుడు నేల కూల్చేయటం,. గత అవమానాలకు ప్రతీకారంగా భీముడు దుర్యోధనుడిని తన్నడాన్ని ధర్మరాజు వారించటం శ్రీకష్ణుని ఆశీస్సులు అందుకోవటంతో నాటకం ముగిసింది. హారతితో జయ మంగళం అంటూ నాటకానికి ముక్తాయింపు పలకడం ఆకట్టుకుంది. శివానంద హెగ్డే - ధుర్యోధనునిగా, ధర్మరాజు - శిరాలగి తిమ్మప్ప, హెగ్డే భీమ-ఈశ్వర్ భట్, కష్ణునిగా -సదాశివ్ భట్, ఎల్లాపుర విఘ్నేశ్వర్, హవగోడి సీతారాం హెగ్డే, ముదరె కెరెమనే, శ్రీధర్ హెగ్డే, చంద్రశేఖర్, ఎన్. వినాయక్ నాయక్, నకుల గౌడ్, గణపతి కునబి, కష్ణ జి.మరాఠి తదితరులు నటించి తమపాత్రాలతో కథను రక్తి కట్టించారు. అనంతరం కళాకారులను నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ప్రతినిధి ఇమ్మినేని వివేక్ సత్కరించి అభినందించారు.

IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
Gr & 1st Floor, Sri Narayana Bhavan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam - 530 020.
MA. 9/23 in O.A.NO. 523/2020
Between:
SBI, SARB Branch,
Rep. by its Chief Manager & Authorized Officer ...... Applicant
And
Sri Andra Subba Rao ..... Defendant
SUMMONS BY PAPER PUBLICATION
I, Sri Andra Subba Rao, S/o. Musalaiah, D.No. 10-5/1/4, Amaravathi Plots, Chenchupet, Tenali - 522 202.
WHEREAS **O.A. No. 523 of 2020** was listed before Hon'ble Presiding Officer / Registerar on **18-04-2024.**
WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/ notice on the said Application under section 19(4) of Ihe Act, (OA) filed against you for recovery of debts of **Rs. 39,00,750.72 ps /-** (application along with copies of documents etc. annexed).
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:-
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclosed particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iii) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/ or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(iv) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank financial institution holding security interest over such asset.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Registrar on **18-04-2024 at 10:30 A.M.** failing the application shall be heard and declared in your absence,
Given under my hand and the seal of this Tribunal on this **28th day of Dec, 2023.**
Signature of the Office Authorised to issue Summons

ఇ-వేలం - విక్రయ నోటీసు
ఈడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
సిఐఎన్: U67100MH2007PLC174759
నమోదిత కార్యాలయం: ఈడెల్‌వీస్ హౌస్, ఒయఫ్‌యఫ్ సి.ఎస్.టి రోడ్ , కలిన, ముంబాయి 400098
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్ 8(6) నిబంధనతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002, క్రింద స్థిర సెక్యూర్డ్ అసెట్స్ అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు.

సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ఆర్థిక సౌకర్యాలు అందించిన కాలమ్‌లో స్పష్టంగా పేర్కొన్న వివిధ ట్రస్టుల ట్రస్టీ హోదాలో **ఈడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్‌**కి కేటాయించబడ్డాయి. పేర్కొన్న అసైన్‌మెంట్‌కు అనుగుణంగా ఇఎఆర్‌సి అసైనర్‌కి షూస్‌లోకి అడుగుపెట్టింది మరియు సెక్యూర్డ్ క్రెడిటార్‌గా దాని హక్కులను వినియోగించుకుంటుంది. ఆ ఇఎఆర్‌సి, సెక్యూర్డ్ క్రెడిటార్ హోదాలో, క్రింద పేర్కొన్న స్థిరమైన సెక్యూర్డ్ అసెట్స్‌ను సర్ఫేసీ యాక్ట్ మరియు నిబంధనల క్రింద 13(4) కింద స్వాధీనం చేసుకుంది.
15 రోజుల నోటీసు దీని ద్వారా సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత మరియు హామీదారు(లు)కి ఇవ్వబడింది, క్రింద వివరించిన స్థిరమైన సెక్యూర్డ్ అసెట్స్, సెక్యూర్డ్ క్రెడిటార్‌కి అనుకూలంగా తనఖా పెట్టబడ్డాయి, దాని భౌతిక స్వాధీనాన్ని సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి (ఎఓ) తీసుకున్నారు. **"ఎక్కడ ఉందో అలాగే" "ఉన్నట్లే" మరియు "ఏదైనా ఉంది"** ఆధారంగా రుణగ్రహీత మరియు హామీదారు నుండి ఇఎఆర్‌సి ద్వారా స్వీకరించబడిన ఏదైనా డబ్బు కోసం తీసివేయబడిన తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు /ఖర్చులతో పాటు ఇఎఆర్‌సి కారణంగా దిగువ పేర్కొన్న మొత్తాలను తిరిగి పొందడం కోసం. ప్రతి ఆస్తికి రిజర్వ్ ధర మరియు బయానా మొత్తం క్రింద పేర్కొనబడ్డాయి.
వేలానికి ఉంచిన సెక్యూర్డ్ అసెట్స్ వివరాలు:

క్ర.సం.	లోన్ ఎకౌంట్ నెం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీతల పేర్లు	ట్రస్ట్ పేరు	బ్యాంక్ పేరు మరియు శాఖ, అకౌంట్ నం. మరియు ఐఎఫ్ఎస్‌సి కోడ్	06.02.2024 నాటికి మొత్తం రుణ బకాయిలు ఐఎన్ఆర్	రిజర్వ్ ధర (రూ.లో)	ధరావత్తు మొత్తం (ఇఎమ్‌డి) రూ.లో	వేలం యొక్క తేదీ మరియు సమయం	స్వాధీనతా రకం
2.	LVI-JSTH0000062 310/EHFL	1) శ్రీ. సదనాల ప్రసాద్ ("రుణగ్రహీత") 2) శ్రీమతి.సతనాల లావణ్య ("సహ-రుణగ్రహీత")	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 418	ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, నారిమన్ పాయింట్, 000405124803, ICIC0000004	Rs. 44,30,776.56	Rs. 16,00,000/-	Rs. 1,60,000/-	27.02.2024 at 11:00 AM	భౌతికం

తనఖా ఆస్తి వివరణ: కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్, గొల్లపూడి గ్రామం మరియు గ్రామ పంచాయతీ యొక్క ఆర్.ఎస్.నం.561, ఎల్.పి.నం.63/1982, ప్లాట్ నం.40 లో ఆస్తి బేరింగ్ కొలత 303.2 చ.గ.లు. లేదా 253.51 చ.మీ.లు. హద్దులుగా ఆస్తి **సరిహద్దులు : ఉత్తరం** : పంచాయతీకి చెందిన ఆస్తి, **దక్షిణం** : నూతులపాటి తాతయ్య ద్వారా ఇతరులకు అమ్మిన ఆస్తి, **తూర్పు** : కాకర్ల చంద్రశేఖరరావు ఆస్తి, **పడమర** : రోడ్డు. ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ క్రింద, గొల్లపూడి గ్రామం మరియు గ్రామ పంచాయతీ సుబ్రమణేశ్వర రెసిడెన్సీలోని ఒకటవ అంతస్తు ఆస్తి బేరింగ్ ఫ్లాట్ నం.ఎఫ్-3 కొలత 25 చ.గ.లు. యుడిఎస్., తో ప్లింత్ ఏరియా 750 చ.అ.లు., 130 చ.అ.లు. కామన్ ఏరియాతో పాటు సెమీ ఫినిష్డ్ స్టేజిలో 20 చ.అ.లు. టూ వీలర్ స్కూటర్ పార్కింగ్ ఏరియాతో పైన పేర్కొన్న షెడ్యూల్‌లో అన్నీ సౌలభ్య హక్కులు. హద్దులుగా: ఆస్తి సరిహద్దులు : **ఉత్తరం** : ఓపెన్ టు స్కై, **దక్షిణం** : ఓపెన్ టు స్కై, **తూర్పు** : ఓపెన్ టు స్కై, **పడమర** : కామన్ కారిడార్.

వేలం ప్రక్రియకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం:

1	అన్ని డిమాండ్ డ్రాఫ్టులు (డిడి) పైన పేర్కొన్న విధంగా ట్రస్ట్ పేరుకు అనుకూలంగా డ్రా చేయబడతాయి మరియు ముంబైలో చెల్లించబడతాయి.	
2	ఇఎమ్‌డి సమర్పణ చివరి తేదీ	వేలం తేదీకి 1 రోజు ముందు స్వీకరించబడింది
3	బిడ్ల సమర్పణ కోసం స్థలం	ఈడల్‌వీస్ హౌస్, ముంబై వద్ద
4	వేలం స్థలం (వేలం కోసం వెబ్‌సైట్)	ఇ-వేలం (https://auction.edelweissarc.in)
5	టోల్ ఫ్రీ నంబర్	18002666540
6	ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం	ముందస్తు నియామకం ప్రకారం

విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి ఇఎఆర్‌సి వెబ్‌సైటలో అందించిన లింక్‌ను https://auction.edelweissarc.in చూడండి.
ప్రదేశం : విజయవాడ
తేదీ: 06.02.2024
సం/- అధీకృత అధికారి
ఈడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్., తరపున
Edelweiss Asset Reconstruction

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు
ICICI Bank | **శాఖా కార్యాలయం:** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068.
ఏదైతే
దిగువ సంతకందారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజుల లోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందినందువల్ల, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ క్రింద వివరించిన ఆస్థి దిగువసంతకందారుడు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర.సం	రుణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య	ఆస్థి వివరణ/లాంఛనప్రాయ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	కీర్తి ఇంజనీరింగ్ వర్క్స్, శ్రీధర్ డి., లీల శిల్ప మరియు చంద్రారావు దాసరి/డో.నం.215/ఎ1 వార్డు నం.12 బ్లాక్ నం.1 డో.నం.8-10-296/ఎ 1వ లైన్ నెహ్రూ నగర్ గుంటూరు-522001/ 630705028395.	గుంటూరు జిల్లా, గుంటూరు ఉపజిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుంటూరు సిటీ, నెహ్రూ నగర్, 1వ లైన్ లో ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ బేరింగ్ డో.నం.215/ఎ1, ఎసి. 3-05 సెంట్లు. గుంటూరు గ్రామం, మున్సిపల్ పాత వార్డు నం.5, కొత్త వార్డు నం.7, ప్రస్తుత వార్డు నం.12, బ్లాక్ నం.1, టి.ఎస్.నం.13/2, ఆ ఆస్తి పరిధి 194-4 చ.గ.లు.తో మున్సిపల్ డో.నం.8-10-296/ఎ, టైల్డ్ ఇంటి మూల్యాంకనం నం.16014/01 ఉన్న హద్దులు : తూర్పు : జల్లెడ ప్రసాదరావు మొదలైన వారు నడక కొరకు దక్షిణం వైపు ఉన్న 5 అ.లు. వెడల్పు రోడ్డు 63'9", దక్షిణం : జల్లెడ ప్రసాదరావుకు చెందిన ఆస్తి 26'8", పడమర : ఆరుమళ్ల నాగరత్నమ్మకు చెందిన ఆస్తి 65'6", ఉత్తరం : మున్సిపల్ బజార్ 27'6". ఈ సరిహద్దుల సైట్ పరిధిలో 194-4 చ.గ.లు. లేదా 162.20 చ.మీ.లు. ఆ టైల్డ్ ఇంటితో 3 రూములు, వాటి ముందు వరండా మరియు వెనుక వైపు బాత్రూము, లెట్రిన్, మున్సిపల్ నీటి పైపు, రెండు మీటర్లతో రెండు విద్యుత్ సర్వీస్ కనెక్షన్లు మొదలైనవి./ లాంఛనప్రాయ స్వాధీనతా తేది : 05 ఫిబ్రవరి 2024	27-09-2023 Rs. 21,18,096.00/-	గుంటూరు

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8 మరియు 9 క్రింద నిబంధనల ప్రకారం ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరిన తర్వాత తనఖా ఆస్తులు అమ్మబడును.
తేది : 08 ఫిబ్రవరి, 2024
ప్రదేశం : గుంటూరు
అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు
ICICI Bank | **శాఖా కార్యాలయం:** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068.
ఏదైతే
దిగువ సంతకందారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజుల లోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందినందువల్ల, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ క్రింద వివరించిన ఆస్థి దిగువసంతకందారుడు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర.సం	రుణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య	ఆస్థి వివరణ/లాంఛనప్రాయ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	జ్యోతి ఇంపెక్స్ (ప్రొప్రైటర్: [illegible]) ... 630705501637.	(లోను డాక్యుమెంట్స్/టైటిల్ డాక్యుమెంట్ లో వివరించిన ప్రకారం గుంటూరు జిల్లా, మంగళగిరి ఉపజిల్లా, మంగళగిరి మండలం, [illegible] లాంఛనప్రాయ స్వాధీనతా తేది : 05 ఫిబ్రవరి 2024	'09-09-2023 Rs. 28,23,145.00/-	గుంటూరు

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8 మరియు 9 క్రింద నిబంధనల ప్రకారం ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరిన తర్వాత తనఖా ఆస్తులు అమ్మబడును.
తేది : 08 ఫిబ్రవరి, 2024
ప్రదేశం : గుంటూరు
అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

పిఎంఎల్ఎ కోర్టు వద్ద మద్దతుదారులకు అభివాదం చేస్తున్న సోరేన్

హేమంత్ సోరేన్‌కు మరో ఐదు రోజుల కస్టడీ

రాంచీ : భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) కస్టడీని మరో ఐదు రోజుల పాటు కోర్టు పొడిగించింది. ఈ నెల 2న విధించిన ఐదు రోజుల ఇడి కస్టడీ బుధవారంతో ముగిసింది. దీంతో ఇక్కడి మనీలాండరింగ్ నిరోధక చట్టం ప్రత్యేక కోర్టు (పిఎంఎల్ఎ)లో హేమంత్‌ను హాజరు పర్చారు. భారీ భద్రత మధ్య సోరేన్‌ను ఇడి అధికారులు కోర్టుకు తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా కోర్టు వద్దకు హేమంత్ మద్దతుదారులు భారీ సంఖ్యలో చేరుకున్నారు. సోరేన్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. జనవరి 31 రాత్రి సోరేన్‌ను ఇడి అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.

ఒమర్ అబ్దుల్లా పర్యటనను అడ్డుకున్న పోలీసులు

జమ్ము : నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి) నాయకులు ఒమర్ అబ్దుల్లా మంగళవారం రాజౌరి జిల్లాలోని సుందర్‌బని ప్రాంతంలో పర్యటించకుండా పోలీసులు, అధికారులు అడ్డుకున్నారు. జమ్ములోని ఆయన ఇంటికి కూడా పోలీసులు తాళాలు వేశారు. పార్టీ కార్యాలయానికి వెళుతున్న అబ్దుల్లాను పోలీసులు వెంబండించారు. దీనిపై ఒమర్ అబ్దుల్లా స్పందిస్తూ పోలీసులు అడ్డుకోవడం ఇదే తొలిసారి కాదని, లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఇలాంటి అడ్డంకులు మరింత ఎక్కువ అవుతాయని ఆయన చెప్పారు. శాంతిభద్రతల పరిస్థితిని సాకుగా చూపి బుధవారం ఉదయం నుంచి తమ నివాసానికి తాళాలు వేశారని ఆయన చెప్పారు. తాను పార్టీ కార్యాలయానికి వెళ్లే వరకూ నేరస్థుడిని వెంబడించినట్టుగా సబ్ డివిజనల్ పోలీసు అధికారి (ఎస్‌డిపిఒ) తన వెంట వచ్చారని, ఇలా రావడం ఇదే తొలిసారి అని ఆయన పేర్కొన్నారు. జమ్ముకాశ్మీర్‌లో ప్రజాస్వామ్యానికి మనుగడ లేదనడానికి ఇదే నిదర్శనమని చెప్పారు. రాజకీయ కార్యక్రమాలు నిర్వహించుకునే స్వేచ్ఛ ప్రతి ఒక్కరికీ ఉందని బయటకు చెబుతున్నా..వాస్తవానికి బిజెపి నేతలకు, వారికి వంతపాడే నేతలకు మాత్రమే ఇక్కడ రాజకీయ స్వేచ్ఛ ఉందని ఒమర్ ఆందోళన వ్యక్తం చేశారు.

కేంద్ర వైఖరిపై కర్ణాటక నిరసన

- రాజధానిలో ఆందోళన

న్యూఢిల్లీ : కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు వాటా చెల్లించే విషయంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలపై వివక్ష ప్రదర్శిస్తోందని ఆయా రాష్ట్రాలకు చెందిన ప్రభుత్వాలు మండిపడ్డాయి. ఇప్పటికే కేరళ, తమిళనాడు, తెలంగాణ ప్రభుత్వాలు కేంద్ర వైఖరిపై గళం విప్పగా తాజాగా కర్నాటక కూడా గొంతు కలిపింది. కర్నాటకకు 15వ ఆర్థిక సంఘం చేస్తున్న అన్యాయంపై ఆ రాష్ట్రానికి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు బుధవారం రాజధాని న్యూఢిల్లీలో ఆందోళన నిర్వహించారు. 15వ ఆర్థిక సంఘం వైఖరి కారణంగా రాష్ట్రానికి గత ఐదు సంవత్సరాల్లో రూ.1,87,000 కోట్ల నష్టం వాటిల్లిందని కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇటీవల విలేకరుల సమావేశంలో విమర్శించారు. రాష్ట్రంలో నీటి పారుదల, అభివృద్ధి ప్రాజెక్టుల అమలులో కేంద్రం జాప్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రానికి రావాల్సిన వాటా 4.71% నుండి 3.64%కి తగ్గిందని గుర్తు చేశారు. దీనివల్ల పన్నుల్లో రూ.62,098 కోట్లు నష్టపోయామని సిద్ధరామయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

ఏపిలో నిర్మాణం పూర్తికాని ఇళ్లు 1,78,951

- రాజ్యసభలో కేంద్ర మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌లో 1,78,951 ఇళ్లు ఇంకా పూర్తి కాలేదని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి తెలిపారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. పిఎంఎవై-జి కింద ఫిబ్రవరి 1 నాటికి ఏపికి 2,46,430 ఇళ్లు మంజూరు కాగా, 67,479 ఇళ్లు మాత్రమే పూర్తి అయ్యాయి. 1,78,951 ఇళ్ల నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. తెలంగాణకు ఒక్క ఇల్లు కూడా మంజూరు కాలేదని మంత్రి తెలిపారు. కాగా తిరుపతి ఐఐటి క్యాంపస్ శాశ్వత భవనం నిర్మాణానికి సంబంధించిన సివిల్ వర్క్స్, ఎక్విప్‌మెంట్, ఫర్నిచర్ కొనుగోలు కోసం కేంద్ర ప్రభుత్వం రూ.1091.75 కోట్లు విడుదల చేసినట్లు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి సుభాష్ సర్కార్ పేర్కొన్నారు. రాజ్యసభలో విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా బదులిస్తూ 2023-24 ఆర్థిక సంవత్సరంలో రికరింగ్, నాన్ రికరింగ్ ఖర్చుల కోసం ఇప్పటివరకు రూ.190.17 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. అలాగే ఐఐటి తిరుపతి క్యాంపస్ తొలిదశ కింద చేపట్టిన శాశ్వత భవనాల నిర్మాణం పూర్తి చేసి యాజమాన్యానికి అప్పగించినట్లు మంత్రి తెలిపారు.

బిజెపిని ఓడిస్తేనే విశాఖ ఉక్కుకు రక్షణ

- అమ్మే హక్కు మోడీ సర్కార్‌కు లేదు
- స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల జాతీయ సదస్సులో ఏచూరి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

వైజాగ్ స్టీల్ ప్లాంట్‌పై పడగ విప్పిన ప్రయివేటు శక్తుల కంబంధ హస్తాల నుంచి పరిరక్షించుకోవాలంటే బిజెపిని ఓడించడమే మార్గమని సిపిఎం సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పిలుపునిచ్చారు. విశాఖ ఉక్కు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటం మూడేళ్లు పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నాడిక్కడ కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో సదస్సు జరిగింది. సదస్సును ఉద్దేశించి ఏచూరి ప్రభృతులు ప్రసంగించారు. విశాఖ ఉక్కు దేశ సంపద అని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ సంస్థకి ఒక నిర్వాహకుడే మినహా దానిని ప్రయివేటుకు అమ్మేసే హక్కు ఆయనకు లేదని ఏచూరి అన్నారు. దేశ ప్రజలే విశాఖ ఉక్కుకు యజమానులు అని, ప్రజల సమ్మతి లేకుండా దేశ సంపదని అమ్మే హక్కు కేంద్రానికి లేదని తెలిపారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలంటే 2024 ఎన్నికల్లో మోడీని గద్దించాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో బిజెపిని ఓడించకపోతే విశాఖ ఉక్కుతో పాటు రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కూడా పరిరక్షించుకోలేమని ఏచూరి ఆందోళన వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కు స్థాపన కోసం కేంద్రం రూ.ఐదు వేల కోట్లు పెట్టుబడి పెడితే, కార్మిక వర్గం దాని సంపదను రూ.మూడు లక్షల కోట్లకు పెంచిందని, శ్రమజీవులు సృష్టించిన ఈ సంపదంతా ప్రజల ఆస్తేనని, దాన్ని అదానీ, అంబానీల ఆస్తిగా మార్చాలని జూస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ వ్యతిరేక పోరాటానికి మద్దతివ్వడంలో తమ పార్టీ ముందుందని, ఇక ముందు తమ మద్దతు కొనసాగుతుందని తెలిపారు.

సిపిఐ ప్రధాన కార్యదర్శి డి రాజా మాట్లాడుతూ ప్రధాని మోడీ దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు అమ్మేస్తున్నారని విమర్శించారు. దీనిని ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ రాజేష్ నిలోతియా మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రయివేటీకరణను కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందన్నారు.

సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. స్టీల్ ప్లాంట్ అమ్మకం ఆపాలని డిమాండ్ చేశారు. స్టీల్ ప్లాంట్ ను రూ.లక్ష కోట్లతో విస్తరణకు ప్రభుత్వం యోచిస్తోందని, అయితే విస్తరించే బదులు, సెయిల్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి అమర్ జిత్ కౌర్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణపై కార్మిక సంఘాల పోరాటం కొనసాగుతోందన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలంటూ ఆంధ్రప్రదేశ్ ఎంపిలు పార్లమెంట్‌లో లేవనెత్తాలని డిమాండ్ చేశారు. ఇటీవలి కేంద్ర బడ్జెట్‌లో కూడా వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు కేటాయింపులు తగ్గించారని విమర్శించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అడ్డుకుంటామని, వచ్చే ఎన్నికల్లో బిజెపికి తగిన బుద్ధి చెబుతామన్నారు. సిబిఐ మాజీ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, అసలు మోడీ ప్రభుత్వం ఎందుకు అమ్మాలని చూస్తోందో అర్థం కావటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జాతీయ కార్యదర్శి సుదీప్ దత్, ఎఐటియుసి జాతీయ కార్యదర్శి సచ్నాజ్ రఫీక్, వైజాగ్ ఎంపి ఎంవివి సత్యనారాయణ, ఐద్వా కోశాధికారి ఎస్.పుణ్యవతి, ఆప్ నేత మణి నాయుడు, ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి అధ్యక్షులు చలసాని శ్రీనివాస్, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలు డి ఆదినారాయణ, ఎం.రాజశేఖర్, జె అయోధ్యరాము తదితరులు పాల్గొన్నారు.

కేరళ పట్ల కేంద్రం వివక్షకు వ్యతిరేకంగా
నేడు ఢిల్లీలో మహా ధర్నా

- పాల్గొననున్న ముఖ్యమంత్రి విజయన్, యావన్మంది మంత్రులు, ఎంపీలు,ఎమ్మెల్యేలు
- డిఎంకె కూడా

ప్రజాశక్తి- న్యూఢిల్లీ బ్యూరో

కేరళ రాష్ట్రం పట్ల బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వివక్షకు వ్యతిరేకంగా ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం గురువారం ఢిల్లీలో మహా ధర్నా నిర్వహించనుంది. ఈ నిరసన కార్యక్రమంలో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, మంత్రివర్గంలోని యావన్మంది మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు. పొరుగు రాష్ట్రం డిఎంకె కూడా ఈ నిరసనకు మద్దతుగా పాల్గొననుంది. రాష్ట్రానికి రావాల్సిన పన్నుల్లో వాటాను కుదించివేయడం, జిఎస్‌టి పరిహారం నిలిపివేయడం, రెవిన్యూలోటు భర్తీకి ఇవ్వాల్సిన గ్రాంట్లను తొక్కిపట్టడం, రాష్ట్రాలు చేసే రుణాల పరిమితిని కుదించివేయడం వంటి చర్యల ద్వారా ఆర్థిక ఫెడరలిజంపై కేంద్రం ఎడాపెడా దాడులు చేస్తోంది. ముఖ్యంగా బిజెపి యేతర పాలిత రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, కర్ణాటకను టార్గెట్‌గా పెట్టుకుని ఈ దాడులను తీవ్రతరం చేస్తోంది. ఆర్థిక ఫెడరలిజం సూత్రాలను బాహాటంగా ఉల్లంఘిస్తున్న కేంద్ర ప్రభుత్వ చర్యలపై ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం ఇప్పటికే కోర్టును ఆశ్రయించింది. కేంద్ర ప్రభుత్వ దారుణ వివక్ష మూలంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతింటోంది. అభివృద్ధి కార్యక్రమాలపై ఇది తీవ్ర ప్రభావం చూపుతోంది. అన్ని మానవాభివృద్ధి సూచికల్లోను కేరళ టాప్‌లో ఉంది. నాలెడ్జి ఎకానమీగా అవతరిస్తున్న తరుణంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇటువంటి నీచమైన దాడులకు పాల్పడుతోంది. దీనికి వ్యతిరేకంగా ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టింది. 650 కి.మీ పొడవుగాన మానవ హారం నిర్మించింది. అయినా కేంద్ర ప్రభుత్వ తీరు మారకపోవడంతో దేశ రాజధానిలో మహా ధర్నాకు సిద్ధమైంది.

కేరళ మనుగడ కోసమే..

కేంద్ర ప్రభుత్వ వివక్షకు వ్యతిరేకంగా ఢిల్లీ చేస్తున్న పోరాటం కేరళ ప్రగతికి, మనుగడకు సంబంధించిన పోరాటమని ముఖ్యమంత్రి పినరయి విజయన్ పేర్కొన్నారు. ఈ పోరాటానికి యావత్ దేశం మద్దతిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం నాడిక్కడ కేరళ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేరళ ఆర్థిక మంత్రి బాలగోపాల్‌తో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్రాల హక్కుల పరిరక్షణ కోసమే తాము ఈ పోరాటాం చేస్తున్నామే తప్ప రాజకీయ ప్రయోజనాలు ఆశించి కాదు అని ఆయన అన్నారు. దేశంలోని 17 బిజెపి పాలిత రాష్ట్రాల పట్ల, ఎన్‌డిఏయేతర రాష్ట్రాల పట్ల కేంద్రం ఒకే తీరుగా వ్యవహరించకుండా వివక్ష చూపుతోందని, దీనిపై గొంతెత్తాల్సిన అవసరముందన్నారు.

పాక్ ఎన్నికల వేళ జంట పేలుళ్లు

- 28 మంది మృతి
- మరో 40 మందికి గాయాలు
- అమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఆందోళన

ఇస్లామాబాద్ : గురువారం సార్వత్రిక ఎన్నికలు జరగనున్న వేళ పాకిస్తాన్‌లో బుధవారం జంట పేలుళ్ళు చోటు చేసుకున్నాయి. బలూచిస్తాన్ ప్రావిన్స్‌లోని పిషిన్, కిలా సైపుల్లాల్లో వెంట వెంటనే జరిగిన బాంబు పేలుళ్ళలో 28 మంది మరణించారు. 40 మంది పైగా గాయపడ్డారు. ఖైబర్ ఫంఖ్తుఖ్వా, బెలూచిస్తాన్‌ల్లో ఇటీవల తీవ్రవాద దాడులు పెరగడంతో భద్రతా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

క్వెట్టాకు సమీపంలో గల పిషిన్‌లోని ఖానొజాయ్ యూనియన్ కౌన్సిల్‌లో మొదటి పేలుడు సంభవించింది. స్వతంత్ర అభ్యర్థి అసఫన్‌దార్ కాకర్ ఎన్నికల కార్యాలయం వెలుపల ఈ పేలుడు సంభవించినట్లు జిల్లా డిప్యూటీ కమిషనర్ మీడియాకు తెలిపారు. 14 మృతదేహాలను, 23 మంది క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు.

పేలుళ్లలో గాయపడినవారిని ఆసుపత్రికి తరలిస్తున్న సహాయక సిబ్బంది

గాయపడిన మరో నలుగురు మరణించారని, దీంతో ఇక్కడి పేలుడు ఘటనలో మృతుల సంఖ్య 18కి పెరిగిందని మెడికల్ సూపరింటెండెంట్ తెలిపారు. ఆ ప్రాంతంలో పార్క్ చేసిన మోటార్‌సైకిల్‌లో పేలుడు పదార్థాలను పెట్టినట్లు డిప్యూటీ కమిషనర్ తెలిపారు. బాంబు నిర్వీర్య నిపుణుల బృందం, పోలీసులు, అధికారులు అందరూ వెంటనే ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి సాక్ష్యాధారాలను సేకరిస్తున్నట్లు చెప్పారు.

ఆ కాసేపటికే కిలా సైపుల్లాలో రెండో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 10 మంది మరణించారు. మరో 20 మంది గాయపడ్డారు. జమైత్ ఉలేమా ఇ ఇస్లామ్ ఫజల్ ఎన్నికల కార్యాలయం వెలుపల ఈ పేలుడు చోటు చేసుకుంది. బాంబు పేలుళ్ళను పరిగణనలోకి తీసుకున్న పాకిస్తాన్ ఎన్నికల కమిషన్ వెంటనే అన్ని వివరాలతో నివేదికలు పంపాల్సిందిగా బలూచిస్తాన్ చీఫ్ సెక్రటరీని, రాష్ట్ర పోలీసు చీఫ్‌ను ఆదేశించింది. బలూచిస్తాన్ తాత్కాలిక ముఖ్యమంత్రి మీర్ అలీ కూడా నివేదికను కోరారు. బాధ్యులైన వారిని తక్షణమే అరెస్టు చేయాల్సిందిగా ఆదేశించారు. శాంతియుతంగా జరిగే ఎన్నికల ప్రక్రియను అడ్డుకునేందుకే ఈ దాడులని ముఖ్యమంత్రి విమర్శించారు.

పాక్‌లో పేలుళ్ళు, పెరుగుతున్న హింసపై అమ్నెస్టీ ఇంటర్నేషనల్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఎన్నికల ముందు హింస, ఎంపిక చేసిన సమావేశాలు, ఆందోళనలపై నిషేధాలు, వేధింపులు, ఏకపక్షంగా అరెస్టులు, నిర్బంధాలు, మీడియాపై ఆంక్షలు, ఇంటర్‌నెట్, సామాజిక మాధ్యమాలకు అవాంతరాలు ఇవన్నీ చూస్తుంటే ఎన్నికలు సాఫీగా సాగుతాయన్న నమ్మకం కుదరడం లేదని ఒక ప్రకటనలో ఆందోళన వెలిబుచ్చింది.

భారత నాస్తిక సమాజం వ్యవస్థాపకులు డాక్టర్ జయగోపాల్ కన్నుమూత

ప్రజాశక్తి- కలెక్టరేట్ (విశాఖపట్నం)

భారత నాస్తిక సమాజం వ్యవస్థాపకులు, అంతర్జాతీయ మానవ హక్కుల నేత, సాంస్కృతిక ఉద్యమకారుడు డాక్టర్ జయగోపాల్ (82) కన్నుమూశారు. గత కొంతకాలంగా అస్వస్థతతో ఉన్న ఆయన బుధవారం సాయంత్రం విశాఖ ఆరిలోవలోని తన ఇంట్లో తుది శ్వాస విడిచారు. డాక్టర్ జయగోపాల్‌కు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన భార్య కోవిడ్ సమయంలో మృతి చెందారు. డాక్టర్ జయగోపాల్ భౌతికకాయాన్ని గురువారం ఉదయం 11 గంటలకు ఆరిలోవలోని ఇంటి నుంచి ఊరేగింపుగా ఆంధ్రా మెడికల్ కాలేజీకి తీసుకెళ్లి అప్పగించనున్నట్లు భారత నాస్తిక సమాజం రాష్ట్ర కన్వీనర్ టి.శ్రీరామ్మూర్తి తెలిపారు. ఆయన మృతి నాస్తిక ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆధునిక ఆంధ్ర పెరియార్‌గా గుర్తింపు పొందిన డాక్టర్ జయగోపాల్ 1972 ఫిబ్రవరి 13న భారత నాస్తిక సమాజాన్ని స్థాపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాకుండా ఎనిమిది రాష్ట్రాల్లో నాస్తిక ఉద్యమ వ్యాప్తికి కృషి చేశారు. అంతర్జాతీయ స్థాయిలో మానవ హక్కుల కార్యకర్తలకు అండగా నిలిచి వారికి మద్దతుగా పోరాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కుల, మత, మూఢ విశ్వాసాల వ్యతిరేకంగా, మూఢ నమ్మకాల నిర్మూలనకు కృషి చేశారు. దళితులపై దాడులకు వ్యతిరేకంగా 52 సంవత్సరాలుగా ఎన్నో ఉద్యమాలు నిర్మించారు. సాంస్కృతిక ఉద్యమాల నిర్మాణం ద్వారా సమాజ మార్పు కోసం జీవిత కాలం పాటుపడ్డారు. భౌతికవాద భావజాలాన్ని వ్యాప్తి చేయడానికి ఎన్నో రచనలు చేశారు. అంతర్జాతీయ బ్రేవ్ మైండ్ అవార్డు అందుకున్నారు.

ఇతరులకు కూడా అవకాశం ఇవ్వండి

- రిజర్వేషన్ లబ్ధిదారులకు సుప్రీం సూచన

న్యూఢిల్లీ : కులం ఆధారిత రిజర్వేషన్ నుండి ప్రయోజనం పొందిన వారు తమలో వెనుకబడిన మరింత మందికి అవకాశం కల్పించాలని సుప్రీంకోర్టు సూచించింది. రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీలు, ఎస్టీల ఉప వర్గీకరణను చేపట్టవచ్చా అనే అంశంపై దాఖలైన కేసును ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం విచారిస్తోంది. పంజాబ్ ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాలకు 25% రిజర్వేషన్లు కల్పిస్తోంది. ఎస్సీలను రెండు కేటగిరీలుగా వర్గీకరిస్తూ ఆ ప్రభుత్వం 1975లో నోటిఫికేషన్ జారీ చేసింది. దీనిపై దాఖలైన కేసును సుప్రీంకోర్టు ప్రస్తుతం విచారిస్తోంది. 'వెనుకబడిన వారిలో ఇప్పటికీ వెనుకబడిన వారు ఉంటే వారికి రిజర్వేషన్లు కల్పిద్దాం. మీరు రిజర్వేషన్ పొంది ఉంటే ఆ ప్రయోజనం నుండి వైదొలగవచ్చు. ఈ విషయంలో ఎందుకు మినహాయింపు ఇవ్వకూడదు?' అని న్యాయమూర్తి విక్రమ్ నాథ్ ప్రశ్నించారు. దీనిపై పంజాబ్ అడ్వకేట్ జనరల్ గుర్మిందర్ సింగ్ స్పందిస్తూ ఉప వర్గీకరణ లక్ష్యం అదేనని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు చెందిన సివిల్ సర్వీస్ అధికారుల పిల్లలకు రిజర్వేషన్లు కొనసాగించవచ్చా అని జస్టిస్ బీఎస్ గవాయ్ కూడా ప్రశ్నించారు. దీనిపై సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ మాట్లాడుతూ అలాంటి వారిని క్రీమీలేయర్‌గా వర్గీకరించవచ్చునని, వారిని రిజర్వేషన్ల నుండి మినహాయించాలని సూచించారు.

సెనెగల్ అధ్యక్ష ఎన్నికల వాయిదాపై పెల్లుబికిన ఆగ్రహం

దకర్ : సెనెగల్ అధ్యక్ష ఎన్నికలను ఈ ఏడాది డిసెంబరు 15కి వాయిదా వేస్తూ సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత నేషనల్ అసెంబ్లీ డిప్యూటీలు ఓటు వేయడంపై ఆ దేశంలో ఆగ్రహావేశాలు పెల్లుబికాయి. ఇది రాజ్యాంగ కుట్ర అంటూ పౌర సమాజం, రాజకీయ సంస్థలు తీవ్రంగా నిరసించాయి. సోమవారం పార్లమెంట్ సమావేశమైనపుడు, అధ్యక్షుడు మాకీ సాల్ నియంత అంటూ ఆందోళనకారులు పార్లమెంట్ వెలుపల నినాదాలు చేశారు. షెడ్యూల్ ప్రకారమే ఎన్నిక జరపాలంటూ డిమాండ్ చేశారు. దాంతో నిరసనకారులపై బాష్పవాయు గోళాలతో పోలీసులు విరుచుకుపడ్డారు. రాజధానిలోని పలు ప్రాంతాల్లో ఇంటర్‌నెట్ సేవలు నిలిపివేశారు. శాంతియుతమైన, ప్రజాస్వామిక దేశమైన సెనెగల్‌లో ఈ అధ్యక్షుడు తమకు న్యాయం, స్వేచ్ఛ ఇవ్వడం లేదని ఆందోళనకారుడు వ్యాఖ్యానించారు. అధ్యక్ష ఎన్నికను కేవలం రాజ్యాంగ మండలి మాత్రమే వాయిదా వేయగలదని పేర్కొన్నారు. అలా వాయిదా వేయడంపై కూడా అనేక నియంత్రణలు వున్నాయి. అటువంటి కీలకమైన విషయంలో చర్యలు తీసుకున్న తీరు పూర్తి రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. ఇది రాజ్యాంగ కుట్ర కిందకే వస్తుందని తెలిపారు. నేషనల్ అసెంబ్లీ నుండి ప్రతిపక్షాల డిప్యూటీలను పోలీసులు బలవంతంగా తొలగించిన తర్వాత ఓటింగ్ జరిగింది. అధ్యక్ష ఎన్నికను వాయిదా వేయడానికి అనుకూలంగా 105 మంది ఎంపీలు ఓటు వేయగా, ఒక్కరు మాత్రమే వ్యతిరేకించారు. ఇక తన వారసుడిని ఎంపిక చేసుకునే వరకు ప్రస్తుత అధ్యక్షులు మాకీ సాల్ అధికారంలో కొనసాగుతారు. వాస్తవానికి ఏప్రిల్ 2తో ఆయన పదవీకాలం ముగియనుంది. తొలుత ఫిబ్రవరి 25న జరగాల్సిన ఈ ఎన్నికను నిరవధికంగా నిలుపు చేస్తున్నట్లు ఫిబ్రవరి 3న ప్రకటించారు. తిరిగి 5వ తేదీన పార్లమెంట్ నుండి ప్రతిపక్ష సభ్యులను బలవంతంగా తొలగించిన తర్వాత డిసెంబరు 15కి ఎన్నికలను వాయిదా వేస్తూ పార్లమెంట్ ఓటు వేసింది.

16న గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

- ఎస్‌కెఎం, సిఐటియు పిలుపునకు వెల్లువెత్తిన మద్దతు

న్యూఢిల్లీ : కార్పొరేట్ల లాభాలను పెంచేలా, నిరుద్యోగం పెరిగేలా, పేదల జీవనోపాధులు లాక్కునేలా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజలందరూ ఐక్యంగా ముందుకు వచ్చి పోరాడాలని కార్మికులు, రైతులు, విద్యార్థులు, యువత, మహిళ, వ్యవసాయ కార్మికులు, సాంస్కృతిక కార్యకర్తలు, మేధావులు, సామాజిక ఉద్యమాలకు చెందిన వివిధ వేదికలు సంయుక్తంగా విజ్ఞప్తి చేశాయి. సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల సంయుక్త వేదిక కలిసి పిలుపిచ్చిన మేరకు ఈనెల 16న దేశవ్యాప్తంగా జరగనున్న పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్‌కు మద్దతుగా ఆ వేదికలు ఈ విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు ఒక ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు. ఉపాధిని సృష్టించే కార్యక్రమాలు చేపట్టాలని, ప్రస్తుతమున్న ఖాళీలను భర్తీ చేయాలని, ధరల పెరుగుదలను అరికట్టాలని, హామీ ఇచ్చిన కనీస మద్దతు ధర ఇవ్వాలని, వ్యవసాయ ఉపకరణాల వ్యయాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. మతోన్మాద పోకడలను కట్టిపెట్టాలని, ప్రజాతంత్ర హక్కులపై దాడిని ప్రతిఘటించాలని, భారత రిపబ్లిక్ లౌకిక, ప్రజాస్వామ్య స్వభావాన్ని పరిరక్షించాలని వారు కోరారు. ఆర్‌ఎస్‌ఎస్‌కు అనుబంధ సంఘాలు మినహా మిగిలిన అన్ని సంఘాలు, వేదికలు ఈ ఉద్యమంతో చేతులు కలుపుతున్నాయి. బిజెపి ప్రభుత్వ కార్పొరేట్, మతోన్మాద విధానాలపై ఉద్యమించాలని పిలుపిస్తున్నాయి. పాలక పక్షం తన ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడేవరకు ఈ పోరు కొనసాగుతుందని స్పష్టం చేశాయి.

శరద్‌పవార్ గ్రూపునకు కొత్తపేరు

ఢిల్లీలో బుధవారం నిర్వహించిన 'యువత మీ వెంటే' కార్యక్రమంలో శరద్‌పవార్

న్యూఢిల్లీ : శరద్‌పవార్ నేతృత్వంలోని గ్రూపునకు పార్టీ పేరుగా 'నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ-శరద్‌చంద్ర పవార్' ను ఎన్నికల కమిషన్ బుధవారం కేటాయించింది. గతేడాది జులైలో మెజారిటీ ఎన్‌సిపి ఎంఎల్‌ఎలతో మహారాష్ట్ర అసెంబ్లీ నుండి వాకౌట్ చేసిన అజిత్ పవార్ నేతృత్వంలోని గ్రూపునకు మంగళవారం ఎన్‌సిపి పేరును, గడియారం గుర్తును ఇచ్చిన ఎన్నికల కమిషన్ బుధవారం పై ఉత్తర్వులు జారీ చేసింది. మహారాష్ట్రలో త్వరలో రాజ్యసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మూడు పేర్లు సూచిస్తే ఒక పేరును కేటాయిస్తామని శరద్ పవార్ గ్రూపును కమిషన్ కోరింది. దాంతో శరద్ పవార్ గ్రూపు - ఎన్‌సిపి శరద్‌చంద్ర పవార్, ఎన్‌సిపి శరద్‌రావు పవార్, ఎన్‌సిపి శరద్ పవార్' లను సూచించింది. మర్రి చెట్టును ఎన్నికల గుర్తుగా ఇవ్వాలని ఈ గ్రూపు కోరింది. మొదటి ప్రాధాన్యత అయిన ఎన్‌సిపి శరద్‌చంద్ర పవార్‌ను కేటాయిస్తున్నట్లు కమిషన్ తెలియచేసింది.

అదానీ విద్యుత్ కోసం అధిక ధర

- గుజరాత్ ప్రభుత్వంపై కాంగ్రెస్ మండిపాటు

అహ్మదాబాద్ : గుజరాత్‌లోని బీజేపీ ప్రభుత్వం అదానీ పవర్ లిమిటెడ్ (ఏపీఎల్) నుండి అధిక ధరకు విద్యుత్‌ను కొనుగోలు చేస్తోందని, అందుకోసం ఆ కంపెనీకి కోట్లాది రూపాయలు చెల్లిస్తోందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. వాస్తవ ధర కంటే ఇది మూడు రెట్లు అధికమని తెలిపింది. 2022, 2023లో ఏపీఎల్ నుండి కొనుగోలు చేసిన విద్యుత్‌పై తొమ్మిది మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు శాసనసభ బడ్జెట్ సమావేశాలలో ప్రభుత్వాన్ని నిలదీశారు. దీనిపై ప్రభుత్వం వివరణ ఇస్తూ విద్యుత్ ఛార్జీలలో బొగ్గు కొనుగోలు ధర కూడా కలిపి ఉన్నదని తెలిపింది. 2022 ఫిబ్రవరిలో ప్రభుత్వం చేసిన తీర్మానం ప్రకారం విద్యుత్ రేట్లలో బొగ్గు కొనుగోలు ఖర్చును కలపాల్సి ఉందని వివరించింది.

విద్యుత్ ఛార్జీలపై సీఎల్పీ నేత అమిత్ చావ్డా మాట్లాడుతూ అదానీ గురించి తాము ఆలోచించడం లేదని, పన్ను చెల్లింపుదారుల సొమ్ము దోపిడీకి గురవడమే తమను ఆందోళనకు గురిచేస్తోందని అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కారు అంటే లాభాలు రెట్టింపు చేసుకోవడం కాదని చురక వేశారు. గత రెండు సంవత్సరాలలో విద్యుత్ కొనుగోలు కోసం రూ.8,265 కోట్లు ఖర్చు చేశారని, ఇది పాతిక సంవత్సరాల ఒప్పందం అయినందున రాబోయే సంవత్సరాలలోనూ ఈ భారం తప్పదని చెప్పారు.

యుసిసి బిల్లుకు ఉత్తరాఖండ్ ఆమోదం

డెహ్రాడూన్ / జైపూర్ : ఉమ్మడి పౌర స్మృతి (యుసిసి) బిల్లును ఉత్తరాఖండ్ అసెంబ్లీ బుధవారం ఆమోదించింది. ఈ బిల్లును మంగళవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. బుధవారం ఈ బిల్లును మూజువాణి ఓటుతో ఆమోదించారు. అయితే బుధవారం ముందుగా ఈ బిల్లును సెలెక్ట్ కమిటికి పంపాలని ప్రతిపక్షాలు పంపాలని డిమాండ్ చేశాయి. బిల్లు ఆమోదానికి ముందు సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని ప్రతిపక్ష సభ్యులు కోరారు. అయితే ప్రతిపక్షాల డిమాండ్‌ను పెడ చెవిన పెట్టిన బిజెపి సంఖ్యాబలం చూసుకొని ఏకపక్షంగా ఆమోదింపజేసుకుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి మాట్లాడుతూ 2022 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని నెరవేర్చామని తెలిపారు.

రాజస్థాన్‌లోనూ యుసిసి : మంత్రి కన్హయ్య

ఉమ్మడి పౌర స్మృతి (యుసిసి) బిల్లును ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఆమోదించిన నేపథ్యంలో రాజస్థాన్ మంత్రి కన్హయ్య లాల్ చౌదరి కీలక వ్యాఖ్యలు చేశారు. రాజస్థాన్‌లోనూ యుసిసిని త్వరలోనే అమలు చేస్తామని తెలిపారు. తదుపరి శాసనసభ సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టాలని భావిస్తున్నట్టు వ్యాఖ్యానించారు. ఉత్తరాఖండ్ తర్వాత యుసిసి తీసుకొచ్చిన రెండో రాష్ట్రంగా రాజస్థాన్ ఉంటుందని, ముఖ్యమంత్రి దీనికి అనుకూలంగా ఉన్నారని కన్హయ్య వ్యాఖ్యానించారు. త్వరలోనే యుసిసిపై కార్యాచరణ మొదలు పెడతామని ఆయన తెలిపారు. కాబట్టి వచ్చే అసెంబ్లీ సెషల్ లేదా తదుపరి సెషన్‌లో ఇందుకు సంబంధించిన బిల్లును తీసుకొస్తామని పేర్కొన్నారు. మరోవైపు యుసిసి బిల్లును సరైన సమయంలో ప్రవేశపెడతామని ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య తెలిపారు.

మోడీ ద్రోహం

(మొదటి పేజీ తరువాయి)

వ్యతిరేకంగా మూడేళ్లుగా, అమరావతి రాజధాని కోసం నాలుగేళ్లుగా ఆందోళనలు జరుగుతున్నాయని, అయినా, కేంద్ర ప్రభుత్వం తీరు చెవిటివాడి ముందు శంఖం ఊదినట్లు ఉందని ఎద్దేవా చేశారు. ఏపి ప్రజల నెత్తిపై ప్రధాని మోడీ పెద్ద బండరాయితో కొట్టారని విమర్శించారు. ప్రధాని మోడీ ప్రత్యేక హోదా హామీ ఇవ్వలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు..

ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ పదేళ్లుగా ఆంధ్రప్రదేశ్ హక్కుల కోసం, ఆంధ్రుల ఆత్మ గౌరవం కోసం ఢిల్లీ గడ్డపై పోరాటం చేశామని అన్నారు. ఈ పోరాటం ఏ ఒక్కరి కోసమో చేయటం లేదని, రాష్ట్ర భావితరాల కోసం, యువత కోసం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఉద్యమానికి మొదటి నుంచి వామపక్షాలు అండగా ఉన్నాయని అన్నారు. మోడీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. ఏపికి కేంద్ర ప్రభుత్వం నమ్మక ద్రోహం చేసిందని విమర్శించారు. పన్నులు, పారిశ్రామిక ప్రోత్సాహకాలు, బుల్లెట్ ట్రైన్, పరిశ్రమలు వంటివన్నీ గుజరాత్ కే ఇస్తున్నారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ ఆకాంక్షలను నెరవేర్చని బిజెపితో పొత్తు పెట్టుకున్న వారిని చిత్తుగా ఓడిస్తామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి నిజాయితీ ఏమైనా మిగిలి ఉంటే, విశాఖ ఉక్కు, ప్రత్యేక హోదా ఉద్యమంలో పాల్గొనాలని అన్నారు. ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయనం అనేవారు ఆంధ్రా ద్రోహులని అన్నారు. ధర్మ పోరాటం చేసిన చంద్రబాబు అధర్మం వైపు ఉండొద్దని అన్నారు.

సిబిఐ మాజీ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, రామరాజ్యం గురించి చెప్పే బిజెపి ప్రజాస్వామ్య దేవాలయమైన పార్లమెంట్ ఇచ్చిన హామీని తుంగలో తొక్కిందని విమర్శించారు. ఏ రాష్ట్రానికీ ప్రత్యేక హోదా ఇవ్వొద్దని 14 ఆర్థిక సంఘం ఎక్కడా చెప్పలేదని 15వ ఆర్థిక సంఘం ఛైర్మన్ ఎన్.కె సింగ్ రాసిన పుస్తకంలో తెలిపారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె. ప్రసన్న, ఎ. అశోక్, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రాము, ఉపాధ్యక్షులు జయచంద్ర, శివకుమార్, ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి నేత ప్రొఫెసర్ సదాశివ రెడ్డి, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కన్వీనర్లు జె.అయోధ్యరాము, డి.ఆదినారాయణ, ఆప్ ఆంధ్రప్రదేశ్ ఇన్ చార్జ్ ముని నాయక్, టిడిపి ఎంపి కనకమేడల రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మీ కోసం

క్యాలీఫ్లవర్ ఉడికిన తర్వాత కూడా తెల్లగా ఉండాలంటే దానిలో రెండు స్పూన్ల పాలు కలపాలి.

జీవన సౌరభం

అవకాశాల కోసం ఎదురుచూస్తూ ఉండడం జీవిత లక్ష్యం కాదు. అవకాశాలను కల్పించుకోవడమే కర్తవ్యం.

బాల్యం

అమ్మ చేతి ముద్దలు తింటూ
జాబిలమ్మ పాటలు వింటూ
చిలుక పలుకులు నేర్చేదే బాల్యం

నాన్న చిటికెన వేలు పట్టుకుని
బుడి బుడి నడకలు నేర్చుకునే
నడవడికకు నాందీ ప్రస్థానం బాల్యం

అమ్మమ్మ కమ్మని కథలు వింటూ
బంధాలకు గట్టి పునాదులు వేస్తూ
భారత పౌరునిగా తీర్చిదిద్దేది బాల్యం

తాతయ్య అనుభవాలను కంటూ
బాధ్యతలను పరిచయం చేస్తూనే
ఉన్నత విలువలను నేర్పేది బాల్యం

– కయ్యూరు బాలసుబ్రమణ్యం,
77802 77240.



తేడాలు గుర్తించండి

పిల్లలూ, ఇక్కడ ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు బొమ్మల్లో మూడు తేడాలు ఉన్నాయి. గుర్తించండి చూద్దాం.

నేను గీసిన బొమ్మ

వై. రేవతి,
7వ తరగతి,
రాయిలాపూర్,
మెదక్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

మార్పు కోసం.. వేల కిలోమీటర్ల ప్రయాణం

మానవ శరీరంలో జరిగే జీవక్రియలన్నింటిపై చాలామందికి విస్తృత అవగాహన ఉంటుంది. రుతుక్రమం విషయంలో మాత్రం అది లోపిస్తుంది. అందుకే ఎన్నో స్వచ్ఛంద సంస్థలు, మరెంతోమంది వ్యక్తులు ఈ అంశంపై ప్రత్యక్షంగా లేక పరోక్షంగా అవగాహన కల్పిస్తుంటారు. అటువంటి వారిలో ఒకరే అద్వైతిషా బిర్లా. కుమార్ మంగళం, నీరజ్ బిర్లా కుమార్తెగా బిర్లా కుటుంబ వారసురాలిగా ఆమె ఎంతోమందికి సుపరిచితురాలే. ఉన్నత విద్యావంతురాలైన అద్వైతి, తాతముత్తాతల నుండి వారసత్వంగా వచ్చిన ఆదిత్యా బిర్లా ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. అందులో భాగంగా 2021 నుండి రుతుక్రమ ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు.

రుతుక్రమం విషయంలో నెలకొన్న అపోహలు, నిషేధాలు, మూసపద్ధతులపై అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యంగా సాగుతున్న ఈ కార్యక్రమం 'ఉజాస్' పేరుతో జరుగుతోంది. ఇప్పటివరకు 2,05,463 లబ్ధిదారులను ఈ 'ఉజాస్' కలిసింది. 25,75,348 శానిటరీ ప్యాడ్లను పంపిణీచేసింది. మహారాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 117 ప్రాంతాలను కలియతిరిగింది. వ్యాను సాయంతో ముందుకు కదులుతోన్న 'ఉజాస్' పర్యటనలో రుతుక్రమంపై ఎన్నో విషయాలు వెలుగుచూస్తున్నాయి.

కొత్త సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా ఈ నెలలో

దేశవ్యాప్తంగా చుట్టిరావాలని 'ఉజాస్' సిద్ధమైంది. మొత్తం 25 రాష్ట్రాలు, 106 నగరాల్లో ప్రయాణించాలని లక్ష్యం పెట్టుకుంది. అంటే రోడ్డు మార్గం గుండా 10 వేల కిలోమీటర్లు ప్రయాణించాలి. 'మా 'ఉజాస్' రుతుక్రమ ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన పెంచుతుంది. ప్రతి అమ్మాయికి దీనిపై సమగ్ర సమాచారం చేరవేయడమే మా లక్ష్యం. పీరియడ్‌లో ఉండడం లోపం కాదని ప్రతి బాలికకు అర్థమయ్యేలా చేస్తాం. ఈ అంశంపై పెద్ద ఎత్తున చర్చలు జరుపుతాం. ఇప్పటికీ రుతుక్రమంలో ఉన్నామని చెప్పడానికి చాలా మంది ఇష్టపడరు. మా ఉజాస్ దానిపైనే పనిచేస్తోంది. రుతు ఆరోగ్యం పై స్పష్టమైన సమాచారాన్ని అందిస్తోంది' అని చెబుతున్నారు అద్వైతిషా.

'చాలామంది అమ్మాయిలకు తమ మొదటి పీరియడ్ వచ్చేవరకు రుతుస్రావం అంటే తెలియదు. అందుకే తొలి పీరియడ్ వారికి భయానక అనుభవాన్ని తెస్తోంది. చాలా మంది ఇళ్లల్లో ఈ రకమైన ప్రశ్నలని అస్సలు అడగనీయరు. పాఠశాలల్లో అవగాహనా కార్యక్రమాలు చేసినా ఇళ్లల్లో చర్చించేందుకు ఇష్టపడరు. ఇది మా ప్రయాణంలో తెలుసుకున్న లోతైన అంశం' అని ఆమె అంటున్నారు.

'దేశంలోని వివిధ ప్రాంతాల్లోని స్వచ్ఛంద సంస్థలతో కలసి మా ఉజాస్ ముందుకు వెళుతోంది. ఆయా ప్రాంతాలకు చేరుకోగానే మేము మొదట శానిటరీ ప్యాడ్లను పంపిణీచేస్తాం. ఆ తరువాత అక్కడ రుతుక్రమం అవగాహనా సర్వే చేస్తాం.

మహారాష్ట్రలోని ముంబయి, రాయ్‌గఢ్, గోవాలోని అరంబాల్, పెర్నమ్, కౌరిమ్, కర్నాటకలోని బెంగళూరు, దేవనగిరి, హాస్‌పేట, కేరళలోని కోజికోడ్, వయనాడ్‌లకు 'ఉజాస్' ప్రయాణించింది.

ఈ ప్రయాణంలో మేము పాఠశాల విద్యార్థినులపై సర్వే చేశాం. 5,7 తరగతి విద్యార్థులతో మాట్లాడినప్పుడు 28 శాతం అమ్మాయిలకే పీరియడ్స్‌పై అవగాహన ఉంది. 39 శాతం అమ్మాయిలకు మాత్రం ఇది నెల నెలా వచ్చే పీరియడ్ సైకిల్ అని అర్థమైంది.

ఇంకో 36 శాతం మంది బాలికలు ఇది సహజ ప్రక్రియ అని అంగీకరించారు. అయితే వీరందరిలో 89 శాతం బాలికలు/అమ్మాయిలు మాత్రం ఇది అపవిత్రమైనదిగా భావిస్తున్నారు. ఈ ధోరణి 8వ తరగతి అమ్మాయిలకు వచ్చేసరికి కొంచెం భిన్నంగా ఉంది. 85 శాతం అమ్మాయిలు దీన్ని సహజప్రక్రియ అని భావిస్తున్నారు. 93 శాతం మంది బాలికలకు ఇది నెలకోసారి జరిగే ప్రక్రియ అని అర్థమైంది. 45 శాతం మంది మాత్రమే ఇది అపవిత్రమైనదిగా భావిస్తున్నారు' అని సర్వే వివరాలను ఆమె చెప్పారు.

'ఉజాస్' మా ప్రాంతానికి రావడం వల్ల పీరియడ్స్‌పై అవగాహన పెంచుకున్నాను. నా స్నేహితులతో, బంధువులతో దీని గురించి మాట్లాడగలుగుతున్నాను. నాకు మొదటి పీరియడ్ వచ్చినప్పుడు 'ఇది ఆడపిల్లలందరికీ వస్తుంది. ఆ రోజుల్లో ఉన్నప్పుడు వంటగదిలోకి రాకూడదని అమ్మ చెప్పింది. నాకు ఇంకా ఎన్నో అనుమానాలు ఉన్నాయి. కానీ అమ్మ వివరించలేదు. 'ఉజాస్' వచ్చిన తరువాత ఇచ్చిన సమాచారం ప్రకారం నా సందేహాలన్నీ నివృత్తి అయ్యాయి' అని పదో తరగతి చదువుతున్న ఓ బాలిక వివరించింది.

'మేము ఇంకా ప్రారంభ రోజుల్లోనే ఉన్నాం. మా ప్రయత్నం ఇంతకుమించినది. ఉచిత శానిటరీ ప్యాడ్లను పంపిణీ చేయడంలో స్థానిక మహిళలను భాగస్వామ్యం చేస్తున్నాం. ప్యాడ్ల ఉత్పత్తిలో మహిళలు శిక్షణ పొందారు. ఇది వారి జీవనోపాధికి కూడా ఉపయోగపడడం సంతోషంగా ఉంటోంది' అంటున్నారు అద్వైతిషా. రుతుక్రమం చుట్టూ ఉన్న అపోహలు పోవాలంటే ఇలాంటి అవగాహన కార్యక్రమాలు మరిన్ని రావాలి.



మొబైల్ పక్కన పెట్టుకొని నిద్రపోతున్నారా!

సెల్ ఫోన్ ఎక్కువగా వాడటం వలన శారీరక, మానసిక సమస్యలు పెరుగుతాయని అందరికీ తెలుసు. అయినా ఉపయోగించకుండా ఉండలేకపోతున్నాం. కొంతమందైతే నిద్రపోయేటప్పుడు కూడా పక్కనే పెట్టుకుంటారు. దీనివల్ల శారీరకంగా మెడ నొప్పి, తలనొప్పి, ఊబకాయం, వినికిడి లోపం మొదలైనవి వస్తాయని ఎంతమందికి తెలుసు? ఇక మానసికంగానైతే నిద్ర లేమి, ఆందోళన, దిగులు, పిల్లల్లో మాట/భాష లోపాలు, ఏకాగ్రత కుదరకపోవడం, పని వాయిదా, అలసట ఇంకా చాలా దుష్ఫలితాలు ఉన్నాయి. ఇలా ఎందుకు జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

నిద్రకు భంగం : సెల్ ఫోన్‌లు విడుదల చేసే నీలి కాంతి నిద్రను నియంత్రించడంలో సహాయపడే మెలటోనిన్ అనే హార్మోన్ ఉత్పత్తిని తగ్గిస్తుంది. నిద్రపోయే ముందు సెల్‌ఫోన్‌ని ఉపయోగించడం లేదా నిద్రపోతున్నప్పుడు పక్కన పెట్టుకోవడం వల్ల ప్రశాంతమైన నిద్ర కరువవుతుంది.

రేడియేషన్ ఎక్స్‌పోజర్ : సెల్ ఫోన్‌లు రేడియో ఫ్రీక్వెన్సీ రేడియేషన్‌ను విడుదల చేస్తాయి. ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ వర్గీకరించిన క్యాన్సర్ కారకం. ఈ రేడియేషన్‌కు దీర్ఘకాలికంగా గురికావడం వల్ల ఆరోగ్యం తీవ్రంగా ప్రభావితమౌతుంది. దీనిపై అధ్యయనాలు కూడా జరుగుతున్నాయి.

పరధ్యానం : నిద్రపోయేటప్పుడు సెల్ ఫోన్‌ను పక్కన పెట్టుకోవడం వల్ల పరధ్యానం ఎక్కువవుతుంది. నిద్ర సరిగ్గా పట్టకపోవడం వల్ల పగటిపూట అలసటగా కూడా ఉంటుంది.

భద్రతా సమస్యలు : ఛార్జింగ్‌లో ఉన్నప్పుడు సెల్‌ఫోన్‌లు పేలిన సందర్భాలు చాలా ఉన్నాయి. చాలామంది మంచం పక్కనే ఫోన్ చార్జింగ్ పెట్టి నిద్రపోతుంటారు. ఇది చాలా ప్రమాదం.

కంటి చూపు సమస్య : రాత్రి పూట లైట్స్ లేకుండా కానీ డిమ్ లైట్‌లో కానీ సెల్ ఫోన్ చూడటం వల్ల కంటిచూపు బాగా దెబ్బతింటుంది. ఫోన్ నుండి వెలువడే నీలం రంగు కిరణాల వల్ల నిద్రతో పాటు చూపు కూడా దెబ్బతింటుంది.

ఏం చేయాలి?

ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా ఈ అలవాటును మానుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. నిద్రపోవడానికి ఓ గంట ముందు ఫోన్ వాడకం ఆపేయాలి. అలా చేయకపోతే స్లీప్ సైకిల్ మొత్తం డిస్టర్బ్ అవుతుందని హెచ్చరిస్తున్నారు.

అలాగే ఫోను చూసేటప్పుడు సరైన భంగిమలో కూర్చొని చూడకపోతే మెడ నొప్పులు, నడుము నొప్పులు వంటివి వస్తాయి. ఇక మన ఫోన్ రేడియేషన్ ప్రభావానికి ఎంత గురైందో తెలుసుకోవాలంటే *#07# డయల్ చేసి తెలుసుకోవచ్చు. 1.6 w/kg పరిమితిని మించి రేడియేషన్ ప్రభావం ఉంటే, ప్రమాదం ఎక్కువగా ఉన్నట్లే. కాబట్టి ఫోన్ వినియోగదారులందరూ ఎప్పుడూ అప్రమత్తతతో ఉండాలి.

జూనియర్స్ అదుర్స్

- ఐసిసి అండర్-19 ప్రపంచకప్‌లో ఎదురులేని టీమిండియా
- రికార్డుస్థాయిలో 9వ సారి ఫైనల్

దక్షిణాఫ్రికా వేదికగా జరుగుతున్న ఐసిసి (అండర్-19) ప్రపంచకప్‌లో భారత యువజట్టుకు తిరుగులేదు. లీగ్‌లో బంగ్లాదేశ్‌పై మినహా ఐర్లాండ్, అమెరికాలపై 200కు పైచిలుకు పరుగుల తేడాతో టీమిండియా ఘన విజయం సాధించింది. స్టేజ్-2 సూపర్-6 పోటీల్లో న్యూజిలాండ్‌పై ఏకంగా 214పరుగుల తేడాతో నెగ్గిన టీమిండియా.. నేపాల్‌పై 132పరుగుల తేడాతో గెలిచి సెమీస్‌కు చేరింది. ఈ క్రమంలో సెమీస్‌లోనూ ఆతిథ్య దక్షిణాఫ్రికాను చిత్తుచేసి సునాయాసంగా ఫైనల్‌కు చేరుతుందనే అభిమానుల అంచనాలు తొలుత తలక్రిందులయ్యాయి. సెమీస్ మినహా మినహా మిగిలిన అన్ని మ్యాచుల్లోనూ తొలిగా బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా భారీస్కోర్లను నమోదు చేసింది. కానీ దక్షిణాఫ్రికాపై టాస్ గెలిచి లక్ష్యాన్ని ఛేదించేందుకు ఉపక్రమించింది. కెప్టెన్ ప్రణాళిక సఫలం కావడంతో ఆతిథ్య దక్షిణాఫ్రికాను సెమీస్‌లో 245పరుగులకే కట్టడి చేసింది. కానీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో 32పరుగులకే టాప్ ఆర్డర్ నాలుగు వికెట్లు కోల్పోవడంతో అభిమానులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఈ క్రమంలో గెలుపు ఆశలు వదులుకున్న అభిమానుల అంచనాలను తలక్రిందులు చేస్తూ కెప్టెన్ ఉదయ సహారన్, సచిన్ ధాస్ స్ఫూర్తిదాయక ఇన్నింగ్స్ ఆడారు. వీరిద్దరూ 5వ వికెట్‌కు ఏకంగా 171పరుగులు జతచేసి గెలుపుకు లక్ష్యాన్ని చేరువ చేయగా.. మిగతా పని లోయర్ ఆర్డర్ బ్యాటర్స్ పూర్తిచేశారు. దీంతో భారత యువజట్టు సీనియర్స్‌ను మించి అత్యధికంగా 9వ సారి టైటిల్ చేజిక్కించుకొనేందుకు మెట్టు దూరంలో నిలిచింది. సీనియర్స్ విభాగంలో భారతజట్టు 1983, 2011లలో టైటిళ్లను సాధించి.. 200, 2024లలో రన్నరప్‌తో సరిపుచ్చుకుంది.

ఐసిసి(అండర్-19) ప్రపంచకప్ సెమీఫైనల్-2
ఆస్ట్రేలియా(అండర్-19) × పాకిస్తాన్(అండర్-19)
(మధ్యాహ్నం 1.30గం॥లకు)

ఐదు టైటిళ్లతో అగ్రస్థానం..

1988నుంచి ఇప్పటివరకు 15సార్లు అండర్-19 ప్రపంచకప్ టోర్నమెంట్‌లు జరగ్గా... ఇందులో భారత యువ జట్టు ఏకంగా ఐదుసార్లు టైటిల్‌ను ముద్దాడింది. సీనియర్స్ విభాగంలో ఆస్ట్రేలియా జట్టు ఆరుసార్లు వన్డే ప్రపంచకప్‌ను నెగ్గితే.. జూనియర్స్ విభాగంలో ఆస్ట్రేలియాను వెనక్కి నెట్టి భారత యువజట్టు ఐదుసార్లు టైటిళ్లను సాధించడం గర్వించదగ్గ విషయమే. ఈ టైటిల్‌ను ఆసీస్ జట్టు కేవలం మూడుసార్లు మాత్రమే సాధించగలిగింది. ఇక ఇంగ్లండ్ యువ జట్టు ఒక్కసారే ఈ టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఈ టోర్నమెంట్‌లో ఆసియా ఖండ జట్లదే పైచేయి. మొత్తం 15 టోర్నమెంట్‌లలో భారత్(5), పాకిస్తాన్(2), బంగ్లాదేశ్(1) కైవసం చేసుకున్నాయి. అలాగే భారత యువజట్టు(3), పాకిస్తాన్(2), శ్రీలంక(1) రన్నరప్‌గా నిలిచాయి. అంటే ఈ టోర్నమెంట్ చరిత్రలో ఒక్కసారి మినహా.. ప్రతి పర్యాయం ఆసియాఖండ జట్లలో ఒకటి ఫైనల్‌కు చేరడం పరిపాటిగా మారింది. అంటే ఐసిసి అండర్-19 వన్డే ప్రపంచకప్‌లో ఆసియా ఖండ జట్లదే హవా!

– ప్రజాశక్తి స్పోర్ట్స్‌డెస్క్

ఐసిసి(అండర్-19) వన్డే ప్రపంచకప్

ఏడాది	ఆతిథ్యం	విజేత	రన్నరప్
1988	ఆస్ట్రేలియా	ఆస్ట్రేలియా	పాకిస్తాన్
1998	దక్షిణాఫ్రికా	ఇంగ్లండ్	న్యూజిలాండ్
2000	శ్రీలంక	ఇండియా	శ్రీలంక
2002	న్యూజిలాండ్	ఆస్ట్రేలియా	దక్షిణాఫ్రికా
2004	బంగ్లాదేశ్	పాకిస్తాన్	వెస్టిండీస్
2006	శ్రీలంక	పాకిస్తాన్	ఇండియా
2008	మలేషియా	ఇండియా	దక్షిణాఫ్రికా
2010	న్యూజిలాండ్	ఆస్ట్రేలియా	పాకిస్తాన్
2012	ఆస్ట్రేలియా	ఇండియా	ఆస్ట్రేలియా
2014	యుఏఇ	దక్షిణాఫ్రికా	పాకిస్తాన్
2016	బంగ్లాదేశ్	వెస్టిండీస్	ఇండియా
2018	న్యూజిలాండ్	ఇండియా	ఆస్ట్రేలియా
2020	దక్షిణాఫ్రికా	బంగ్లాదేశ్	ఇండియా
2022	వెస్టిండీస్	ఇండియా	ఇంగ్లండ్

బుమ్రాకు అగ్రస్థానం

ఐసిసి టెస్ట్ ర్యాంకింగ్స్ విడుదల

దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్‌మండలి (ఐసిసి) తాజా టెస్ట్ బౌలర్ల ర్యాంకింగ్స్‌లో భారత పేస్ గుర్రం జస్ప్రీత్ బుమ్రా సత్తా చాటాడు. ఇంగ్లండ్‌తో జరిగిన రెండు టెస్టుల్లో అదరగొట్టిన బుమ్రా ర్యాంకింగ్స్‌లోనూ టాప్‌కు ఎగబాకాడు. వైజాగ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఏకంగా తొమ్మిది వికెట్లు తీసి ఇంగ్లండ్‌ను ఓడించడంలో కీలకపాత్ర పోషించాడు. దీంతో మూడు స్థానాలకు ఎగబాకిన బుమ్రా నంబర్ వన్ ర్యాంక్‌కు చేరాడు. టెస్టు ర్యాంకుల్లో ఓ భారత పేసర్ అగ్రస్థానంలో నిలవడం ఇదే తొలిసారి కావడం విశేషం. బుమ్రా 881 పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా.. కగిసో రబాడ(851) రెండో స్థానంలో నిలిచాడు. ఇప్పటివరకు అగ్రస్థానంలో ఉన్న అశ్విన్ (841) రెండు ర్యాంకులు కిందికి దిగజారాడు. ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో ఒక మ్యాచ్ మాత్రమే ఆడిన రవీంద్ర జడేజా (746) రెండు స్థానాలు దిగజారి 9వ స్థానానికి పరిమితమయ్యాడు. ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ (828), జోష్ హేజిల్ వుడ్ (818) నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచారు. బ్యాటింగ్ విభాగంలో న్యూజిలాండ్ స్టార్ కేన్ విలియమ్సన్ (864) అగ్రస్థానంలో ఉన్నాడు. భారత్ నుంచి విరాట్ కోహ్లీ (760) మాత్రమే టాప్-10లో నిలిచాడు. విరాట్ 7వ స్థానంలో కొనసాగుతున్నాడు. ఆల్‌రౌండర్ల జాబితాలో తొలి రెండు స్థానాలు భారత ఆటగాళ్లవే. రవీంద్ర జడేజా (416), రవిచంద్రన్ అశ్విన్ (326) ముందు వరుసలో ఉన్నారు.

ఫైనల్‌కు సన్‌రైజర్స్

దక్షిణాఫ్రికా టి20 లీగ్

జొహన్నెస్‌బర్గ్: దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. కేప్‌టౌన్‌లో మంగళవారం జరిగిన క్వాలిఫయర్-1లో డర్బన్ సూపర్ జెయింట్స్‌పై ఏకంగా 51 పరుగుల తేడాతో విజయం సాధించింది. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌కు దిగిన న్‌రైజర్స్ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 157పరుగులు చేసింది. మలన్(63; 45బంతుల్లో 6ఫోర్లు, సిక్సర్)తో రాణించాడు. ఛేదనలో డర్బన్ సూపర్ జెయింట్స్ 19.3 ఓవర్లలో 106పరుగులకు ఆలౌటైంది. ఎలిమినేటర్ పోరులో పార్ల్ రాయల్స్, జొబర్గ్ సూపర్ కింగ్స్ బుధవారం తలపడనున్నాయి. ఈ మ్యాచ్ విజేత గురువారం జరుగబోయే క్వాలిఫయర్-2లో డర్బన్ జట్టును ఢీకొననుంది.

NASHA MUKT BHARAT ABHIYAAN
MINISTRY OF SOCIAL JUSTICE & EMPOWERMENT GOVERNMENT OF INDIA
ADDICTION TREATMENT FACILITY

నషా ముక్త్ భారత్
ఖుషాహాల్ భారత్

మాదకద్రవ్యాల దుర్వినియోగంపై ఖచ్చితమైన సమాచారాన్ని పంచుకోవడానికి మరియు మాదకద్రవ్యాల రహిత భారతదేశం యొక్క కలను నిజం చేయడానికి మనమందరం మన నిబద్ధతను పునరుద్ఘాటిద్దాం.
- నరేంద్ర మోదీ

దేశానికి 41 అడిక్షన్ ట్రిట్‌మెంట్ సౌకర్యాలు అంకితం

- వ్యసనం నుండి కోలుకోవడానికి చికిత్స కేంద్రం ఉచిత కౌన్సెలింగ్, మందులు మరియు సేవలను అందిస్తుంది
- చికిత్స కేంద్రంలో శిక్షణ పొందిన సిబ్బంది అందుబాటులో ఉన్నారు
- మెడికల్ చెకప్ ఆధారంగా చికిత్స కేంద్రంలోకి సులభంగా ప్రవేశం

గౌ॥ అతిథి సమక్షంలో
డా.వీరేంద్ర కుమార్
గౌరవనీయమైన సామాజిక న్యాయం& సాధికారత మంత్రి, భారత ప్రభుత్వం

గురువారం, 08 ఫిబ్రవరి, 2024 మ.12:00 గంటలకు
డా.అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్,
15 జనపథ్, న్యూ ఢిల్లీ వద్ద

CBC 38101/13/0069/2324

మీ సమీప కేంద్రం గురించిన సమాచారం కోసం QR కోడ్‌ని స్కాన్ చేయండి
12X7 టోల్ ఫ్రీ నేషనల్ డి-అడిక్షన్ హెల్ప్‌లైన్ 14446
మరింత తెలుసుకోవడానికి, లాగిన్ అవ్వండి https://nmba.dosje.gov.in/index.php
సోషల్ మీడియాలో అనుసరించండి / నషా ముక్త్ భారత్ అభియాన్

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68